ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ : fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

8-8-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 190 పేజీలు: 10+4 వెల: 6.50

కొనసాగుతున్న 'కోటా' మంటలు
అమెరికా జాతీయ పక్షిగా 'బాల్డ్ ఈగిల్' 5లో

# తెలంగాణ జీనోమ్ వ్యాలీలో భారీ పెట్టుబడులు

## వివింట్ ఫార్మా విస్తరణకు రూ.400 కోట్లు

కొత్తగా ఇంజెక్టబుల్స్ తయారీ యూనిట్

1000 మందికి ఉద్యోగాలు

రాష్ట్రంలో ఫార్మా గ్లాస్ ట్యూబల కేంద్రం

వచ్చే యేడాది నుంచి ఉత్పత్తి ప్రారంభం

కార్నింగ్ కంపెనీతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బృందం ఒప్పందం



అమెరికాలో వివింట్, కార్నింగ్ కంపెనీల ప్రతినిధులతో ఒప్పంద పత్రాలు మార్చుకుంటున్న సిఎం రేవంత్ బృందం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు7:** తెలంగాణలోని పెట్టుబడులకు పేరొందిన కంపెనీలు ఆసక్తి ప్రదర్శిస్తున్నాయి. పెట్టుబడుల సమీకరణ లక్ష్యంగా అమెరికాలో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బృందం వివిధ కంపెనీల ప్రతినిధులు,ప్రపంచంలో పేరొందిన పారిశ్రామికవేత్తలతో సంప్రదింపులు జరుపుతోంది. ప్రపంచంలో పేరొందిన వివింట్ ఫార్మా కంపెనీ హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీలో అత్యాధునిక ఇంజెక్టబుల్స్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. రూ.400 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ఈ కంపెనీ ముందుకు వచ్చింది. దీంతో దాదాపు 1000 మందికి ఉద్యోగాలు లభిస్తాయి. ఇప్పటికే లైఫ్ సెన్సెస్‌కు గ్లోబల్ హబ్‌గా ఎదుగుతున్న తెలంగాణలో ఈ కంపెనీ పెట్టుబడులకు సిద్ధపడటం అందరినీ ఆకర్శిస్తోంది. అమెరికా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి, ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ఈ కంపెనీ ప్రతినిధులతో చర్చలు జరిపారు. అనంతరం పెట్టుబడులకు సంబంధించి కీలక ప్రకటన చేశారు. ఇప్పటికే జీనోమ వ్యాలీలో వివింట్ కంపెనీ రీసేర్చ్ అండ్ డెవలప్‌మెంట్ కేంద్రం ఉంది. సుమారు రూ.70కోట్లతో నెలకొల్పిన ఈ సదుపాయాలతో పాటు అంతర్జాతీయ మార్కెట్‌లో విస్తరించేందుకు కంపెనీ ప్రణాళికలు రూపొందించింది. అందులో భాగంగా వివింట్ కంపెనీ హైదరాబాద్‌లోనే తన మొదటి తయారీ కర్మాగారాన్ని స్థాపించనుంది. పరిశోధన,ఆవిష్కరణ కేంద్రంతో పాటు తయారీ యూనిట్,మౌలిక సదుపాయాల కల్పనకు జీనోమ్ వ్యాలీలో 5.5 ఎకరాలను కొనుగోలు చేసింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సిఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ 'జీనోమ్ వ్యాలీలో పెట్టుబడులకు వివింటన ఫార్మా కంపెనీ ముందుకు రావటంపై సంతోషం వ్యక్తం చేశారు. లైఫ్ సైన్సెస్ రంగంలో కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఎప్పుడూ సిద్దంగా ఉంటుందని, అవసరమైన రాయితీలు,మౌలిక సదుపాయాలు కల్పిస్తుందని చెప్పారు. తెలంగాణలో

>>2

ప్రపంచ బ్యాంక్ అధ్యక్షుడితో సిఎం బృందం భేటీ 2లో



## భారత్‌కు భారీ షాక్

పసిడి పతక ఆశలు ఆవిరి

### వినేశ్ ఫొగాట్‌పై అనర్హత వేటు

100 గ్రాముల బరువు ఎక్కువతో నిర్ణయం

**పారిస్, ఆగస్టు 7:** భారత ఆశాకిరణం రెజ్లర్ వినేశ్ ఫొగట్‌పై ఒలింపిక్స్ ఫైనల్స్ ముంగిట అనర్హత వేటు పడటంతో యావత్‌భారత్ అభిమానులు షాక్‌కు గురయ్యారు. అసలు ఎందుకిలా జరిగిందన్నది ఎవరికీ అర్థం కాకపోయినాఒలింపిక్స్ నిబంధనల ప్రకారమే ఆమె 50 కిలోల బరువుకంటే 100 గ్రాములు ఎక్కువ ఉన్నారని తేల్చిన ఒలింపిక్‌సంఘం ఆమెపై అనర్హత వేటు వేసారు. వినేశ్ విపరీతంగా శ్రమించినా బరువు విషయంలో ఆమెకు ప్రతికూలంగా వచ్చింది. క్రీడాకారిణి ఆయా కేటగిరీలోనే ఉన్నారని నిర్ధారించేందుకు పోటీ జరిగే రోజు ఉదయం బరువును కొలుస్తారు. ప్రతి బరువు కేటగిరీలో రెండు రోజులపాటు టోర్నమెంట్‌జరుగుతుంది. వినేశ్‌పోటీచేసే 50 కిలోల విభాగంలో మంగళ, బుధవారాలు జరుగుతాయి. బుధవారం ఫైనల్స్‌నేపథ్యంలో క్రీడాకారులు విధిగా తమ బరువును సమతూకంలో ఉంచుకుంటారు. బరువుతూచే సమయంలో వారికి 30 నిమిషాలు వ్యవధి ఇస్తారు. వారుధరించేజెర్సీలతో బరువు తూస్తారు. దీనితోపాటు వారికి ఇతరారోగ్యపరీక్షలు చేసి ఎలాంటి అంటువ్యాధులు లేవని నిర్ధారిస్తారు. ఆటగాల్లు గోళ్లు కత్తిరించుకోవాలి. రెండోరోజు పోటీపడేవారి బరువు కొలతలకు15 నిమిషాలేకేటాయిస్తారు. గతంలో 53 కిలోల విభాగంలపోటీపడింది. క్రీడల్లో ఇది సర్వసాధారణం. బాక్సింగ్, వెయిట్ లిఫ్టింగ్ వంటి క్రీడల్లో కూడా ఇలా ఆడతారు. వినేశ్ బరువు తగ్గి దిగుడ

>>2

### నువ్వు ఛాంపియన్లకే ఛాంపియన్

ఫొగాట్‌కు ప్రధాన మంత్రి మోడీ ఓదార్పు

అస్వస్థతతో ఆసుపత్రిలో చేరిన ఫొగాట్

అనర్హత వేటును సవాల్ చేసిన ఐఒఎ

ఆటలో

ఫొగాట్ వేటుపై పార్లమెంటులో విపక్షాలు చర్చకు డిమాండ్ 5లో



## బంగ్లా తాత్కాలిక చీఫ్‌గా యూనస్

15 మంది సభ్యులతో సలహా మండలి

నేడు ప్రమాణం

**ఢాకా, ఆగస్టు 7:** బంగ్లాదేశ్‌లో ఏర్పడిన రాజకీయ సంక్షోభాన్ని తెరదించేందుకుగాను ఆర్మీ పగ్గాలుచేపట్టిన సంగతి తెలిసిందే. నోబెల్‌పురస్కార గ్రహీత ముహ్మద్ యూనస్ మిలిటరీ మద్దతున్న తాత్కాలిక ప్రభుత్వ పగ్గాలుచేపట్టనున్నట్లు చెపుతున్నారు. నిరసనల్లో పాల్గొన్న విద్యార్థి నాయకులుందరూ కూడా హసీనా వైదొలిగిన తర్వాత ఆర్మీ చీఫ్ జనరల్ వాకర్ ఉజ్ జమాన్,

>>2



## రిజర్వాయర్లపై కేబినెట్ సబ్ కమిటీ

చైర్మన్‌గా మంత్రి ఉత్తమ్, సభ్యులుగా మంత్రులు తుమ్మల, జూపల్లి

రేపు సబ్ కమిటీ భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు7:** రాష్ట్రంలోని జలాశయాలు వాటి పరిస్థితి, పునరుద్దరణ అంశాలపై పరిశీలన చేసి సిఫార్సులు చేసేందుకు కేంద్ర జలవనరుల శాఖ సూచనల మేరకు తెలంగాణ ప్రభుత్వం కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. రిజర్వాయర్ల నిల్వ,సామర్థ్యం, పునరుద్ధరణ తదితర అంశాలపై కేబినెట్ సబ్ కమిటీ అధ్యయనం చేయనుంది. ఈ మేరకు బుధవారం రాష్ట్ర

>>2



పార్టీ ఫిరాయింపుల కేసు:

## హైకోర్టు తీర్పు రిజర్వు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు7:** ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపులపై హైకోర్టులో వాదనలు పూర్తయ్యాయి. ఇరువైపుల వాదనలు పూర్తి కాగా తీర్పును హైకోర్టు రిజర్వు చేసింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై చర్యలకు స్పీకర్‌ను ఆదేశించాలని బిఆర్ఎస్ హైకోర్టును ఆశ్రయించింది. తమ ఫిర్యాదును స్పీకర్ స్వీకరించలేదంటూ ప్రతిపక్ష ఎమ్మెల్యేలు కౌశిక్‌రెడ్డి, వివేకానంద్ హైకోర్టును ఆశ్రయించారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై మూడు నెలల్లోపు స్పీకర్ అనర్హత వేటు వేయాల్సి ఉందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. తీసుకునేలా కోర్టులు ఆదేశించే ఆధికారంలేదని అడ్వకేట్

>>2

వయనాడ్ ఉపద్రవాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించాలి: రాహుల్ 5లో

# త్వరలో ఇందిరమ్మ ఇళ్లు

అక్రమాల ధరణిని బంగాళాఖాతంలో కలిపేస్తాం

తుమ్మిడిహెట్టి పనులను పునఃప్రారంబిస్తాం

ఆదిలాబాద్‌లోని పిప్రి సభలో డి.సిఎం భట్టి




ఆదిలాబాద్‌లోని పిప్రి సభలో అర్హులకు చెక్కులను అందజేసిన డిప్యూటీ సిఎం భట్టి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు7:** ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నామని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. జాబ్ క్యాలెండర్ ప్రకారం ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేస్తున్నామని ఆయన వెల్లడించారు. పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వాసులకు ఇచ్చిన హామీల అమలుకు కట్టుబడి పనిచేస్తున్నామని పునరుద్ఘాటించారు. ఆదిలాబాద్ జిల్లా పిప్రిలో డిప్యూటి సిఎం పర్యటించారు. పిప్పిరిలో రూ.20 కోట్ల అభివృద్ధి పనులకు భూమిపూజ చేసి, వివిధ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించిన ఆయన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలకు ఆదిలాబాద్ జిల్లాలో నిర్వహించిన తన పాదయాత్ర ప్రధాన కారణమని చెప్పారు. ఆదిలాబాద్ జిల్లా అంటే వెనుకబడిన ప్రాంతంకాదని, రాష్ట్రంలోని మిగతా జిల్లాల కంటే అగ్రభాగాన నిలిపే బాధ్యత తనదని భరోసా ఇచ్చారు. తుమ్మిడిహెట్టి ఆగిపోవడం వల్ల ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సాగునీరు అందడం లేదని, మరో నాలుగైదు నెలల్లోనే వైఎస్సార్ ప్రారంభించిన ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్ట పనులనుల్లీ తుమ్మిడిహెట్టి వద్దనే పునఃప్రారంభిస్తామని డిప్యూటీ సిఎం వెల్లడించారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువత పోటీ పరీక్షలకు ఉపయోగపడేలా ప్రతి నియోజకవర్గంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లను ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఇందిరమ్మ పక్కా ఇళ్లు పేరిట నియోజకవర్గానికి 3,500 ఇళ్లు కేటాయించనున్నట్లు చెప్పారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలైతే, ఎస్సీ,ఎస్టీలకు అదనంగా రూ.లక్ష కలిపి రూ.6లక్షల వరకు చెల్లించనున్నట్లు తెలిపారు. 'ఇది ప్రజా ప్రభుత్వం, వచ్చే ప్రతి రూపాయి కూడా దుబారా ఖర్చు కాకూడదని, ప్రజలకు ఉపయోపడాలన్న ఆలోచనలతో ముందుకు వెళ్తున్నాం, ఆనాడు మాట ఇచ్చి ఇక్కడ నుంచి వెళ్లాను. చెక్మాన్ ప్రాజెక్టు మీ చిరకాల వాంఛ ప్రాజెక్టు దీన్ని పూర్తి చేయాలని అడిగారు. నాటి పాదయాత్ర సందర్భంగా మీరు చెప్పిన ప్రతిమాట నాకు ఇప్పటికీ గుర్తే, దాన్ని పూర్తి చేయటమే కాకుండా, తప్పనిసరిగా మీ భూములు మీకే ఇచ్చి, పట్టిలిస్తాం. ఆ పట్టాల ద్వారా ఆ భూమిలోకి తీసుకువెళ్లి భూములు దిన్నిస్తాం. ఈ ధరణిని బంగాళఖాతంలో వేస్తా' అని స్పష్టం చేశారు. గత పదేళ్లలో ఐటిడిఏలను నిర్వీర్యం

>>2



బుధవారం జడ్చర్లలోని గురుకుల పాఠశాలలో ఆహారాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

## జడ్చర్లలో 40మంది విద్యార్థులకు ఫుడ్ పాయిజన్

9 మంది విద్యార్థులు ఏరియా ఆసుపత్రికి తరలింపు

విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై కలెక్టర్ ఆరా

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగస్టు 7 ప్రభాతవార్త:** ఫుడ్ పాయిజన్‌తో 40 మంది విద్యార్థులు అస్వస్థతకు గురికాగా, 9 మంది విద్యార్థుల పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో జడ్చర్ల ఏరియా ఆసుపత్రికి తరలించిన ఘటన జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని నాగసాల వద్ద మైనార్టీ గురుకుల పాఠశాలలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే జడ్చర్ల పట్టణ కేంద్రంలోని మైనార్టీ గురుకుల బాలుర పాఠశాలలో విద్యార్థులకు ఉదయం కిచిడితో అల్పాహారాన్ని అందించారు. దీంతో విద్యార్థులు ఒక్కొక్కరుగా కడుపునొప్పితో బాధపడుతూ అస్వస్థతకు గురయ్యారు. మొత్తం 40 మందికి పైగా విద్యార్థులు అస్వస్థతకు గురై పరిస్థితి ఇబ్బందికరంగా మారడంతో వారిలో 9 మంది విద్యార్థులకు

>>2

# పెళ్లి బాజాలకు వేళాయె..



మూఢాలు పోయి ప్రవేశించిన శుభ ముహూర్తాలు

11, 18 తేదీల్లో అధిక సంఖ్యలో పెళ్లిళ్లు

మళ్లీ అక్టోబరులోనే వివాహ ముహూర్తాలు

ఫంక్షన్ హాళ్లు, క్యాటరింగ్, ఫ్లవర్ డెకరేటర్లకు భలే గిరాకీ

పురోహితులకు భారీ డిమాండ్



**హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త :** మూడు నెలల విరామం తరువాత తెలుగురాష్ట్రాల్లో మళ్లీ పెళ్లి బాజాలు మోగనున్నాయి. మూఢాలు పోయి వివాహ శుభ ముహూర్తాలు రావడంతో వధూవరులు వేద మంత్రాల సాక్షిగా ఒక్కటవ్వడానికి సిద్ధమవుతున్నారు. ఈనెల 7న ప్రారంభమైన పెళ్లి ముహూర్తాలు 28వ తేదీ వరకు కొనసాగనున్నాయి. ఆ తరువాత 29న తిరిగి మూఢాలు ప్రారంభమై మూడు నెలల వరకు అంటే అక్టోబర్ 13 దాకా పెళ్లి ముహూర్తాలు లేవని పురోహితులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా ఈనెల 11, 18 తేదీల్లో వివాహాలకు దివ్యమైన ముహూర్తాలు ఉన్నాయని చెప్పడంతో వధూవరుల తల్లిదండ్రులు పెళ్లి ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. 11వ తేదీ ఆదివారం, స్వాతి నక్షత్రం, సప్తమి రావడంతో ఇది చాలా విశిష్టమైన రోజుగా పరిగణిస్తారు. అలాగే, 18వ తేదీ కూడా ఆదివారంతో పాటు శ్రవణా నక్షత్రం, చతుర్దశితో పాటు పౌర్ణమి రావడంతో వివాహాలకు అత్యంత విశేషమైన ముహూర్తంగా పురోహితులు పేర్కొంటున్నారు. దీంతో వధూవరుల ఇళ్లలో

>>2

## రాజ్యసభ ఉప ఎన్నికలకు మోగిన నగారా

తెలంగాణ సహా 12 రాజ్యసభ సీట్లకు ఉప ఎన్నికలు

14 నుంచి 21 వరకు నామినేషన్ల స్వీకరణ

సెప్టెంబర్ 3న పోలింగ్, అదే రోజు ఫలితాల వెల్లడి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు7:** రాజ్యసభ ఉప ఎన్నికలకు నగారా మోగింది. ఖాళీగా ఉన్న 12 రాజ్యసభ స్థానాలకు కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. తెలంగాణలో ఖాళీ అయిన ఒక స్థానంతో సహా దేశంలో వివిధ రాష్ట్రాల్లో ఖాళీగా ఉన్న 12 స్థానాలకు సెప్టెంబర్ 3వ తేదీన పోలింగ్ నిర్వహించనున్నారు. ఈనెల 14 నుంచి 21 వరకు నామినేషన్ల ప్రక్రియ

>>2


పారిస్‌లోని ఓ ఆసుపత్రిలో బుధవారం ఫొగాట్‌ను పరామర్శిస్తున్న భారత్ ఒలింపిక్ అసోసియేషన్ చీఫ్ పిటి ఉష

# బంగ్లా తాత్కాలిక చీఫ్‌గా యూనస్

>> అధ్యక్షుడు షహబుద్దీన్‌ను కలిసి చర్చలుజరిపారు. అంతేకాకుండా తాత్కాలిక ప్రభుత్వాన్ని మహ్మద్ యూనస్ ఆధ్వర్యంలోనే ఏర్పాటుజరగాలని స్పష్టంచేసారు. దీనితో 15 మంది సభ్యులతో కూడిన సలహాదారుల కూటమి తాత్కాలిక ప్రభుత్వం నడుపుతుంది. గురువారం ఉదయం ఎనిమిది గంటలకు వీరంతా ప్రమాణస్వీకారంచేస్తారని ఆర్మీ జనరల్ కార్యాలయం ప్రకటించింది. తాత్కాలికప్రభుత్వం నడిపే కూటమిని సలహాదారుల మండలిగా పిలుస్తారు. సూక్ష్మరుణాల వ్యవస్థనుప్రవచించానికి పరిచయం చేసిన వ్యక్తిగా ఖాన్ యూనస్‌కు పేరు ఉంది. 2012 నుంచి 2018వరకూ స్కాట్లాండ్‌లోని గ్లాస్కో కాలెడోనియన్ వర్సిటీకి కులపతిగా ఉన్నారు. చిట్టగాంగ్ వర్సిటీలో ఆర్థికశాస్త్ర ఆచార్యునిగా సేవలందించి బంగ్లాదేశ్‌లోని పేదల అభ్యున్నతికోసం కృషిచేసారు. చిట్టగాంగ్‌లో 1940లో జన్మించిన ఆయన ఓ సామాజిక కార్యకర్త, బ్యాంకర్, ఆర్థికవేత్త, మైక్రోఫైనాన్స్ బ్యాంక్ ద్వారా లక్షలాది ప్రజలను పేదరికంనుంచి బయటపడేసే ఘనత సాధించారు. అందుకు గాను 2006లో నోబెల్ శాంతిబహుమతి అందుకున్నారు. అనేక ప్రతిష్టాత్మక వార్డులు కూడా పొందారు. బంగ్లాదేశ్ ప్రభుత్వం రద్దుచేయాలని, తాత్కాలి సారధిగా యూనస్‌పేరును కూడా నిరసనకారులే ప్రతిపాదించారు. హసీనాతో ఘర్షణపడినందుకు యూనస్‌పై కొన్ని దర్యాప్తుకేసులున్నాయి. ఒకకేసులో ఆరునెలల జైలుశిక్ష పడింది. తన దేశం తన ప్రజలకోసం ఎలాంటి బాధ్యతనైనా తీసుకుంటానని యూనస్ అన్నారు. స్వేచ్ఛాయుత ఎన్నికలు జరగాలని పిలుపునిచ్చారు. హసీనా వైదొలగడంతో దేశానికి రెండోసారి విముక్తి లభించిందని అన్నారు. బంగ్లాదేశ్ ఆర్మీ ఈసందర్భంగా అనేక మంది ఆర్మీ జనరల్స్‌ను ప్రక్షాళనచేసింది. కొందరిని హోదా తగ్గించడం కూడా జరిగింది. షేక్ హసీనాకు దగ్గరగా ఉన్నవారంతా పదవులు కోల్పోయారు. జియావుల్ అహసన్ రాపిడ్ యాక్షన్ బెటాలియన్ పారామిలిటరీ ఫోర్స్‌కు కమాండర్‌గా ఉన్నారు. ఆయన్ను సైతం తొలగించారు. అంతేకాకుండా ఇప్పటివరకూ జైళ్లలో ఉన్న నాయకులు కూడా హడావిడిగా విడుదలయ్యారు. ఇందుకు బంగ్లాదేశ్ నేషనల్ పార్టీచీఫ్ ఖలీదా జియాకూడా విడుదలయ్యారు. ఆమెను గృహనిర్బంధం పేరిట జైలులో ఉంచిన సంగతి తెలిసిందే. వందలాది హిందువుల గృహాలు, వాణిజ్య సంస్థలు, దేవాలయాలను ధ్వంసంచేసారని షేక్ హసీనా ప్రభుత్వం పతనం అయిన్నప్పటినుంచి ఈవిధ్వంసం కొనసాగించిదినిచెపుతున్నారు. బంగ్లాదేశ్‌లో మొదలయిన ప్రభుత్వ వ్యతిరేక ర్యాలీలు నిరసనల్లో సుమారు 400 మందికిపైగా చనిపోయారు. వెయ్యిమందికిపైగా తీవ్ర గాయాలపాలయిన సంగతి తెలిసిందే. బంగ్లాదేశ్ విముక్తిపోరాటంలో పాల్గొని అమరులైన కుటుంబాలకు 30శాతం రిజర్వేషన్లు కల్పించడమే ఇందుకు ప్రధాన కారణంగా మారింది.

# రాజ్యసభ ఉప ఎన్నికలకు మోగిన నగారా

>> కొనసాగుతుంది. నామినేషన్ల ఉపసంహరణకు ఆగస్టు 27 వరకు గడువు విధించారు. సెప్టెంబర్ 3న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ సాగనుంది. అదే రోజు సాయంత్రం 5 గంటల తర్వాత కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుంది. అనంతరం ఫలితాలు విడుదల చేయనున్నారు. సార్వత్రిక ఎన్నికల్లో పలువురు లోక్‌సభ ఎంపీలుగా ఎన్నికవడం, రాజీనామాలతో ఈ ఖాళీలు ఏర్పడ్డాయి. కేంద్ర మంత్రులు పీయూష్ గోయల్,సర్బానంద సోనోవాల్,జ్యోతిరాదిత్య సింధియా తదితర రాజ్యసభ సభ్యులు ఇటీవ ఎన్నికల్లో లోక్‌సభకు ఎన్నికయ్యారు.దీంతో రాజ్యసభలో ఖాళీలు ఏర్పడ్డాయి.కాగా, తెలంగాణలో సీనియర్ నేత కె.కేశవరావు కాంగ్రెస్‌లో చేరిన తర్వాత తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. దీంతో ఈ రాజ్యసభ స్థానం కూడా ఖాళీ అయింది. తెలంగాణలోని ఒక్క స్థానం మాత్రమే కాంగ్రెస్‌కు లభించే అవకాశం ఉంది. మిగతా 11 స్థానాల్లో బిజెపి గెలిచే అవకాశాలు ఉన్నాయి.

## కేబినెట్ సబ్ కమిటీ

>> ప్రభుత్వం ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు జారీ చేసింది. కమిటీకి చైర్మన్‌గా భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి వ్యవహరించనున్నారు. సభ్యులుగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఉంటారు. ఈ కమిటీ కన్వీనర్, సభ్యుడిగా ఇరిగేషన్ శాఖ కార్యదర్శిని ప్రభుత్వం నియమించింది. మంత్రివర్గ ఉపసంఘం ఈనెల 9వ తేదీన ఉదయం 11 గంటలకు చైర్మన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన తొలి సమావేశం ఏర్పాటు చేశారు. సచివాలయంలోని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి కార్యాలయంలో సమావేశం జరుగనుంది. కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ,జలవనరులు,నదుల అభివృద్ధి గంగా పునరుజ్జీవన శాఖ,జాతీయ ఫ్రేమ్‌వర్క్‌పై పద్ధతులు,మార్గదర్శకాలను అధ్యయనం, సిఫార్సు చేయడానికి ఈ మంత్రి వర్గ ఉప సంఘం పని చేయనుంది. రిజర్వాయర్లలో నీటి నిల్వ సామర్థ్యం పెంపు కోసం అధ్యయనం చేసి సిఫార్సులను ప్రభుత్వానికి కేబినెట్ సబ్ కమిటీ సమర్పించాల్సి ఉంటుంది.

## హైకోర్టు తీర్పు రిజర్వు

>> జనరల్ వాదించారు. అనర్హత నిర్ణయంపై స్పీకర్‌కు కోర్టులు గడువు నిర్దేశించలేవని ఈ సందర్భంగా అడ్వకేట్ జనరల్(ఏజీ) వాదనలు వినిపించారు. వాదనలు విన్న కోర్టు తదుపరి విచారణ బుధవారానికి వాయిదా వేసింది. బుధవారం వాదనలు పూర్తయ్యాక హైకోర్టు తీర్పును రిజర్వులో పెట్టింది. కాగా, సోమవారం ఈ పిటీషన్‌పై విచారణ సందర్భంగా కోర్టులో తేలేదాకా నిర్ణయం తీసుకోరా? అని ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటుపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది.

## ఫొగాట్‌పై అనర్హత వేటు

>> రెజ్లింగ్‌కేటగిరీలోకి ఆడటం కొత్తేమీ కాదు. ఒలింపిక్ క్వాలిఫయర్‌రౌండ్స్‌లో కూడా స్వల్పతేడాతో బరువుప్రమాణాలు అందుకుంది. ఇందుకోసం ఆమె జట్టుకత్తిరించుకోడంతోపాటు శరీరంనుంచి కొంత రక్తం కూడా తీయించుకుంది. బౌట్లు గెలిచిన వెంటనే ఆమెనేరుగా శిక్షణ మొదలుపెట్టింది. ఆహారం కూడా తీసుకోలేదని ఆమె సన్నిహితులు చెప్పారు.
కాగా ఆమె అనర్హత వేటుపై భారత పార్లమెంటును విపక్షాలు కుదిపేసాయి. ప్రధానిమోడీ స్వయంగా ఐఒఎ అధ్యక్షుడితోమాట్లాడారు. అయినాకూడా ఎక్కడా నిబంధనలు అందుకు అంగీకరించవన్న సమాధానాలే వచ్చాయి.

# పెళ్లి బాజాలకు వేళాయె..

>> పెళ్లి సందడి నెలకొంది. బుధవారం నుంచి వివాహ శుభ ముహూర్తాలు ప్రారంభం కాగా, 9,10,11, 15,17,18,22,23,24,28 తేదీల్లో వివాహాలు జరుగనున్నాయి. మూడు నెలల క్రితం వివాహాది శుభ కార్యాలకు ముహూర్తాలు లేకపోవడంతో వివాహాలు జరుగలేదు. దీంతో తెలుగు రాష్ట్రాలలో ఫంక్షన్ హాళ్లు, గోల్డ్ షాపులు, వస్త్ర దుకాణాలు, ఈవెంట్ మేనేజింగ్ సంస్థలు, ఫ్లవర్ డెకరేటర్స్ వంటి వ్యాపారాలకు పెద్దగా డిమాండ్ లేకుండా పోయింది. ఇప్పుడు మళ్లీ ముహూర్తాలు ప్రారంభం కావడంతో బంగారం వ్యాపారుల నుంచి కేటరింగ్, డెకరేషన్‌తో పాటు సంబంధిత విభాగాలు మళ్లీ ఊపందుకోనున్నాయి. మంచి పేరున్న... అన్ని సౌకర్యాలున్న ఫంక్షన్ హాళ్లు మూడు నెలల క్రితమే బుకింగ్ కాగా, వారంతా డెకరేషన్స్, డీజేలను మాట్లాడుకోవడం వంటి పనుల్లో నిమగ్నమయ్యారు. ఇక ఇప్పటికీ ఫంక్షన్ హాళ్లు దొరకని వధూవరుల తల్లిదండ్రులు అందుబాటులో ఉన్న హోటళ్లు, కన్వెన్షన్ సెంటర్ల కోసం అన్వేషిస్తున్నారు. ఇక ఇవేవీ దొరకని పక్షంలో వివాహాలకు అనుకూలమైన కమ్యూనిటీ హాళ్లు వంటివి ఏవి దొరికితే వాటిని బుక్ చేసుకుంటున్నారు. ఇదిలా ఉండగా, ఒకే నెలలలో వరుసగా ముహూర్తాలు ఉండటంతో పురోహితులకు ఒక్కసారిగా డిమాండ్ పెరిగింది. అలాగే, వంటల కోసం పేరున్న క్యాటరింగ్ సంస్థల కోసం సెర్చ్ చేస్తున్నారు. ఇదిలా ఉండగా, ఒకే నెలలో వరుసగా పెళ్లి ముహూర్తాలు ఉండటంతో పురోహితులకు ఒక్కసారిగా డిమాండ్ పెరిగింది. దీంతో వధూవరుల ఆర్థిక స్థితిని బట్టి పురోహితులు వివాహం జరిపించడానికి రూ.10 వేలు మొదలుకుని రూ.25 వేల వరకూ అడుగుతున్నట్లు తెలుస్తోంది. మూడు నెలల క్రితం వర నిశ్చయం చేసుకున్న వధూవరుల తల్లిదండ్రులు ఆ పురోహితులకే వివాహం జరిపించే బాధ్యతలు అప్పగించారు.

# త్వరలో ఇందిరమ్మ ఇళ్లు

>> చేశారని, ఐటిడిఏలను బలోపేతం చేసేందుకు రూ.17వేల కోట్లను కేటాయించామని, ఎస్సీ కార్పొరేషన్‌ను బలోపేతం చేసేందుకు రూ.35వేల కోట్లకు పైగా నిధులు కేటాయించామని తెలిపారు. పాత పథకాలన్నింటినీ పునరుద్ధరిస్తామని,ఆదిలాబాద్‌జిల్లాను గుండెల్లో పెట్టుకొని చూసుకునే ప్రభుత్వం మాది,జిల్లా సాగునీటి ప్రాజెక్టులకు బడ్జెట్‌లో రూ.400 కోట్లు కేటాయించామన్నారు. భట్టి కంటే ముందు ప్రసంగించిన బిఆర్ఎస్‌కు చెందిన బోథ్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ డిప్యూటి సిఎం బట్టి విక్రమార్కపై ప్రశంసల జల్లు కురిపించటం రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకుంది. పేరులోనే విక్రమా ర్క కలిగి ఉన్నదనీ, అడగకుండానే డిప్యూసిఎం ఎన్నో వరాలు ఇచ్చారని అభినందిస్తూనే... కుప్టి ప్రాజెక్టు సహా తేజాపూర్,బాబాపూర్,బుగ్గారం ఎత్తిపోతల పథకాల అంశాన్ని ప్రస్థావించగా మంజూరు చేస్తున్నట్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. చనాఖా-కోరాట,సదర్మాట్,పెద్దవాగు,పీపీరావు ప్రాజెక్టులనుమంజూరు చేయటంసహాఉమ్మడి ఆదిలాబాద్‌జిల్లాలోని అర్హులైన గిరిజన,గిరిజనేతరుల సాగు చేసుకుంటున్న పోడుభూములకు పట్టాలిప్పించి దగ్గరుండిదున్నిస్తానని భట్టి విక్రమార్క భరోసా ఇచ్చారు.

## జడ్చర్లలో 40మంది విద్యార్థులకు ఫుడ్ పాయిజన్

>> పరిస్థితి ఆందోళనకరంగా ఉందని జడ్చర్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కాగా మరికొంతమంది విద్యార్థులకు పాఠశాల వద్ద ఆసుపత్రి వైద్యులు ప్రాథమిక చికిత్సను అందించారు. విషయం తెలుసుకున్న కలెక్టర్ విజయేంద్రబోయి, అడిషనల్ కలెక్టర్ శివేంద్రప్రతాప్, డిఎంహెచ్‌ఓ పద్మజ, గురుకుల పాఠశాల వద్దకు చేరుకున్నారు. కలెక్టర్ విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని నేరుగా పరిశీలించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం హాస్టల్ వసతి గృహాన్ని సందర్శించి పరిశీలించి అపరిశుభ్ర వాతావరణం దాంతోపాటు హాస్టల్లో వడ్డిస్తున్న ఆహార పదార్థాల గూర్చి తెలుసుకుని హాస్టల్ సిబ్బంది తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హాస్టల్లో నెలకొన్న అపరిశుభ్ర వాతావరణంతో పాటు హాస్టల్లో వడిస్తున్న ఆహార పదార్థాలు కూడా సరిగా లేకపోవడం పట్ల సిబ్బంది తీరుపై చర్యలు తీసుకుంటామని అల్పాహారం తీసుకోవడం వల్లే విద్యార్థులకు అస్వస్థత నెలకొందని, ప్రస్తుతం కొంతమంది విద్యార్థులకు హాస్టల్ వద్దే వైద్యుల పర్యవేక్షణలో చికిత్సను అందించడం జరుగుతుందని తెలిపారు. మరోవైపు ఫుడ్ పాయిజన్‌తో అస్వస్థతకు గురైన విద్యార్థులకు ఆసుపత్రిలో చికిత్సను అందించడం జరుగుతుందని ముగ్గురు విద్యార్థులకు డిహైడ్రేషన్ కావడంతో బలహీనంగా ఉండడంతో వారికి ఫ్లూయిడ్స్ అందిస్తున్నామని మిగతా విద్యార్థులకు ఎలాంటి ప్రమాదం లేదని డిఎంహెచ్‌ఓ పద్మజ తెలిపారు. అడిషనల్ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ మధ్యాహ్నం విద్యార్థులతో కలసి భోజనం చేసి విద్యార్థులకు భరోసా కల్పించారు. కలెక్టర్ వెంట తహసిల్దార్ సత్యనారాయణరెడ్డి, మున్సిపల్ కమిషనర్ రాజయ్య, డిప్యూటి డిఎంహెచ్‌ఓ శ్రీధర్‌రెడ్డి, వైద్య బృందం అధికారులు ఉన్నారు. మైనార్టీ గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ అయిన విషయం తెలుసుకున్న పాఠశాలలోని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనగా పాఠశాల వద్దకు చేరుకుని తమ పిల్లల ఆరోగ్య పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేశారు. హాస్టల్ నిర్వహణ తీరు సరిగా లేకపోవడం వలన నేడు విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయిందని నిర్లక్ష్యంగా వ్యవహరించిన హాస్టల్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.


బుధవారం భారీ వర్షాలతో చెరువును తలపిస్తున్న ప్రయాగ్‌రాజ్ ప్రధాన రహదారి

# ప్రపంచ బ్యాంక్ అధ్యక్షుడితో సిఎం బృందం భేటీ

## తెలంగాణ అభివృద్ధిలో భాగస్వామ్యంపై సంప్రదింపులు

### స్కిల్ డెవలప్‌మెంట్,నెట్ జీరో, ఫ్యూచర్ సిటీ, సిటిజెన్ హెల్త్ ప్రాజెక్టులపై ఆసక్తి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు7:** తెలంగాణ భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికల్లో భాగస్వామ్యం పంచుకునేందుకు ప్రపంచ బ్యాంక్ సంసిద్ధతను వ్యక్తం చేసింది. అమెరికా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి,ప్రపంచ బ్యాంక్ అధ్యక్షుడు అజయ్ బంగాతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. వివిధ అంశాలపై దాదాపు గంటసేపు చర్చలు జరిపారు. రాష్ట్రంలో చేపట్టే వివిధ ప్రాజెక్టులకు కలిసికట్టుగా రోడ్ మ్యాప్ రూపొందించాలని ఈ సందర్భంగా నిర్ణయించారు. ప్రధానంగా స్కిల్‌డెవలప్‌మెంట్,రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు,నెట్ జీరో సిటీ, ఆరోగ్య సంరక్షణ,డయాగ్నస్టిక్స్, హెల్త్ ప్రొఫైల్ రంగాల్లో భాగస్వామ్యానికి అవసరమైన సంప్రదింపులు జరిగాయి. ముఖమంత్రితో పాటు ఐటి,పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు,రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి,పరిశ్రమల శాఖ ముఖ్యకార్యదర్శి జయేశ్‌రంజన్,ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి రామకృష్ణారావు,సిఎంవో ఉన్నతాధికారులు శేషాద్రి,విష్ణువర్ధన్‌రెడ్డి,అజిత్‌రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల జీవన ప్రమాణాలు,పర్యావరణం,జీవనోపాధి,నైపుణ్యాల వృద్ధి,ఉద్యోగాలు,ఆర్థిక సుస్థిరతతో పాటు వివిధ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ... ఇటీవల తమ ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక కార్యక్రమాలన్నీ ఎంతో ప్రాధాన్యాన్ని సంతరించుకున్నాయని చెప్పారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం తాము చేపట్టబోయే ప్రాజెక్టులన్నీ యుద్ధ ప్రాతపదికన అమలు చేసి తీరుతామని ప్రకటించారు. అన్నింటిలోనూ అత్యంత పారదర్శకతను పాటిస్తామని స్పష్టం చేశారు. ప్రాంతాలవారీగా చేపట్టే ప్రాజెక్టుల సాధ్యాసాధ్యాలు,వాటి అమలును వేగవంతం చేసేందుకు వివిధ విభాగాలకు చెందిన నిపుణుల బృందంఏర్పాటు చేయాలనే ఆలోచనలను ప్రపంచ బ్యాంక్ బృందంతో పంచుకున్నారు. తెలంగాణ రాష్ట్రంతో పాటు హైదరాబాద్ అభివృద్ధికి ముఖ్యమంత్రి అనుసరిస్తున్న సమతుల్య దృక్పథం మంచి ఫలితాలను అందిస్తుందని ప్రపంచబ్యాంకు బృందం ఆశాభావం వ్యక్తం చేసింది. గతంలో భారత్‌లో తమ భాగస్వామ్యంతో చేపట్టిన వివిధ ప్రాజెక్టులు సానుకూల ఫలితాలు అందించాయని గుర్తు చేసింది. చర్చల సందర్భంగా నెట్ జీరో సిటీ అభివృద్ధిపై ముఖ్యమంత్రి చూపిన చొరవపై ప్రపంచ బ్యాంక్ బృందం మరింత ఆసక్తిని ప్రదర్శించింది. ప్రజా పాలనతో పాటు రాష్ట్రంలో సమగ్ర సమతుల్య అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును చర్చల్లో పాలుపంచుకున్న ప్రపంచ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పరమేశ్వరన్ అయ్యర్ ప్రశంసించారు. తెలంగాణ రాష్ట్రం ప్రపంచ బ్యాంక్ లాంటి అంతర్జాతీయ ద్రవ్య సంస్థలతో కలిసి పని చేయాలని నిశ్చయించటం ఇదే మొదటిసారి. తెలంగాణలో మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు,స్కిల్ యూనివర్సిటీ,సిటిజన్ హెల్త్‌కేర్,హైదరాబాద్ 4.0 ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇప్పటికే ప్రత్యేక దృష్టి సారించారు. ఈ కీలకమైన ప్రాజెక్టులకు ముఖ్యమంత్రి అనుసరిస్తున్న భవిష్యత్తు వ్యూహాలను ప్రపంచ బ్యాంకు మద్దతు మరింత ఊతమివ్వనుంది.

## వారం - వర్జ్యం

తేది : 08-08-2024, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
శ్రావణమాసం, దక్షిణాయనం,
వర్ష ఋతువు, శుక్లపక్షం,
చవితి రా.12.37,
ఉత్తర రా.11.33,
వర్జ్యం ఉ.9.04-10.52,
దు.ఉ.10.13-11.04, 2) మ.3.21-4.12,
శుభసమయం : ఉ.7.40-8.20,
సా.5.30-6.15
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** పెట్టుబడులకు తగిన సమయం. సంగీత, సాహిత్యాలపై ఆసక్తిచూపుతారు.ప్రయాణాలు.

**వృషభం :** నూతన వస్తు,వస్త్రాలు విలువైన ఆభరణాలు కొనుగోలు చేస్తారు. కాంట్రాక్టులు దక్కుతాయి.

**మిథునం:** కుటుంబసభ్యులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. వాహనసౌఖ్యం.

**కర్కాటకం :** కీలక నిర్ణయాలలో జాప్యం జరుగుతుంది. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉంటుంది.

**సింహం:** ఆరోగ్యం, వాహనాల విషయాలలో నిర్లక్ష్యం తగదు. సోదరుల కలయిక.

**కన్య :** మీ మాటకు తిరుగు ఉండదు. కొత్త కార్యక్రమాలు చేపట్టి సకాలంలో పూర్తి చేస్తారు.

**తుల :** సంగీత, సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు. నూతన ఉద్యోగ యత్నాలు ఫలిస్తాయి.

**వృశ్చికం:** రాజకీయ, కళారంగాల వారికి సన్మానాలు, సత్కారాలు పొందుతారు. వస్తులాభం.

**ధనుస్సు:** విందు, వినోదాలలో పాల్గొంటారు. సోదరులను కలిసి కష్టసుఖాలను పంచుకుంటారు.

**మకరం:** భూవివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. ఉద్యోగ యత్నాలు ఫలిస్తాయి.

**కుంభం:** విలువైన వస్తువులు భద్రంగా చూసుకోండి. ఇతరుల విషయాలలో జోక్యం తగదు.

**మీనం :** పారిశ్రామిక, కళా, రాజకీయ రంగాలలోని వారికి అరుదైన ఆహ్వానాలు అందుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## భారీ పెట్టుబడులు

>> అన్ని పరిశ్రమలకు అనుకూల వాతావరణం ఉందని,జీనోమ్ వ్యాలీ ఔషధ కంపెనీలను తప్పకుండా ఆకర్షిస్తుందని ఐటీ,పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు అభిప్రాయపడ్డారు. తమ ప్రభుత్వం అనుసరిస్తున్న పారిశ్రామిక విధానాలతో కొత్త కంపెనీలు ఆసక్తి ప్రదర్శిస్తున్నాయని,వివింట్ ఫార్మా కొత్త తయారీ కేంద్రం ఏర్పాటు తెలంగాణలో లైఫ్ సైన్సెస్ రంగం వృద్ధికి దోహదపడుతుందన్నారు. ప్రధానంగా అంకాలజీ,క్రిటికల్ కేర్ విభాగాల్లో అత్యంత నాణ్యమైన ఇంజెక్టబుల్స్, ఔషధాలను ఈ కంపెనీ ఉత్పత్తి చేస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా ఫార్మాస్యూటికల్ ఉత్పత్తుల తయారీకి అధునాతన తయారీ సామర్థ్యాలతో పాటు దేశంలోని నిపుణులను ఉపాధినిచ్చేలా ఈ కంపెనీ ప్రయత్నిస్తోంది.
ప్రపంచంలో పేరొందిన కార్నింగ్ ఇన్ కార్పొరేటెడ్ కంపెనీ తెలంగాణలో కొత్త ఆవిష్కరణల అభివృద్ధికి ముందుకు వచ్చింది. నైపుణ్యాలతో పాటు పరిశ్రమల్లో సాంకేతిక ఆవిష్కరణలను అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. అమెరికా పర్యటనలో బాగంగా సిఎం రేవంత్‌రెడ్డి,పరిశ్రమల మంత్రి డి.శ్రీధర్‌బాబు ఎమర్జింగ్ ఇన్నోవేషన్ గ్రూప్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రోనాడ్ వర్మోరన్ ఆధ్వర్యంలోని కార్నింగ్ ప్రతినిధుల బృందంతో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో అధికారికంగా అవగాహన ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ప్రకారం అడ్వాన్స్ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీ తెలంగాణ ప్రభుత్వానికి పరస్పర సహకారం అందిస్తుంది. ఫార్మాస్యూటికల్,కెమికల్ రంగాలలో అత్యాధునిక పరిశోధన,అభివృద్ధి కేంద్రంగా తెలంగాణను తీర్చిదిద్దడంతో భాగస్వామ్యం పంచుకుంటుంది. తెలంగాణలో ఫార్మాస్యూటికల్ గ్లాస్ ట్యూబ్ తయారీ కేంద్రం నెలకొల్పటంపై కార్నింగ్ కంపెనీ ప్రతినిధులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రితో చర్చలు జరిపారు. 2025 నుంచి ఇందులో వాణిజ్య ఉత్పత్తి ప్రారంభిస్తామని ప్రకటించారు. తెలంగాణ ప్రభుత్వం,హైదరాబాద్ వర్సిటీ సహకారంతో డాక్టర్ రెడ్డీస్ లిమిటెడ్,లారస్ ఫార్మాలిమిటెడ్ నిర్వహిస్తున్న ఫ్లో కెమిస్ట్రీ టెక్నాలజీ(ఎఫ్‌సిటి) హబ్‌లోనూ కార్నింగ్ కంపెనీ భాగస్వామ్యం పంచుకుంటుంది. ఫార్మాస్యూటికల్,కెమికల్ పరిశ్రమలలో ఆవిష్కరణలతో పాటు ఫ్లో కెమిస్ట్రీ టెక్నాలజీలో ఈ కంపెనీ తగిన సహకారం అందిస్తుంది. కొత్తగా అందుబాటులోకి తెస్తున్న అడ్వాన్స్‌డ్ ఫ్లో రియాక్టర్స్ సాంకేతిక పరిజ్ఞానాన్ని కంపెనీ ప్రతినిధులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వివరించారు. ఔషధాల ప్యాకేజింగ్ పరిశ్రమలో ఈ గ్లాస్ ట్యూబ్‌లను ఉపయోగిస్తారు. వీటి తయారీకి వినూత్నమైన వెలాసిటీ గ్లాస్-కోటింగ్ టెక్నాలజీని ఈ కంపెనీ వినియోగిస్తుంది. ఈ కొత్త సదుపాయంతో తెలంగాణలో ఇప్పటికే వేగంగా విస్తరిస్తున్న ఫార్మాస్యూటికల్ రంగంలో ఉత్పాదకత సామర్థ్యం మరింత మెరుగుపడుతుందనే అంచనాలున్నాయి.

THE GOVERNMENT OF BODOLAND
Results of 07/08/2024
M.R.P. ₹.2/-

THE GOVERNMENT OF BODOLAND
Results of 07/08/2024
M.R.P. ₹.2/-

SINGAM SERIES Dr No:6
1st Prize Rs.100000/- 899583
2nd Prize Rs.7000/- 46292
3rd Prize Rs.3500/-
00779 12174 12941 33646 38277
40266 48397 53744 65778 88127
4th Prize Rs.200/-
0188 0746 2454 2955 3664
5506 6979 7299 9187 9278
5th Prize Rs.100/-
0095 0504 0528 1168 2113
4323 7692 8661 9416 9446
6th Prize Rs.50/-
0244 3069 4522 6102 7285 9019
0312 3107 4620 6179 7354 9174
0693 3235 4635 6243 7477 9349
0725 3350 4651 6312 7521 9438
0736 3355 4767 6415 7543 9516
0977 3383 4919 6474 7713 9561
1081 3498 4986 6607 7871 9645
1252 3501 5032 6785 7876 9706
1261 3545 5180 6790 7900 9746
1407 3729 5276 6878 7974 9752
1668 3813 5450 6894 8076 9759
2061 3832 5733 6944 8112 9815
2118 4016 5747 7048 8240 9943
2155 4275 5752 7119 8475 9986
2230 4300 6005 7158 8745 9996
2308 4357 6050 7174 8762
2737 4488 6069 7275 8803

KUIL SERIES Dr No:6
1st Prize Rs.100000/- 690228
2nd Prize Rs.7000/- 88572
3rd Prize Rs.3500/-
03000 18551 25226 27431 55380
56977 59268 61163 63175 86046
4th Prize Rs.200/-
0191 1892 2813 6299 6312
6325 6507 7036 8710 9065
5th Prize Rs.100/-
1683 2313 2318 2454 2750
3649 5538 7745 7795 7843
6th Prize Rs.50/-
0058 1710 4019 5613 6830 8686
0145 1994 4480 5620 6897 8747
0261 2171 4543 5701 6982 8821
0383 2204 4649 5751 6983 8922
0437 2561 4698 5778 7025 9108
0555 2648 4725 5845 7084 9115
0695 2705 4748 5896 7588 9238
0711 2709 4752 5949 7819 9252
0879 3069 4787 6204 7821 9259
0925 3101 4820 6216 7963 9350
1109 3359 4907 6326 7994 9358
1241 3552 4961 6479 8094 9487
1283 3566 5015 6576 8123 9509
1533 3570 5064 6698 8418 9526
1553 3707 5158 6719 8465 9762
1611 3749 5207 6779 8612
1658 3933 5285 6809 8623

KUMARAN SERIES Dr No:6
1st Prize Rs.100000/- 723159
2nd Prize Rs.7000/- 36673
3rd Prize Rs.3500/-
19192 39201 41711 43188 54924
60318 62385 63256 72193 74504
4th Prize Rs.200/-
0434 1195 1594 2528 4107
5536 6416 7256 7965 8200
5th Prize Rs.100/-
0287 1150 4057 4380 4653
4711 5290 5964 6268 7477
6th Prize Rs.50/-
0040 1883 3321 4913 6300 8049
0131 1996 3359 5212 6327 8090
0300 2212 3629 5259 6478 8302
0445 2309 3752 5332 6565 8380
0850 2330 3841 5544 6798 8589
1023 2355 3867 5546 6859 8837
1031 2449 3874 5644 6938 8851
1105 2468 4183 5689 6943 8901
1164 2485 4257 5771 7033 8950
1375 2488 4373 5896 7057 9257
1518 2773 4462 5897 7120 9357
1610 2803 4539 5917 7311 9487
1691 2908 4559 5939 7390 9659
1704 2967 4561 6096 7566 9740
1708 3133 4655 6100 7568 9800
1719 3230 4718 6255 7838
1772 3265 4794 6281 8011

VISHNU SERIES Dr No:6
1st Prize Rs.100000/- 472863
2nd Prize Rs.7000/- 81247
3rd Prize Rs.3500/-
12201 13940 14724 23765 33555
35803 54883 78129 80108 88257
4th Prize Rs.200/-
0047 0850 2273 3755 3988
5133 5361 6423 6424 7280
5th Prize Rs.100/-
1493 1730 3189 3696 4107
4338 6366 7206 7548 8278
6th Prize Rs.50/-
0016 1959 3728 5465 7343 9023
0051 2006 3751 5505 7365 9024
0184 2269 4204 5552 7447 9058
0241 2313 4267 5584 7708 9339
0348 2380 4588 5629 7710 9480
0403 2393 4613 5655 7884 9587
0553 2610 4674 5785 8061 9598
0760 2620 4717 5944 8151 9605
1015 2784 4757 6057 8182 9635
1019 3119 4809 6361 8402 9823
1166 3130 4852 6455 8456 9852
1315 3186 5260 6461 8470 9871
1566 3188 5261 6632 8517 9892
1727 3302 5280 6647 8859 9905
1750 3340 5323 7093 8921 9984
1882 3597 5383 7139 8992
1927 3711 5398 7185 9019

ROSA SERIES Dr No:6
1st Prize Rs.100000/- 761747
2nd Prize Rs.7000/- 79942
3rd Prize Rs.3500/-
01256 22976 37799 40421 41688
64985 80433 83965 85610 87353
4th Prize Rs.200/-
0343 1404 1901 2225 3122
3516 4715 7000 8073 9558
5th Prize Rs.100/-
0911 2298 3633 3779 3913
5747 6469 7167 8971 9885
6th Prize Rs.50/-
0039 1971 3166 4916 6722 8673
0063 2094 3240 5153 6956 8924
0342 2202 3313 5164 7026 9170
0738 2296 3489 5206 7097 9233
0850 2349 3510 5242 7142 9333
0939 2422 3635 5445 7153 9379
1151 2500 3660 5863 7194 9380
1359 2624 3963 5933 7347 9482
1396 2670 3993 5937 7496 9567
1476 2676 4163 6067 7553 9656
1506 2799 4201 6199 7670 9709
1514 2802 4339 6365 7708 9778
1595 3009 4409 6404 7806 9807
1641 3130 4555 6420 7900 9815
1650 3134 4753 6536 8222 9856
1838 3143 4772 6673 8224
1945 3161 4861 6705 8227

DEAR SERIES Dr No:6
1st Prize Rs.100000/- 334531
2nd Prize Rs.7000/- 33448
3rd Prize Rs.3500/-
11703 18550 21916 23612 28552
31041 35293 42079 75473 93925
4th Prize Rs.200/-
1508 2404 3232 4556 6374
6777 7438 8665 8849 9593
5th Prize Rs.100/-
2268 2345 3664 3745 4662
6002 7100 7314 7430 9102
6th Prize Rs.50/-
0062 2039 4095 5388 6838 8605
0436 2114 4304 5433 6840 9054
0454 2272 4321 5588 6874 9226
0524 2299 4487 5610 6937 9251
0607 2346 4490 5754 6963 9266
0647 2478 4591 5841 7284 9345
0691 2731 4596 5951 7348 9444
0816 2737 4599 6123 7356 9481
0848 3124 4714 6162 7487 9491
1018 3364 4723 6315 7523 9637
1053 3373 4819 6341 7539 9662
1073 3425 5015 6426 7611 9840
1174 3580 5078 6604 7878 9858
1293 3626 5115 6669 7883 9899
1516 3742 5122 6687 7923 9945
1624 3948 5289 6696 8033
1980 4075 5367 6819 8438

SWARNALAXMI SERIES Dr No:6
1st Prize Rs.100000/- 173402
2nd Prize Rs.7000/- 95506
3rd Prize Rs.3500/-
16732 27108 27445 38385 49681
51415 62431 62773 73787 84325
4th Prize Rs.200/-
1566 1606 2679 2893 3325
5638 5648 6460 7064 8912
5th Prize Rs.100/-
0171 1964 2090 4332 5156
5345 6604 7914 9077 9139
6th Prize Rs.50/-
0086 1530 2904 4950 6423 8264
0181 1802 2922 5013 6495 8326
0224 1837 2945 5038 6613 8343
0257 1952 2987 5104 7014 8350
0387 2094 3326 5114 7038 8367
0427 2118 3531 5131 7069 8458
0526 2197 3852 5240 7148 8498
0554 2237 3955 5331 7307 8516
0851 2277 4145 5358 7452 8673
0890 2428 4149 5359 7474 8816
0914 2459 4169 5389 7590 9140
0939 2460 4192 5707 7711 9442
1152 2587 4227 5725 7719 9844
1204 2634 4359 5786 7926 9887
1227 2648 4410 6163 7951 9953
1291 2668 4430 6256 7983
1446 2866 4503 6288 8002

LION SERIES Dr No:6
1st Prize Rs.100000/- 761394
2nd Prize Rs.7000/- 72224
3rd Prize Rs.3500/-
15776 26175 26767 37872 48376
59653 61825 83251 94362 94564
4th Prize Rs.200/-
2137 2973 3437 3669 3865
4863 8045 8765 8898 9429
5th Prize Rs.100/-
0353 0421 2159 2323 3286
3722 4272 6491 8662 9602
6th Prize Rs.50/-
0001 1966 3677 5087 6180 7953
0021 2072 3734 5216 6372 7960
0210 2080 3884 5306 6492 7986
0279 2140 3894 5376 6497 8165
0373 2205 3926 5422 6580 8672
0560 2269 3977 5471 6653 8792
0714 2308 4032 5494 6675 8905
0776 2385 4078 5636 6681 8955
1067 2398 4130 5688 6838 9020
1210 2421 4223 5740 6870 9108
1540 2562 4309 5769 7041 9408
1580 2744 4318 5999 7060 9517
1781 2764 4652 6056 7086 9607
1798 2807 4655 6080 7309 9758
1810 2844 4880 6154 7474 9790
1861 2869 4940 6156 7494
1945 3428 4946 6173 7595

THANGAM SERIES Dr No:6
1st Prize Rs.100000/- 847629
2nd Prize Rs.7000/- 06676
3rd Prize Rs.3500/-
11026 24441 31583 31991 39349
43319 53034 55121 65526 76946
4th Prize Rs.200/-
0695 1575 3582 4735 5696
6709 6900 7161 7243 8652
5th Prize Rs.100/-
0073 0182 0585 1029 2350
2421 2744 6149 6275 9221

NALLANERAM SERIES Dr No:6
1st Prize Rs.100000/- 776211
2nd Prize Rs.7000/- 57502
3rd Prize Rs.3500/-
09299 14620 14976 23483 25753
36252 50828 90336 97495 98659
4th Prize Rs.200/-
1205 2135 7662 7752 7927
8127 8345 8945 9633 9866
5th Prize Rs.100/-
0387 3024 4372 4965 5100
7300 7690 8329 8490 9245

6th Prize Rs.50/-
0221 2697 3860 5188 7274 8894
0240 2714 3874 5200 7474 8952
0258 2737 3894 5291 7507 8966
0265 2846 3975 5332 7533 8975
0279 2958 4064 5353 7550 8990
0859 2987 4104 5534 7673 9078
0984 3008 4141 5705 7692 9174
1044 3009 4305 5822 7813 9407
1157 3015 4399 5851 7847 9434
1173 3057 4432 6090 7859 9436
1373 3086 4460 6103 8103 9539
1405 3183 4639 6174 8479 9633
1513 3271 4660 6456 8559 9656
1676 3466 4716 6589 8658 9846
1798 3486 4864 6691 8715 9850
1926 3489 4901 6986 8777
2166 3663 4912 7127 8779

6th Prize Rs.50/-
0093 1765 3624 5501 6946 8500
0176 1774 3639 5528 7007 8578
0196 1918 3818 6146 7027 8668
0237 1980 4026 6214 7078 8773
0302 2053 4151 6270 7106 8890
0305 2354 4160 6275 7123 8964
0506 2650 4339 6514 7233 8978
0620 2661 4450 6575 7298 9026
0722 2738 4700 6699 7394 9048
0770 2858 4796 6737 7637 9052
0965 3186 4799 6748 7675 9131
1090 3229 4831 6753 7769 9172
1284 3335 4852 6774 7998 9301
1384 3338 4890 6790 8170 9600
1464 3340 4930 6865 8276 9922
1643 3406 5185 6873 8394
1740 3493 5286 6877 8458

## భగవద్గీతపై షార్ట్ వీడియో.. నటుడు బిత్తిరి సత్తిపై కేసు

**హైదరాబాద్, జూలై 7, ప్రభాతవార్త:** తెలంగాణ యాసతో గుర్తింపు పొందిన నటుడు బిత్తిరి సత్తి (చేవెళ్ల రవి) భగవద్గీతపై తీసిన ఒ చిన్నపాటి షాట్ వీడియోపై వివా దం ఏర్పడింది. ఈ వీడియో హిందువులకు పవిత్రమైన భగవద్గీతను అవమానించే విధంగా వుందని రాష్ట్రీయ వానరసేన హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదు మేరకు బిత్తిరి సత్తిపై సైబర్ క్రైం పోలీసు స్టేషన్‌లో కేసు నమోదయ్యింది. భగవద్గీతను బిల్లు గీత అంటూ బిత్తిరి సత్తి పేరడీ చేస్తూ షాట్ వీ డియో రూపొందించాడు. ఇందులో భగవద్గీతను అను కరిస్తూ తనదైన శైలిలో వ్యంగంగా సత్తి తెలం గాణ యాసలో పదాలు కలిపాడు. ఆ షార్ట్ వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. దీనిపై మొ దట హిందూ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేయ గా తాజాగా రాష్ట్రీయ వానరసేన హైదరాబాద్ సైబర్ క్రైంపోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. మరోవైపు సోషల్ మీడియాలో భగవద్గీతను కించపరిచే విధంగా వున్న ఈ వీడియోను తొలగించడంతో పాటు సత్తి క్షమాపణ చెప్పాలని వానరసేన సం ఘం నేతలు డిమాండ్ చేశారు.

### సింగరేణిలో ప్రశాంతంగా ముగిసిన పరీక్షలు

## 327 పోస్టులకు 29,291 మంది హాజరు: సిఎండి బలరాం

**హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త:** సింగరేణిలో వివిధ పోస్టులకు నిర్వహించిన పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. సింగరేణిలో 327పోస్టులకు గాను రెండు రోజులపాటు నిఘా నీడలో నిర్వహించిన కంప్యూటర్ ఆధారిత పరీక్షలు బుధ వారంతో ముగిశాయని ఆ సంస్థ ఎండి బలరాం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని 7జిల్లాల్లో 32 పరీక్షా కేంద్రాల ద్వారా నిర్వహించిన ఈ పరీక్షలో 84శాతం మేర 29,291 మంది అభ్యర్థులు హాజరయ్యారని వెల్లడించారు. వారంరోజుల్లో దీనికి సంబంధించిన కీ విడుదల చేస్తామన్నారు. వీటిపై అభ్యం తరాలు తెలియచేసేందుకు సమయాన్ని కూడా ఇస్తామని స్పష్టం చేశారు. ఈ నెలాఖరులోగా ఫలితాలను విడుదల చేస్తామని తెలియచేశారు. ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పే మోసగాళ్ల మాయ మాటలు నమ్మవద్దని హెచ్చరించారు.

## వ్యవసాయ శాఖలో 917 పోస్టులు ఖాళీ

**హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త:** సిబ్బంది కొరతతో వ్యవసాయ శాఖ సతమతమవుతోంది. రాష్ట్రంలో సాగు విస్తీర్ణం పెరిగినా అందుకు తగినట్లు సిబ్బంది లేకపోవడంతో రైతులకు సకాలంలో సమాచారం అందించే నాధుడే కరవయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా 917 ఖాళీలు ఉన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా 18 జిల్లాలకు ఏడీఏ అధికారులే ఇన్‌ఛార్జి డీఏఓలుగా కొనసాగుతున్నారు. ఇదే సమయంలో కొత్తగా ఏర్పాటు చేసిన వ్యవసాయ డివిజన్లకు ఏడిఎలు, 128 మండలాలకు ఎవోలను నియమించలేదు. దీంతో అక్కడ కూడా ఇన్‌చార్జీలే గతవుతున్నారు. మరోపక్క వ్యవసాయ శాఖలో దాదాపు మూడేళ్లకు పైగా పదోన్నతుల ప్రక్రియ మాత్రం చేపట్టడం లేదు. పదోన్నతులు కల్పించినట్లయితే మరో 539 పోస్టులను భర్తీ చేయాల్సి ఉంటుంది. ఉద్యాన, పశుసంవర్థక, సహకార, మార్కెటింగ్ తదితర శాఖల్లో మూడేళ్ల క్రితమే పదోన్నతుల ప్రక్రియ పూర్తి అయినా, వ్యవసాయ శాఖలో మాత్రం పెండింగ్‌లో ఉండిపోయింది.

## బాండ్ల ద్వారా ఎన్టీపీసీ రూ.12 వేల కోట్ల సేకరణ

**హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త:** విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ఎన్టీపీసీ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బాండ్ల ద్వారా నిధులను సమకూర్చుకునేందుకు ప్రయ త్నాలు చేస్తోంది. ఇందుకు గాను బాండ్లు, నాన కన్వర్టబుల్ డిబెంచర్ల ద్వారా 12వేల కోట్ల రూపాయల మేర నిధులను సేకరించాడానికి ఎన్టీపీసీ పాలక వర్గం ఇప్పటికే ఆమోదం తెలిపింది. పన్ను విధించదగిన, పన్ను రహిత, సంచిత, సంచితం కాని, నాన్ కన్వర్టబుల్ డిబెంచర్ల ద్వారా ఈ మొత్తాన్ని సమకూర్చు కోవాలని పాలకవర్గం తీర్మానించినట్లు సంస్థ అధికారులు వెల్లడించారు. ఇందుకు గాను ప్రైవేట్ ప్లేస్‌మెంట్ పద్దతిని అనుసరించనున్నట్లు తెలిపారు. ప్రస్తుత 2024-25 ఆర్థిక సంవత్సరంలోపు ఈ మొత్తం నిధులను సమీ కరించుకోవడం పూర్తవుతుందని ఎన్టీపీసీ అధికారులు వెల్లడించారు.

## కండక్టర్ శంకర్‌ను నిబంధనల మేరకే విధుల నుంచి తప్పించాం: సజ్జన్నార్

**హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త :** జనగామ డిపోకు చెందిన కండక్టర్‌ను అకా రణంగా విధుల నుంచి తప్పించారంటూ జరుగుతున్న ప్రచారంలో నిజం లేదని టీజీఎస్‌ఆర్టీసీ స్పష్టం చేసింది. ఈమేరకు బుధవారం టీజీఎస్‌ఆర్టీసీ ఎండి విసి సజ్జన్నార్ ట్విట్టర్ వేదికగా వివరణ ఇచ్చారు. ఈనెల 1వ తేదీన ఒక మహిళ తన తల్లి, ఏడాది కుమారుడితో కలిసి హన్మకొండ నుంచి హైదరాబాద్‌కు జన గామ డిపోకు చెందిన బస్సులో మహిళలకు కేటాయించిన రిజర్వ్‌డ్ సీట్లలో కూర్చున్నారనీ, ఈ సమయంలో కండక్టర్ శంకర్ వారితో అమర్యాదగా ప్రవ ర్తించారనీ, తన అమ్మ అనారోగ్యంతో బాధపడుతున్నారని చెప్పినా వినకుండా ముగ్గురిని మడికొండ వద్ద బస్సులోంచి దించేశారని ఈ విషయాన్ని బాధిత మహిళ సోషల్ మీడియా ప్లాట్‌ఫాం ద్వారా టీజీఎస్‌ఆర్టీసీ యాజమాన్యం దృష్టి కి తీసుకొచ్చారని తెలిపారు. ఈ ఘటనపై యాజమాన్యం ఆదేశాలతో ఆర్టీసీ వరంగల్ రీజియన్ అధికారులు జరిపిన విచారణలో మహిళా ప్రయాణికురాలి పట్ల అమర్యాదగా ప్రవర్తించినట్లు తేలడంతో నిబంధనల మేరకే కండక్టర్ శంకర్‌ను విధుల నుంచి తప్పించడం జరిగిందన్నారు. గతంలోనూ కండక్టర్ శంకర్‌పై ఇలాంటి ఫిర్యాదులే వచ్చాయనీ, ఒకసారి ఆయనను విధుల నుంచి తొలగించడం కూడా జరిగిందన్నారు.


తెలంగాణ ప్రభుత్వం
**శంషాబాద్ మునిసిపాలిటీ కార్యాలయం: రంగారెడ్డి జిల్లా**
లేఖ నం.E1/SHBM/138/2024 **ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన** తేది: 07.08.2024
"శంషాబాద్ మునిసిపాలిటీలో స్వచ్ఛదనం-పచ్చదనం ప్రోగ్రాం-2024లో JCB, డోజర్, ట్రాక్టర్ & లేబర్ మరియు హిటాచీ ఏర్పాటు" కొరకు నమోదిత కాంట్రాక్టర్ల నుండి టెండర్లు కోరబడుతున్నవి. కమిషనర్ శంషాబాద్ మునిసిపాలిటీ వారు 12.08.2024 ఉ.11.45 వరకు స్వీకరిస్తారు మరియు అదే రోజు టెండర్‌దార్లు లేదా వారి ప్రతినిధుల సమక్షంలో ఉ.11.50 వద్ద తెరుస్తారు. టెండర్ల షెడ్యూల్ ఈ క్రింది విధంగా: 1) టెండర్ డాక్యుమెంట్ యొక్క డౌన్‌లోడ్ తేది: 07.08.2024 ఉ.11.45 వద్ద, 2) ఇ-ప్రొక్యూర్‌మెంట్‌పై టెండర్ల దాఖలు: 12.08.2024 ఉ.11.45 వద్ద, 3) టెండర్లు తెరుచుట: 12.08.2024 ఉ.11.50 వద్ద. తదుపరి వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్లాట్‌ఫాం https://tender.telangana.gov.in దర్శించండి లేదా శంషాబాద్ మునిసిపాలిటీ కార్యాలయాన్ని సంప్రదించండి.
కాంటాక్ట్: 7337323577, 7337336191. సం/- కమిషనర్, శంషాబాద్ మునిసిపాలిటీ
DIPR.No.2612-PP/CL/Advt/1/2024-25, తేది: 07.08.2024



**BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD-II AT: TRIVENI COMPLEX, 1st FLOOR, ABIDS, HYDERABAD**

**O. A. No.191 of 2024**

Between :
**IDBI Bank Ltd Kukatpally Branch**
Balanagar Mandal, Medchal-Malkajgiri Dist
**Rep by its Asst. General Manager ...Applicant**
And
**Mr.Gorava Mallikarjuna. ...... Defendants**

**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**

**To, 1. Mr.Gorava Mallikarjuna** s/o Sri.Gorava Vanur Swamy, aged 34 years, R/o Plot No.14, 2nd floor, Yohova Nilayam Vijayasree Nagar Colony, Vanasthalipuram Hyderabad 500 070, Telangana **....Defendant/s**

Please take the summons in the above **O.A. No.191/2024** filed by the applicant for recovery of money of **Rs.34,52,571/-** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"VAARTHA"** daily newspaper and posted the matter to **10/09/2024.** In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
(i) to show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) you shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(V) you shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are directed to appear before Debts Recovery Tribunal - II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad – 500001 in person or through an Advocate and file written statement on **10/09/2024 at 10.30 a.m.** and show cause as to why the relief prayed for should not be granted.
Take Notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of the Tribunal on this the **05th day of August, 2024**

**(By order of the DRT II, Hyderabad)**
**Signature of the Officer Authorized to issue Summons**


# నేతన్న చేయూతకై ప్రత్యేక ప్రణాళిక: మంత్రి తుమ్మల

### నేతన్నలకు,డిజైనర్లకు కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డులు అందజేత



**హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త:** చేనేత కార్మి కులకు చేయూత నిచ్చేందుకు ప్రత్యేక ప్రణా ళికను రూపొందించనున్నట్లు చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. అలాగే నేత రంగం అభివృద్దికి శాశ్వత పథకాలు అమలు చేస్తామన్నారు. హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్డులో కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డులను 32 మంది నేత, డిజైనర్లకు బుధవారం మంత్రి అంద జేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేత కార్మికులకు మేలైన జీవితం కల్పించేందుకు కట్టుబడి ఉన్నామని చెప్పారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం కట్టుబడి ఉన్నట్లు స్పష్టం చేశారు. ప్రతీ చేనేత కళాకారునికి ప్రభుత్వ సహ కారం అందాలన్నారు. నేతలన్నల జీవితాల్లో వెలుగులు నింపే బాధ్యత ప్రభుత్వానిదేనిని తేల్చి చెప్పారు. మారుతున్న కాలానికి అనుగుణంగా పోటీ ప్రపంచానికి అనుగుణంగా ఉత్పత్తులు తయారు చేయాలని సూచించారు. 36,133 మంది నేత కార్మికులకు చేయూత నిచ్చేందుకు బడ్జెట్‌లో 90 కోట్ల రూపాయలు, నేతన్న బీమా కింద 36,777 మంది కార్మికులకు 15 కోట్ల రూపాయలు కేటాయించామని వివరించారు. బీమా నిమిత్తం ఇప్పటి వరకూ 124 మరణాలకు సంబంధించిన క్లైమ్‌లకు ఒక్కొక్కరికి 5 లక్షల రూపాయలు చొప్పున 20 కోట్లు వారి కుటుం బసభ్యులకు అందించినట్లు తెలిపారు.

## చేనేత కార్మికలకు ఆర్థిక స్వావలంబన: మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త :** దేశ సుసంపన్న సాంస్కృతిక వైవిధ్యానికి, వారసత్వ కళలకు ప్రతిరూపం చేనేత వృత్తి అని అటవీ, పర్యావరణ, దేవా దాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు.చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత కళాకారులందరికీ మంత్రి శుభాకాంక్షలు తెలిపారు.


**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II, TRIVENI COMPLEX, FIRST FLOOR, ABIDS, HYDERABAD**
**O.A No. 201 of 2024**

Between:
M/s RBL Bank Limited ... APPLICANT
AND
M/s LVG Dairy Industries and others ...DEFENDANTS

**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**

To
1. M/s LVG Dairy Industries, A Partnership Firm represented by its Partners Defendant No.2 to 5 Principal Office situated at House No. 4-41/a, Vikasnagar, Dilsukhnagar, Hyderabad – 500 069. Also at: 4-41/a, Vikasnagar, Dilsukhnagar, Behind Rajadhani Theatre, Hyderabad – 500 060. PAN No.: AAFFL4141C.
2. Mrs.CH Sunitha aliasSunithaChowdarapu, alias ChowdarapuSunitha (Partner and Guarantor) W/o Mr. Ch Srinivas, Aged :Major, Occ: Business, R/o No. 16-11, 585/A/S1, Sujatha Classic Apts, Gaddiannaram, Saroornagar, Ranga Reddy – 550060. Also At: No. G-1, Gayathri Vihar (Apts) Red Cross Hospital Lane Mythri Nagar Opp lane to SBI-Gaddiannaram Branch, Moosarambagh, Dilsukhnagar, Hyderabad. PAN No.: FGNPS9971Q.
3. Mr. Pagadala Siva Kumar, S/o Late Sri Govinda Rajulu, Aged Major, Occ: Business R/o Plot No. 172 & 173, Flat No. 101, Srivari Blossoms Bandari Layout, Nizampet, K.V. RangareddyHyderabad – 500 090. Also At: Door No. 23-463-1R, Arigela VariVeedi (Street), Nellore, Andhra Pradesh. PAN No.: AMAPP1212B.
4. Mrs. Pagadala Sireesha alias Pagadala Sirisha alias P. Sirisha, (Mortgagor and Guarantor) W/o. Mr. Pagadala Siva Kumar, Aged Major, Occ: Business, R/o Plot No. 172 & 173, Flat No. 101, Srivari Blossoms Bandari Layout, Nizampet, K.V. Rangareddy Hyderabad – 500 090. Also At: Door No. 23-463-1R, Arigela VariVeedi (Street), Nellore, Andhra Pradesh. Also at: Door No. 3-434, Arigela VariVeedi (Street), Nellore, Andhra Pradesh. PAN No.: CRHPP8781P. ... Defendants

Please take summon in the above O.A. No 201 of 2024 was filed by M/s RBL Bank Limited before the DRT-II, Hyderabad for recovery of **Rs. 5,18,58,244.50/-** (Rupees Five Crore Eighteen Lakhs Fifty Eight Thousand Two Hundred Forty Four and Fifty Paise only) against the Defendants. The Hon'ble Tribunal ordered summons to the Defendants by way of paper publication in "VARTHA" Telugu Daily newspaper and posted the same on 28.08.2024. In accordance with Sub-Section 4 of Section 19 of the Act, you the Defendants are directed as under:
I) To show cause within 30 days of the service of summons as to why relief prayed for should not be granted.
ii) To disclose particulars of assets other than properties and assets specified by Applicant under serial number 3A of the Original Application.
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the Original Application, pending hearing and disposal of the application for attachment of properties.
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in ordinary course of his business, any other assets over which security interest is created and/or other assets and properties specified by applicant under serial number 3A of the Original Application without the prior approval of the Tribunal.
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with Bank or Financial Institutions holding security interest over such assets.
You are hereby required to show cause on 28.08.2024 at 10:30 Am at Debts Recovery Tribunal-II Hyderabad, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take Notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of the Tribunal on this day of the 29th day of July, 2024.

**// By Order of the Tribunal//**
**REGISTRAR**
Debt Recovery Tribunal-II
Hyderabad.


# ఎస్‌బిఐ చైర్మన్‌గా తెలంగాణ తేజం శ్రీనివాసులు శెట్టి ఎంపిక

### హర్షం వ్యక్తం చేసిన ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ చిన్నారెడ్డి

**హైదరాబాద్,ఆగస్టు 7, ప్రభాతవార్త:** దేశంలోనే అతి పెద్ద ప్రభుత్వం రంగ బ్యాంకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చైర్మన్‌గా తెలంగాణకు చెందిన చల్లా శ్రీనివాసులు శెట్టిని నియమిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు శ్రీనివాసుల శెట్టి నియామక నిర్ణయాన్ని ఆర్థిక సేవల విభాగం ప్రతిపాదించగా, అందుకు మంత్రివర్గ నియామకాల సంఘం కూడా ఆమోదం తెలిపింది. ఈ నెల 28వ తేదీన ఆయన బాధ్యతలు చేపట్టనున్నారు. మూడేళ్ల పాటు ఈ పదవిలో కొనసాగుతారు. ప్రస్తుత చైర్మన్ దినేశ్ కుమార్ ఖారా ఈ నెల 28వ తేదీన పదవీ విరమణ చేయనున్నారు. ఈ నేప థ్యంలో కొత్త చైర్మన్ నియామకం అత్యవసరం అయింది. దీన్ని దృష్టిలో ఉంచుకుని కేంద్రం శ్రీనివాసులను చైర్మన్‌గా నియమించాలని ఇప్పటికే ఆలోచన చేసింది. ప్రస్తుతం ఎస్‌బిలో సీనియర్ మేనేజింగ్ డైరక్టర్ శ్రీనివాసులే వ్యవహరిస్తున్నారు. ఇప్పుడు చైర్మన్ పదికి ఎంపిక చేయడంతో ఆయన స్థానంలో మేనేజింగ్ డైరక్టరుగా రాణా అశుతోష్‌కుమార్ సింగ్‌ను కేంద్రం నియమించింది. కాగా తెలంగాణలోని గద్వాల జిల్లా పెద్దపోతులపాడు గ్రామంలో జన్మించిన శ్రీనివాసులు వ్యవసా యంలో బ్యాచిలర్ ఆఫ్ సైన్స్ పట్టా పొందారు. ఇండి యన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకర్స్‌లో సర్టిఫైడ్ అసోసియేట్ కూడా ఉన్నారు. స్టేట్ బ్యాంక్‌లో ఆయన 1988లో ప్రొబేషనరీ అధికారిగా ప్రయాణం ప్రారంభించి, తాజాగా దానికి అత్యున్నత స్థానమైన చైర్మన్ పదవిని చేపట్టడం విశేషం. ఎస్‌బిఐ చైర్మన్‌గా తెలంగాణ రాష్ట్ర ముద్దుబిడ్డ,జోగులాంబ గద్వాల జిల్లాకు చెందిన శ్రీనివాసులు శెట్టి ఎంపిక కావడం పట్ల రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి.చిన్నారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. శ్రీనివా సులు శెట్టి హయాంలో తెలంగాణ రాష్ట్రానికి నిధులు విరివిగా వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు నిధులు సమకూర్చ డంలో తెలంగాణ రాష్ట్రానికి తోడ్పాటును అందించాలని కోరారు.

### జిఎస్‌టి స్కాంపై విచారణ వేగవంతం..

# వాణిజ్య పన్నుల శాఖ నుంచి నివేదిక తెప్పించుకున్న సిఐడి అధికారులు

### సోమేష్ కుమార్ సహా ఇతర నిందితులకు రెండు మూడు రోజుల్లో నోటీసులు

**హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఐజిఎస్‌టి స్కాంపై సిఐడి విచారణ వేగం పుంజుకుంది. 1400 కోట్ల రూపాయలకు పైగా నిధుల గోల్ మాల్‌కు సంబంధించిన ఈ స్కాంపై జులై 26వ తేదీన వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్ రవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు సిసిఎస్ పోలీసులు మాజీ చీఫ్ సెక్రటరీ సోమేష్ కుమార్‌తో పాటు వాణిజ్య పన్నుల శాఖ అదనపు కమిషనర్ విశ్వేశ్వరరావు, డిప్యూటీ కమిషనర్ శివరాంప్రసాద్, సంగారెడ్డి జిల్లా కందిలో గల హైదరాబాద్ ఐఐటిలో అసిస్టంట్ ప్రొఫెసర్‌గా వున్న శోభన్ బాబు సహా మరికొందరిపై ఐపిసి 406, 409, 120 (బి), ఐటి చట్టం కింద కేసు నమోదు చేయడం తెలిసిందే. ఈ కేసును సిఐడి అదనపు డిజి శిఖా గోయల్ నేతృత్వంలోని ప్రత్యేక బృందం విచారిస్తోంది. వాణిజ్య పన్నుల శాఖలో ఇదివరకు కమిషనర్‌గా పనిచేసిన శ్రీదేవితో పాటు మరికొందరు అధికారుల నుంచి వివరాలు సేకరించారు. దీంతో పాటు దీనిపై ఫిర్యాదు చేసిన మరో ఉన్నతాధికారి రవి నుంచి కూడా వివరాలు సేకరించారు. ఈ వివరాల ఆధారంగా వాణిజ్య పన్నుల శాఖలో నిధుల గోల్‌మాల్ ఎలా జరిగింది? దీనికి గల కారణాలు ఏమిటీ...? అనే అంశాలపై సిఐడి అ ధికారులు ఒక నిర్ణయానికి వచ్చారని తెలిసింది. మరోవైపు ఈ కేసు తెలంగాణకే పరిమితం కాకుండా ఎపి, కర్నాటక, మహారాష్ట్ర, గుజరాత్‌లలోనూ విస్తరించడంతో ఆ రాష్ట్రాలలలోనూ సిఐడి అధికారులు పర్యటించి వివరాలు సేకరించాలని భావిస్తున్నారు. ప్రస్తు తానికి అందుబాటులో వున్న వివరాల ఆధారంగా ఈ కేసులో నిందితులు గా వున్న మాజీ చీఫ్ సెక్రటరీ సోమేష్ కుమార్‌తో పాటు వాణిజ్య పన్నుల శాఖ అదనపు కమిషనర్ విశ్వేశ్వరరావు, డిప్యూటీ కమిషనర్ శివరాంప్రసాద్, సంగారెడ్డి జిల్లా కందిలో గల హైదరాబాద్ ఐఐటిలో అసిస్టంట్ ప్రొఫెసర్‌గా వున్న శోభన్ బాబులకు నోటీసులు ఇవ్వాలని సిఐడి అధికారులు నిర్ణయించారని తెలి సింది. రెండు మూడు రోజుల్లో వీరికి నోటీసులు జారీఅయ్యే వీలుంది. ఈ గోల్‌మాల్ అంతా సోమేష్‌కుమార్ ఆదేశాల మేరకే జరిగిందని మిగతా నలుగురు నిందితులు సిటీ పోలీసులకు వెల్లడించడంతో సిఐడి అధికారులు కూడా సోమేష్‌కుమార్‌పైనే ఎక్కువగా దృష్టి సారించే అవకాశాలున్నాయి. రాష్ట్ర చీఫ్ సెక్రటరీగా పనిచేసిన విశ్రాంత ఐఎఎస్ అధికారి ఒక కుంభకోణంలో పోలీసుల ఎదుట విచారణకు హాజరు కావడం ఇదే మొదటిసారి. ఉమ్మడి ఎపి హయాంలో వై.ఎస్ జగన్ అక్రమాస్తుల కేసును సిబిఐ విచారించిన సమయంలో అప్పటి ఉమ్మడి ఎపి మాజీ చీఫ్ సెక్రటరీగా వున్న ఎస్వీ ప్రసాద్‌ను సిబిఐ అప్పటి జెడి లక్ష్మీ నారాయణ విచారించారు. అయితే ఇందులో ఎస్వీ ప్రసాద్ పాత్రపై ఎలాంటి రుజువులు వెల్లడి కాలేదు. దీని తరువాత 1400 కోట్ల రూపాయల ఐజిఎస్‌టి స్కాంలో తెలంగాణ మాజీ చీఫ్ సెక్రటరీ సోమేష్ కుమార్ సిఐడి విచారణకు హాజరు కానుండడం ప్రత్యేకతను సంతరించుకుంది. నిబంధనల మేరకు 75 కంపెనీలు పన్నులు చెల్లించినా దీనికి సంబంధించిన నిధులు సర్కారు ఖజానాకు చేరకుం డా పక్కదారి పట్టడం వెనుక సోమేష్ కుమార్ హస్తం వుందని సిటీ పోలీసులకు ఆధారాలు లభించడం తెలిసిందే. దీంతో పాటు రాష్ట్ర బివరేజెస్ కార్పొరేషన్ చెల్లించిన వెయ్యి కోట్ల రూపాయల పన్నులు సైతం ఇతరుల జేబుల్లోకి మళ్లాయని తేలింది. ఇలా జరగడానికి కూడా సోమేష్ కుమార్ కారణం మిగతా నిందితులు చెబుతున్నారు.


**ఇన్‌స్టిట్యూట్ ఫర్ స్టెమ్ సెల్ సైన్స్ అండ్ రీజెనరేటివ్ మెడిసిన్ (iBRIC-inStem)**
(బయోటెక్నాలజీ రీసెర్చ్ మరియు ఇన్నొవేషన్ కౌన్సిల్ అధీనంలోని AI, బయోటెక్నాలజీ విభాగం, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం)
జికె వికె పోస్ట్, బెళ్ళారి రోడ్, బెంగళూరు-560065, ఫోన్: 080-61948217 (www.instem.res.in)

**ప్రకటన నం.inStem/01/2024**

ఇన్‌స్టిట్యూట్ ఫర్ స్టెమ్ సెల్ సైన్స్ అండ్ రీజెనరేటివ్ మెడిసిన్ (iBRIC-inStem)కు, ఈ క్రింది సైంటిఫిక్ కేడర్ స్థానాలకు ప్రత్యక్ష నియామకం విఫలమైతే డిప్యూటేషన్ ప్రాతిపదికపై నియమించడానికి బెంగళూరు వద్ద ఉన్న కేంద్ర స్వతంత్ర సంస్థ యొక్క ఉద్యోగులకు వర్తించే అన్ని ఎలవెన్స్‌లు పొందే విధంగా అర్హులైన అభ్యర్థుల నుండి ఆన్‌లైన్ దరఖాస్తులు కోరబడుతున్నవి.

| క్ర. సం. | ఉద్యోగం కోడ్ | ఉద్యోగం పేరు | పే మెట్రిక్స్‌లో లెవెల్ (7వ CPC ప్రకారం) | కేటగిరీ | ఖాళీల సంఖ్య |
|---|---|---|---|---|---|
| 1 | 01/24 | రీడర్/అసిస్టెంట్ ప్రొఫెసర్/అసిస్టెంట్ ఇన్వెస్టిగేటర్ (సైంటిస్ట్-E) | PL-13 | OBC (NCL) | 01 (ఒకటి) |
| 2 | 02/24 | ఫెలో-E/ సైంటిస్ట్-D | PL-12 | OBC (NCL) | 01 (ఒకటి) |
| 3 | 03/24 | | | రిజర్వ్ కానివి | 01 (ఒకటి) |
| | | | | మొత్తం | 03 (మూడు) |

పూర్తి ప్రకటనకు, దరఖాస్తు పద్ధతికి ఇతర నియమాలకు మరియు ఆ తర్వాత సవరింపులు/సవరణలకు **https://www.instem.res.in/facultypositions/** దయచేసి దర్శించండి. **ఆన్‌లైన్ దరఖాస్తు స్వీకరణకు చివరి తేది: 27.08.2024.**
CBC 36304/11/0001/2425 **డైరెక్టర్, iBRIC-inStem**


## రాంగ్ సైడ్ డ్రైవింగ్‌పై ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్

# నగర వ్యాప్తంగా 688 మంది వాహనదారుల పట్టివేత

**హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త:** జంట నగరాలలో రాంగ్ సైడ్ డ్రైవింగ్‌పై ట్రాఫిక్ పోలీసులు బుధవారం నాడు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా న గర వ్యాప్తంగా 688 మంది వాహనదారులు రాంగ్‌సైడ్ డ్రైవింగ్ చేస్తూ పోలీసులకు దొకికిపోయారు. వీరిలో 659 మంది ద్విచక్ర వాహనదారులు, 21 మంది త్రిచక్ర వాహనదారులు, ఎనిమిది మంది ఫోర్ వీలర్ వాహన దారులున్నారు. వీరిని ఆయా ప్రాంతాల ట్రాఫిక్ పోలీసు స్టేషన్లకు తరలించి జరిమానా విధించడంతో పాటు రో డ్డు ప్రమాదాల గురించి, ప్రమాదాలలో మరణించి వారి గురించి, వారి కుటుంబాలు పడుతున్న కష్టాల గురించి, గాయపడ్డ వారు పడుతున్న బాధల గురించి కౌన్సిలిం గ్ ఇచ్చారు. ఈ సందర్భంగా సిటీ ట్రాఫిక్ చీఫ్ విశ్వప్రసాద్ ప్రమాదాలలో పడుతున్న వారు మరణిస్తున్నారని, మరెందరో గాయ పడుతున్నారని ఆయన వెల్లడించారు. 2023లో రాంగ్ సైడ్ డ్రైవింగ్ వల్ల నగరంలో జరిగిన ప్రమాదాలలో 150 మంది గాయపడగా ఎనిమిది మంది మరణించారని, ఈ ఏడాది ఇప్పటి వరకు 128 మంది గాయపడగా ఒకరు చనిపో యారని ఆయన తెలిపారు. రాంగ్ సైడ్ డ్రైవింగ్ విషయం లో వాహనదారులు జాగ్రత్తగా వుండాలని, తొందరపాటుతో అడ్డదిడ్డంగా వెళ్లడం మంచిది కాదని ఆయన వెల్లడించారు. ఈ తరహా కేసులకు సంబంధించి కేసులు నమోదు చేయడంతో నిందితులుగా వున్న వారిని కోర్టులో హాజరు పరుస్తామని, కొన్నిసార్లు నిందితులకు ఆరు నెలల జైలు శిక్షతో పాటు వెయ్యి రూపాయల జరిమానా పడుతుందని




రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేస్తూ పట్టుబడ్డ వాహనదారులకు కౌన్సెలింగ్ ఇస్తున్న ట్రాఫిక్ పోలీసులు.

మాట్లాడుతూ రాంగ్ సైడ్ డ్రైవింగ్ అనేక అనర్థాలకు తావుగా మారిందని తెలిపారు. దీనివల్ల ఓవైపు ట్రాఫిక్ జాంలు ఏర్పడుతుండగా మరోవైపు రాంగ్ సైడ్‌లో వస్తున్న వాహనదారులు లేదా వీరి కారణంగా విశ్వప్రసాద్ తెలిపారు.రాంగ్ సైడ్ డ్రైవింగ్‌తో పాటు ట్రా ఫిక్ నేరాలపై ప్రజలతోపాటు వాహనదారులు 9010203626కు ఫిర్యాదుచేయాలని, ట్విటర్, ఫేస్ బుక్‌లో కూడా ఫిర్యాదు తెలపవచ్చని ఆయన కోరారు.


**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం
అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ బి. వరప్రసాద్ (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం.77028 77188, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 98660 27578

**ఇ-వేలం అమ్మకం ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 6(2), 8(6)కు నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము) **SARFAESI** చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (**SARFAESI** చట్టం 2002 క్రింద) **"ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే"** మరియు **" అక్కడ ఏమున్నదో అదే"** పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

**ఋణగ్రహీత(లు):** మెస్సర్స్ అగ్ర ఇంట్రాక్టివ్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్, **రిజిస్టర్డ్ చిరునామా:** ఫ్లాట్ నెం.201, శ్రీనివాస టవర్స్, రామ్‌నగర్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530003, **కమ్యూనికేషన్ చిరునామా:** మూడవ అంతస్తు, 16-11/20/7/హెచ్/2ఎ, వైష్ణవి కాంప్లెక్స్, డామినోస్ పిజ్జా పైన, మూసరమ్‌బాగ్ మెట్రో స్టేషన్ దగ్గర, సలీం నగర్, మలక్‌పేట, హైదరాబాద్, తెలంగాణ-500036. **హామీదారులు: 1) శ్రీ అబ్బిరెడ్డి నాగ సుబ్రమణ్య వెంకట నరసింహా రావు,** తండ్రి: రామదాసు **(మేనేజింగ్ డైరెక్టర్ మరియు పర్సనల్ హామీదారు/తనఖాదారు),** ఫ్లాట్ నెం.201, శ్రీనివాస టవర్స్, రామ్‌నగర్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530003. **2) శ్రీ లగుడు శ్రీను (డైరెక్టర్ మరియు పర్సనల్ హామీదారు),** ఫిజిక్స్ టీచర్, కేరాఫ్: సెంట్ జోసఫ్ హైస్కూల్, అరకు ఆర్‌యస్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-531151. **3) శ్రీ అబ్బిరెడ్డి శ్రీ విజయ గణపతి మల్లిఖార్జున స్వామి,** తండ్రి: రామదాసు **(పర్సనల్ హామీదారు / తనఖాదారు),** డి.నెం.9-2-12/2, వెస్త వారి అగ్రహారం, వెంకటేశ్వర గుడి దగ్గర, అమలాపురం, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-533201. **4) శ్రీ కిస్టపతి విక్రమ్ రెడ్డి (పర్సనల్ హామీదారు),** డి.నెం.2-41/ఎ, రెడ్డి కాలనీ, అప్పిరెడ్డిపల్లి, దేవరుప్పల మండలం, వరంగల్ జిల్లా, తెలంగాణ-506303. **డిమాండ్ నోటీసు తేది: 18-04-2022**
**బకాయి మొత్తం: తేది.28-02-2022** నాటికి **రూ.2,05,71,753.36 పై. + తేది.01-03-2022** నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి. (తదుపరి జమలు ఉన్నచో మినహాయించబడును).

**షెడ్యూల్ ఆస్తుల వివరములు :**

**1) రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.2061/2009, తేది.13.05.2009 ప్రకారం, అమలాపురం యస్‌ఆర్‌ఓ (ఒరిజినల్), 2) రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.2062/2009, తేది.13.05.2009 ప్రకారం, అమలాపురం యస్‌ఆర్‌ఓ (ఒరిజినల్), 3) రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.6233/2012, తేది.16.10.2012 ప్రకారం, అమలాపురం యస్‌ఆర్‌ఓ (ఒరిజినల్). 4) రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.8066/2019, తేది.21.12.2019 ప్రకారం, అమలాపురం యస్‌ఆర్‌ఓ (ఒరిజినల్), 5) రిజిస్టర్డ్ మెమరాండమ్ ఆఫ్ డిపాజిట్ టైటిల్ డీడ్స్ నెం.3600/2020, తేది:27-07-2020 అమలాపురం యస్‌ఆర్‌ఓ (ఒరిజినల్), 6) రిజిస్టర్డ్ పార్టీషన్ డీడ్ నెం.3300/2007 (తేది:23-07-2007) యస్‌ఆర్‌ఓ అమలాపురం ప్రకారం (ఒరిజినల్).**
**ఐటమ్ నెం-ఎ:** తూర్పు గోదావరి జిల్లా, అమలాపురం, కామనగరువు గ్రామం, సమీప డోర్.నెం.5-194, సర్వే నెం.809/2లోని పడమరవైపు 169.40 చ॥గ॥ల భూమి అబ్బిరెడ్డి శ్రీ విజయ గణపతి మల్లిఖార్జున వెంకట స్వామి, తండ్రి: లేటు ఎ.రామదాసు గారి పేరున కలదు. **హద్దులు: తూర్పు:** చప్పిడి సత్యనారాయణ మూర్తి గారి భూమి-72', **దక్షిణం:** 20 అ॥ల వెడల్పు ఉమ్మడి దారి-19'6", **పడమర:** అబ్బిరెడ్డి శ్రీ విజయ గణపతి మల్లికార్జున వెంకట స్వామి గారి స్థలం పైన తెలిపిన సేల్ డీడ్ నెం.8066/2019 లోనిది-77', **ఉత్తరం:** శ్రీ చెన్న మల్లేశ్వరస్వామి వారి భూమి-21'.6".
**ఐటమ్ నెం-బి:** తూర్పు గోదావరి జిల్లా, అమలాపురం, కామనగరువు గ్రామం, సమీప డోర్.నెం.5-194, సర్వే నెం.809/2లోని తూర్పు వైపు 169.40 చ॥గ॥ల భూమి అబ్బిరెడ్డి శ్రీ విజయ గణపతి మల్లిఖార్జున వెంకట స్వామి, తండ్రి: లేటు ఎ.రామదాసు గారి పేరున కలదు. **హద్దులు: తూర్పు:** అబ్బిరెడ్డి శ్రీ విజయ గణపతి మల్లికార్జున వెంకట స్వామి గారి స్థలం పైన తెలిపినది-77', **దక్షిణం:** 20 అ॥ల వెడల్పు ఉమ్మడి దారి-19', **పడమర:** అబ్బిరెడ్డి నాగ సుబ్రమణ్య వెంకట నరసింహా రావు గారి స్థలం-83', **ఉత్తరం:** శ్రీ చెన్న మల్లేశ్వరస్వామి వారి భూమి-19'.6".

**రిజర్వు ధర : రూ.35,00,000/- ధరావత్తు : రూ.3,50,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-**

**ఆస్తి నెం-2: 1) రిజిష్టర్డ్ పార్టీషియన్ డీడ్ నెం.3300/2007, తేది.23.07.2007 ప్రకారం, అమలాపురం యస్‌ఆర్‌ఓ (ఒరిజినల్):**
**ఐటమ్ నెం-ఎ:** తూర్పు గోదావరి జిల్లా, అమలాపురం, కామనగరువు గ్రామం, సమీప డోర్.నెం.5-194, సర్వే నెం.809/2లోని తూర్పు వైపు 169.40 చ॥గ॥ల భూమి అబ్బిరెడ్డి నాగ సుబ్రమణ్య వెంకట నరసింహా రావు, తండ్రి: లేటు ఎ.రామదాసు గారి పేరున కలదు. **హద్దులు: తూర్పు:** అబ్బిరెడ్డి రవి గారి స్థలం, **దక్షిణం:** పితాని అప్పన్న గారి స్థలం, **పడమర:** అబ్బిరెడ్డి రామదాసు గారి స్థలం, **ఉత్తరం:** 20 అ॥ల వెడల్పు ఉమ్మడిదారి.
**ఐటమ్ నెం-బి:** తూర్పు గోదావరి జిల్లా, అమలాపురం, కామనగరువు గ్రామం, సమీప డోర్.నెం.5-194, సర్వే నెం.809/2లోని పడమర వైపు 169.40 చ॥గ॥ల భూమి అబ్బిరెడ్డి నాగ సుబ్రమణ్య వెంకట నరసింహా రావు, తండ్రి: లేటు ఎ.రామదాసు గారి పేరున కలదు. **హద్దులు: తూర్పు:** అబ్బిరెడ్డి శ్రీ విజయ గణపతి మల్లికార్జున వెంకట స్వామి గారి స్థలం, **దక్షిణం:** 20 అ॥ల వెడల్పు ఉమ్మడిదారి, **పడమర:** అబ్బిరెడ్డి యేసుబాబు గారి స్థలం, **ఉత్తరం:** శ్రీ చెన్న మల్లేశ్వరస్వామి వారి భూమి.

**రిజర్వు ధర : రూ.35,00,000/- ధరావత్తు : రూ.3,50,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-**

**ఇ-వేలం తేదీ : 11-09-2024 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు**
**ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది:08-08-2024 నుండి 10-09-2024 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు**

**ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు**
1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క వెబ్ సైట్ : **www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices**లో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ **M/s PSB Alliance** ఇ-వేలం పోర్టల్ : **https://ebkray.in/eauction-psb/bidder-registration & https://www.ebkray.in &** టోల్ ఫ్రీ ఫోన్ నెం.: **91 - 8291220220, Mail ID : support.ebkray@psballaince.com**ను సంప్రదించండి.
**2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.**
***గమనిక :*** ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance's నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance's బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలనీ సూచించటమైనది.
**తేది: 07-08-2024, ప్రదేశం: విశాఖపట్నం** సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

యువకులుగా ఉన్నప్పుడు తప్పులు చేయడం, పెద్దవారయ్యాక జీవనపోరాటం, వృద్ధాప్యంలో విచారం ఇదే సాధారణంగా అందరి జీవితం.

-డిస్రాలీ

# రాజకీయ అవినీతే అసలు సమస్య!

ధర్మాధర్మాలు తెలియవని కాదు, మొదటిది వంటబట్టడం లేదు. రెండోది వదిలిపెట్టడం లేదు అన్నట్లుగా ఉంది అవినీతి విషయంలో పాలకపెద్దలు వ్యవహరిస్తున్నతీరు. ఏ కోణంలో చూసినా అవినీతికి పాల్పడడం ధర్మం కాదని అందరికి తెలిసిందే. పైగా అది చట్టప్రకారం నేరం కూడా. కానీ అవినీతికి పాల్పడేవారు దేశంలో కోట్ల సంఖ్యలో ఉన్నారు. అవినీతి నిర్మూలనకు దశాబ్దాల తరబడి ప్రయత్నాలు చేస్తున్నామని పాలకపెద్దలు చెప్పుకుంటున్నా అది అంతకంతకు పెరుగుతున్నదే తప్ప ఏమాత్రం తగ్గడం లేదు. దేశ ప్రధాని నరేంద్రమోడీతోసహా అనేక మంది ముఖ్యమంత్రులు అవినీతిపై యుద్ధమే ప్రకటించారు. అవినీతికి పాల్పడినట్లు రుజువైతే ఎంతటి వారినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని ప్రకటిస్తున్నారు. ఎంత మంది నేతలు ఎన్ని రకాల విన్యాసాలతో చెప్పినా, హెచ్చరికలు జారీ చేసినా దేశంలో అవినీతి అంతకంతకు పెరిగిపోతున్నది. ముఖ్యంగా ఉన్నత స్థాయిలో జరుగుతున్న అవినీతికి అడ్డులేకుండాపోతున్నది. ఆ స్థాయిలో అరికట్టేందుకు గతంలో కొన్ని ప్రయత్నాలు చేసినా నిలువరించలేకపోతున్నారు. కిందిస్థాయిలో అవినీతిని అరికట్టేముందు ఉన్నతస్థాయిలో ముఖ్యంగా రాజకీయాల్లో అవినీతిని నియంత్రించే ప్రయత్నం చేస్తే బాగుంటుందనే అభిప్రాయం వెల్లడవుతున్నది. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఒక ముఖ్యమంత్రి వ్యూహం ప్రకారం ఏకంగా ప్రత్యక్షంగా ఒక ప్రముఖ నాయకుడికే లంచం ఇచ్చి ఇంటికి పంపారు. అప్పట్లో అది పెద్ద సంచలనం అయింది. ఆ చర్యతో ఆ నాయకుడి రాజకీయ జీవితానికి ఫుల్‌స్టాప్ పడింది. గతంలో కొంత కాలం అధికారుల్లో నేతల్లో అవినీతి పట్ల కొంత భయాందోళనలు ఉన్నా అది క్రమేపీ సన్నగిల్లి గతంలో కంటే ప్రబలిపోయింది. గత రెండు, మూడు దశాబ్దాలుగా పరిశీలిస్తే అదుపు తప్పిపోయిందేమోననిపిస్తున్నది. ఆశయం, నైతిక విలువలు, మానవత్వం వంటివి రానురాను అడుగంటిపోతున్నాయి. ఆశ అత్యాశగా మారి దురాశగా రూపాంతరం చెందుతున్నది. దీంతో చేయరాని, చేయకూడని పనులకు కూడా ఒడిగడుతున్నారు. ఈ డబ్బు సంపాదనలో మంచి, చెడులు పట్టించుకోవడం లేదు. అందుకే ప్రభుత్వం చేపడుతున్న అనేక పథకాలు క్షేత్ర స్థాయిలో సంపూర్ణంగా అమలుకు నోచుకోలేకపోతున్నాయి. ప్రభుత్వాలు మారి కొత్త ప్రభుత్వాలు వచ్చినప్పుడు అంతకుముందున్న పాలకులపై అవినీతి ఆరోపణలు చేయడం, విచారణలు చేయించడం సర్వసాధారణమైపోయింది. వాటిలో కూడా సమర్థవంతంగా దర్యాప్తు నిర్వహించి రుజువులతో న్యాయస్థానాల ముందు దోషులుగా నిలబెట్టి శిక్షలు వేయించలేకపోతున్నారు. ఇక ప్రభుత్వాల్లో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న ఉన్నతాధికారుల్లో కొందరు చేయివాటానికి అలవాటుపడుతున్నారు. సంక్షేమ పథకాల్లో కానీ, ఇటు ప్రాజెక్టుల నిర్మాణాల్లో కానీ ఇలా ఏ కార్యక్రమాలు తీసుకున్నా దేశవ్యాప్తంగా దళారులతో ఈ అవినీతి అధికారులు చేతులు కలిపి ప్రజా సొమ్మును భోంచేస్తున్నారు. ఇంజినీరింగ్ కాంట్రాక్టుల్లో కింది నుంచి పైస్థాయి వరకు పర్సెంటేజీలను నిర్ణయించి వసూలు చేసుకుంటున్న విషయం బహిరంగ రహస్యమే. అందుకే అవినీతి, అభివృద్ధి కలిసి పయనించలేవు. అవినీతి పెరిగే కొద్దీ అభివృద్ధికి తూట్లు పడక తప్పదు. అభివృద్ధి ముందుకు నడిస్తే అవినీతి వెనక్కి గుంజుకుంటుంది. కానీ అభివృద్ధి ఎక్కడ ఉంటుందో అక్కడే ఏదో ఒక రూపంలో అవినీతి ఉంటుంది. తెలుగు రాష్ట్రాలతో సహా దేశవ్యాప్తంగా పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు. లక్షలాది కోట్లరూపాయల ప్రజాసొమ్మును గుమ్మరిస్తున్నారు. ప్రాజెక్టులు, రహదారుల నిర్మాణం, ఒకటేమిటి ఎలాంటి కార్యక్రమాలు చేపట్టినా అవినీతిని నియంత్రించకపోతే లక్ష్యాలను సాధించలేరనేది అందరికీ తెలిసిందే. అవినీతిని అడ్డుకొని ప్రజాధనాన్ని కాపాడేందుకు ఏనాటి నుంచో ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. ఇందుకోసం అవినీతి నిరోధకశాఖలో రాష్ట్రాల వారీగా కేంద్రస్థాయిలో కేంద్ర దర్యాప్తు సంస్థ (సిబిఐ) నెలకొల్పారు. ఇవికాక మరెన్నో నిఘా విభాగాలున్నాయి. ఎన్నో చట్టాలు చేశారు. కోట్లాది రూపాయలు ఖర్చు చేశారు, చేస్తున్నారు. వేలాది మంది అధికారులను వలపన్ని పట్టుకుంటున్నారు. మరెందరినో ఆదాయాలకు మించిన ఆస్తులు కూడబెట్టినందుకు అరెస్టు చేసి జైళ్లకు పంపారు. కానీ అవినీతి మాత్రం తగ్గడం లేదు. ఊదురు గొట్టం వాడు ఊదుతూ ఉంటే చల్లార్పుడు గొట్టం వాడు చల్లార్పుతున్నట్టుగా ఎంతమంది అధికారులను నియమించినా, ఎంతమందిపై చర్యలు తీసుకున్నా అవినీతిని నియంత్రించలేకపోతున్నారు. గతంలో ఉన్న జంకుభయం ఈ అవినీతి అధికారుల్లో రానురాను సన్నగిల్లుతున్నది. కీలక పదవులు నిర్వహిస్తున్న కొందరు ఉన్నతాధికారులు, మరికొందరు రాజకీయ నేతల వల్లనే ఈ పరిస్థితి దాపురిస్తుందనే విమర్శలు కొట్టివేయలేం. ప్రజాసేవ ముసుగులో చెలామణి అవుతున్న కొందరు రాజకీయ నాయకులు అండదండలతో అవినీతి అధికారులు విజృంభిస్తున్నారనే వాదనను కూడా తోసిపుచ్చలేం. కొన్ని సందర్భాల్లో వారి రాజకీయ అధికార ధాటికి సమర్థులైన అధికారులు సైతం నిస్సహాయంగా ఉండిపోతున్నారు. దీనికితోడు ఎన్నో వ్యయప్రయాసలకులోనై ఎసిబి అధికారులు పట్టుకున్న కేసుల్లో అధికశాతం న్యాయస్థానాల్లో వీగిపోతున్నాయి. ఇందుకు ఎన్నో కారణాలున్నాయి. అందుకే రాజకీయ అవినీతిని అరికట్టకుండా దేశం నుంచి దాన్ని పారద్రోలడం అంత సులభంకాదేమో.

నొప్పించే మాటలు, అసూయ, దురాశ, కోపం వంటి దుర్లక్షణాలు మానండి. అదే న్యాయసంగతమైన మార్గం అవుతుంది.



తిరుక్కురళ్

వాణిజ్యం రాజ్యమేలేచోట నైతికత దిగజారుతుంది. వ్యాపారంలో వేసే తొలి తప్పటడుగు ఏమిటంటే వ్యాపారంలో అడుగు పెట్టడమే.



బెంజిమెన్ ఫ్రాంక్లిన్

# ఆర్థిక అసమానతలు తగ్గించే బడ్జెట్ అవసరం

***యూనియన్ టాక్స్ వనరులను రాష్ట్రాల మధ్య అంతరం లేకుండా ఎవరికీ అన్యాయం జరగకుండా ఏ బేసిస్‌ను ఆధారం చేసుకొని పెంచాలన్నది ప్రతి బడ్జెట్ సమర్పణలోనూ ముఖ్యఅంశంగానే పరిణమిస్తున్నది. ఎక్కువ టాక్స్ సొమ్మును కేంద్రానికి ఇచ్చే రాష్ట్రాలకు ఎక్కువ షేర్‌ను ఇవ్వాలా? లేక సరిసమానంగా అన్ని రాష్ట్రాలకు ఉండే రీతిలో పంచాల్నా? అన్నదే! 16వ ఫైనాన్స్ కమిషన్ ఈముఖ్యమైన అంశంలో సరైన పరిష్కారం దిశగా నిర్మాణాత్మక, పారదర్శక మార్గాన్ని సూచిస్తుందని ఆర్థికనిపుణులు ఆశావాహదృక్పథంతో ఎదురు చూస్తున్నారు. అయితే కేవలం ఒకేరకమైన పంచేసూత్రాన్ని అన్నిరాష్ట్రాలకు వర్తించడంకుదరదు. రాష్ట్రాల అవసరాల మేర ఇబ్బందుల మేర అన్నిరాష్ట్రాలను సమానంగా అభివృద్ధి పథంలో తీసుకొనివెళ్లాలనే ఏకైక లక్ష్యంతో గ్రాంట్స్‌ను న్యాయపరంగా పంచినప్పుడే ఫెడరలిజమ్ మూలసూత్రానికి అర్థమూ, ప్రయోజనమూ చేకూర్చినట్లు అవుతుంది.***



రావులపాటి సీతారాంరావు

బడ్జెట్‌ను ఏవిధంగా బాలెన్స్ చేయాలో ప్రతి గృహిణికి తెలుసు. ఆదాయం ఎంత? ఖర్చు ఎంత? ఏమైనా మిగులుతున్నదా, అప్పులు చేసి ఇల్లు గడపాల్నా అన్నదే ప్రతి కుటుంబ ఆర్థిక స్థితిగతులను చక్కదిద్దే గృహిణి ప్రతినెలా చేసే పని. అదే జాతీయ స్థాయిలో, రాష్ట్రస్థాయిలో బడ్జెట్ వ్యవహారం హంగామాతో కూడుకున్నది. ప్రభుత్వాలూ, ప్రతి పక్షాలూ, బడ్జెట్ లెజిస్లేచర్‌లో ప్రవేశపెట్టిన తర్వాత చేసే విశ్లేషణలూ అధ్యయనాలూ ఇంతా అంతా కాదు. అసలు కిటుకు తెలియనివారికి బడ్జెట్ ఒక బ్రహ్మపదార్థం. నిర్మలా సీతారామన్ కేంద్ర ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాత అటు మీడియా ఇటు ఆర్థిక నిపుణులు దేశంలో చర్చోపచర్చలతో తలలు వేడెక్కించుకుంటున్నారు. నిజానికి రచ్చబండ దగ్గర గ్రామస్తులు పంట కాలంలో పండిన ధాన్యం హెచ్చుతగ్గులు, పెరిగిన లేదా ఆదాయం తరిగినదా అని లెక్కలు చూసుకోవటం సులభంగా అర్థం అవుతాయి కానీ జాతీయ స్థాయిలో బడ్జెట్ లెక్కలు మహామహులకు కూడా అంతుపట్టడం కష్టం అని సామాన్యులు అనుకోవటాన్ని తప్పుపట్టాల్సిన అవసరం లేనే లేదు. బడ్జెట్ ఈ మధ్య ఆర్థిక మంత్రి లోక్‌సభలో ప్రవేశపెట్టిన తర్వాత ప్రతిపక్ష ముఖ్యమంత్రులు చివరకు నీతి ఆయోగ్ సమావేశాన్ని కూడా నాన్-ఎన్‌డియే రాష్ట్రాలను బడ్జెట్ ఎలకేషన్స్ విషయంలో ఎన్‌డియే ప్రభుత్వం వివక్ష చూపుతున్నదని బహిష్కరించాయి కూడా! ఆర్థిక విధానాలు సరళీకృతం అయిన తర్వాత, బడ్జెట్ రాష్ట్రాల వారీ పెంపకాల ప్రాధాన్యత తగ్గుమొహం పట్టింది. పబ్లిక్ సెక్టర్, ప్రైవేట్ సెక్టర్లను విడిగా ఆర్థిక నిపుణులు దాదాపు చూడడం తగ్గించారు. ఆర్థిక సరళీకృత విధానాలు (ఎకనామిక్ లిబరలైజేషన్)రంగంలో ప్రవేశించిన తర్వాతఫైనాన్స్ కమిషన్ గ్రాంట్స్, నాన్ ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్స్ ప్రాముఖ్యత రాష్ట్రాలకు కేంద్రం బడ్జెట్‌లో చేసే పంపకాల్లో పెరిగింది. టాక్స్‌ల ద్వారా కేంద్రానికి రాష్ట్రాల ద్వారా వచ్చే డబ్బులు కేంద్రం విచక్షణాధికార నిర్ణయాల ప్రకారం రాష్ట్రాలకు సమకూర్చిన అప్పులమీద వచ్చే వడ్డీ ఆదాయంప్రాముఖ్యతను సంతరించుకుంటున్నాయి. డిస్క్రిషనరీ గ్రాంట్స్‌లో ఏ లెక్క ప్రకారం రాష్ట్రాలకు ఇచ్చేది ఎంత మోతాదులో ఇచ్చేది, విధాన నిర్ణయాలు లేకపోవడం వల్ల కేంద్రం కొన్ని రాష్ట్రాలకు మరింత సహాయ పడే విధానం విమర్శల పాలవుతున్నది. ఈ పదేళ్లలో కొన్ని సెలెక్టెడ్ రాష్ట్రాలకు మాత్రమే కేంద్రం ప్యాకేజీలు ఇచ్చినట్లుగా ప్రకటనలు ఉన్నాయి. ఎందుకు కేవలం ఈ రాష్ట్రాలకు మాత్రమే పాక్యేజీ రూపంలో ఆర్థిక సహకారం ఇవ్వడం జరిగిందనే విషయాన్ని తులనాత్మకంగా పరిశీలిస్తే కారణాలు అవగతం కావటం లేదు. కేవలం రాజకీయ నిర్ణయంగానే ఈ వెసులుబాటు జరిగిందని అనుకోకతప్పదు. పదేళ్లకు ముందున్న పరిస్థితులను పరిగణనలోకి తీసుకుంటే ప్లానింగ్ కమిషన్ రాష్ట్రాల విషయాలలో కొన్ని రాష్ట్రాలకు మాత్రమే ఆర్థిక వెసులుబాటు అం



దించిన స్థితిలేదు. 42 శాతం రాష్ట్రాలకు ఆర్థిక షేరు పెంచడం నీతి అయోగ్‌ను ఎన్.డి.ఏ ప్రభుత్వం ప్లానింగ్ కమిషన్ బదులుగా తీసుకొని వచ్చినతర్వాతనే జరిగింది. రాష్ట్రాలు డబ్బు ఒకేసారి పెద్దమొత్తంలో లభ్యపడటం వలన స్పష్టమైన ప్రణాళికలతో అవసరాలకు వినియోగించుకోవచ్చన్న వెసులుబాటు ఈవిధంగా కేంద్రం కల్పించినట్లయింది. ప్లానింగ్ కమిషన్ కానిస్టిట్యూషనల్ బాడీ కాకుండానే వ్యవహరించింది. అని ఇంతకు పూర్వం కూడా విమర్శలుండేవి. అంతమాత్రాన ప్లానింగ్ కమిషన్ అప్పట్లో చేసిన మంచి పనులు కాదనలేము. పబ్లిక్ ఇన్వెస్టిమెంట్ ద్వారా రాష్ట్రాలలోని అసమానతలను తొలగించడమే కాకుండా కేంద్రం రాష్ట్రాల మధ్య ఆర్థికవిషయాలలో వారధిగా ఉపయోగపడింది. ఏవైనా వ్యవహారాలు, ఆర్థిక సందేహాలు తలెత్తుతే రాష్ట్రాలు నివృత్తి చేసుకోవడానికి ప్లానింగ్ కమిషన్ ఒక 'ఫోరమ్'గా ఉపయోగపడింది. నీతి అయోగ్ రోల్ ఆవిధంగా లేదు. అప్పుడున్న నేషనల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్‌ను కూడా ఎన్.డి.ఏ ప్రభుత్వం తొలగించింది. నీతి అయోగ్ కేవలం సమాలోచనల వ్యవస్థగానే రూపుదిద్దుకున్నది. స్పష్టమైన అధికారాలు నీతి అయోగ్ విషయంలో ఎన్.డి.ఏ ప్రభుత్వం నిర్వచించలేదు. కొందరు ఆర్థిక నిపుణులు కొత్తగా విశ్వసనీయమైన సంస్థను నీతి అయోగ్ స్థానంలో కేంద్రప్రభుత్వం ఏర్పరచాలని కోరుతున్నారు. రాజకీయంగా ప్రభావితం కాకుండా రాష్ట్రాలూ, కేంద్రం మధ్య ఆర్థిక విభేదాలను సరిదిద్దటమేకాకుండా పారదర్శకంగా ట్రాన్‌పరెంట్‌గా సమస్యలను పరిష్కరించే సంస్థ ఉండాలని కొందరు అభిలషిస్తున్నారు. అన్నింటికంటే మించి రాష్ట్రాలకు ట్రాన్స్‌వర్ చేసే డబ్బుల షేర్ విషయంలో (ఫైనాన్స్ కమిషన్ సూచించనవికాకుండా) విచక్షణాధికారం లేని రూల్స్ ప్రకారం నిర్ణయాలు జరగాలని కోరుతున్నారు. మేజర్‌పన్నుల కలెక్షన్స్ కొన్ని ప్రముఖ బిజినెస్ ప్రాంతాలలోనే జరుగుతాయి. కలెక్షన్స్ ఆధారంచేసుకొని టాక్స్‌ల ద్వారా వచ్చే డబ్బును పంచడం జరుగుతే కొన్ని రాష్ట్రాలు అసమానతలకు గురిఅవక తప్పదు. పర్‌కాపిటా ఇన్‌కమ్‌ను ఆధారం చేసుకొని పన్నుల డబ్బును రాష్ట్రాలకు పంచినా వనరుల పంపకంలో పెద్దఎత్తున అసమానతలు చోటు చేసుకుంటాయి. రాష్ట్రాలలో అవసరాలు భిన్నంగా ఉంటాయి. అందుకే టాక్స్‌ల రూపంలో వచ్చే డబ్బును రాష్ట్రాల మధ్య, ఆర్థిక అవసరాలకు అనుగుణంగా పంచటం కేంద్రానికి బృహత్కరమైన సమస్యగానే ప్రతి సంవత్సరం బడ్జెట్‌ను ప్రవేశపెట్టినప్పుడు తలెత్తుతున్నది. యూనియన్ టాక్స్ వనరులను రాష్ట్రాల మధ్య అంతరం లేకుండా ఎవరికీఅన్యాయం జరగకుండా ఏ బేసిస్‌ను ఆధారం చేసుకొని పెంచాలన్నది ప్రతి బడ్జెట్ సమర్పణలోనూ ముఖ్యఅంశంగానే పరిణమిస్తున్నది. ఎక్కువ టాక్స్ సొమ్మును కేంద్రానికి ఇచ్చే రాష్ట్రాలకు ఎక్కువ షేర్‌ను ఇవ్వాలా? లేక సరిసమానంగా అన్ని రాష్ట్రాలకు ఉండే రీతిలో పంచాల్నా? అన్నదే! 16వ ఫైనాన్స్ కమిషన్ ఈముఖ్యమైన అంశంలో సరైన పరిష్కారం దిశగా నిర్మాణాత్మక, పారదర్శక మార్గాన్ని సూచిస్తుందని ఆర్థికనిపుణులు ఆశావాహదృక్పథంతో ఎదురుచూస్తున్నారు. అయితే కేవలం ఒకేరకమైన పంచేసూత్రాన్ని అన్నిరాష్ట్రాలకు వర్తించడంకుదరదు. రాష్ట్రాల అవసరాల మేరఇబ్బందుల మేర అన్నిరాష్ట్రాలను సమానంగా అభివృద్ధి పథంలో తీసుకొనివెళ్లాలనే ఏకైక లక్ష్యంతో గ్రాంట్స్‌ను న్యాయపరంగా పంచినప్పుడే ఫెడరలిజమ్ మూలసూత్రానికి అర్థమూ, ప్రయోజనమూ చేకూర్చినట్లు అవుతుంది. గృహంలో ఇల్లాలు సమదృష్టితో అందరిపిల్లలకూ ఆర్థిక అవసరాలు తీర్చటమే కాకుండా వారిఅభివృద్ధికి తెలియకుండానే ఆర్థిక ప్రణాళికను అమలు చేస్తుందో అదేవిధంగా కేంద్రం అమలుచేయాలి. అప్పుడే 2047లో ముందువరసలో మనదేశం ఉంటుంది. ●

# అస్థిరతకు, సంక్షోభానికి భారత్ దూరం

కనుమ ఎల్లారెడ్డి

భారత్ ప్రపంచంలోనే ఓ అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం. ప్రతిదీ క్రమశిక్షణ, నిబద్ధతతో జరుగుతాయి. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికలే దానికి ఉదాహరణ. ఒక స్వయం ప్రతిపత్తి ఉన్న ఎన్నికల సంఘం భారత్‌లో జరిగే ఎన్నికలను పర్యవేక్షిస్తుంది. ఆసియా ఖండం చాలా పెద్దది. అది తూర్పు ఆసియా, ఆగ్నేయ, దక్షిణ, నైరుతి, యూరేషియా అని ఉంది. దక్షిణ ఆసియాలో మొత్తం ఏడు దేశాలు. వాటిలో భారత్ పెద్దది. మొత్తం ఆసియా ఖండంలో చైనా పెద్దదేశం. దక్షిణ ఆసియా వైపు చూస్తే మన పొరుగున ఉన్న పాక్, శ్రీలంక దేశాలలో రాజకీయ అస్థిరత, సంక్షోభం ఇటీవల చూశాం, చూస్తున్నాం. ఆయా దేశాలలో నిలకడలేని తనం గోచరిస్తుంది. పాలకులు పరిపాలన సామర్థ్యం లేనివారు అనిపిస్తోంది. ఇది క్రమంగా నేపాల్‌కు కూడా పాకింది. అక్కడ రాజకీయ సంక్షోభం వెలుగు చూసింది. ప్రపంచ దేశాలలో ఏదో ఒక చోట రాజకీయ పోకడలు కానవస్తున్నాయి. భారత్‌లో ఎన్నడూ అటువంటి నేపథ్యంలేదు. ప్రభుత్వాలు కూలిపోవడం, పాలకుల నివాసాలను నిర్బంధం చేయడం, దౌర్జన్యంగా జొరబడటం, పాలకులు పలయానం చేయడం ఎప్పుడూ జరగలేదు. ఏ సమస్యకైన చర్చలే పరిష్కారం. మాటలలో చిత్తశుద్ధి, సౌమ్యం అవసరం. అది సదరు దేశాలకు లేదు. ఇటీవల తాజాగా పొరుగుదేశం బంగ్లాదేశ్‌లో తీవ్రఅస్థిరత్వం ఏర్పడింది. ఆదేశ మాజీ ప్రధాని హసీనా భారత్‌కు అత్యంత ఆప్తురాలు. హసీనా స్వయంకృతమే ఆమె మెడకు చుట్టుకుంది. స్వాతంత్ర్యసమర యోధుల కుటుంబాలలోని వారసులకు ఇచ్చే రిజర్వేషన్‌లో అక్రమాలు జరిగాయని, హసీనా పార్టీ వారే లబ్ధిపొందారు అని బంగ్లా ప్రజలు పెద్దఎత్తున నిరసన తెలియచేశారు. అది ప్రళయ జ్వాలగా మారి, విధ్వంసంగా రూపాంతరం చెందింది. ప్రజలు ఓ కెరటంలా హసీనా నివాస భవనంలోకి ప్రవేశించి నానా యాగి చేశారు. వారి ధాటికి తట్టుకోలేక హసీనా దేశం విడిచి, భారత్ చేరుకున్నారు. చేరుకున్నారు అని అనడం కంటే బంగ్లా ప్రజల మాటలలో పారిపోయింది అనడం సబబేమో. ప్రస్తుత బంగ్లాదేశ్ పరిస్థితులు అన్ని భారత్ నిశితంగా గమనిస్తోంది. హసీనా భారత్‌కే రావడం అంటే తలదాచుకోవడానికే దేశంలో కూడా ఆమెకు ప్రవేశం కష్టం. భారత్ అందరిని, అన్ని దేశాలను సమంగా చూస్తుంది. శరణార్థులకు భారత్ స్వర్గధామం. తలదాచుకోవడానికి వచ్చిన ఎవరిని భారత్ తిరస్కరించదు. వారికి ఆశ్రయం కల్పిస్తుంది. అయితే బంగ్లాలో జరిగిన రాజకీయ అస్థిరతలో భారత్ హస్తం లేనే లేదు అనేది నగ్నసత్యం. బంగ్లాలో రాజకీయ కారణాలుంటే, పాక్‌లో కరవు ఏర్పడింది. డబ్బు సహాయం కోసం భారత్‌ను అది అడగలేదు. భారత్ అభివృద్ధి పథంలో వెళుతుంటే మనం కరవుబారిన పడ్డామని ఆ దేశనాయకులు భావిస్తున్నారు. భారత్ మాత్రం మానవతాదృక్పథంతో వ్యవహరిస్తుంది. ఎన్నో దేశాలు భారత్ నుంచి లబ్ధిపొందాయి. కరోనా సమయంలో భారత్ చేసిన సహాయమెవరూ మరువరు. భూటాన్ దేశానికి సొంత నిధులతో అక్కడ వైద్యశాలను కట్టించింది. విశ్వంలో ఎక్కడ అస్థిరత, సంక్షోభం ఏర్పడినా భారత్‌లో అటువంటి పరిస్థితి ఉండదు, రాదు. ఎందుకంటే భారత్‌లో మంచిపాలనా సామర్థ్యం కలిగిన నాయకులున్నారు. దేశ సంక్షేమం, పౌరుల భద్రత ముఖ్యమనే దిశలో భారత్ సాగుతుంది. అదే దేశానికి పెద్ద ఆస్తి. ●

# ప్రజావాక్కు



## పాడుబడ్డ 'బంగ్లా'తో జాగ్రత్త!

భారత్ పొరుగుదేశం, మిత్రదేశం అయినా బంగ్లాదేశ్‌లో తీవ్రఅస్థిరత్వంనెలకొంది. కొన్నినెలలుగా పౌరుల ఆందోళనలు కొనసాగి, ప్రభుత్వ నిర్వాకంతో తీవ్ర రూపం దాల్చి, చివరకు ఆ ప్రధాని షేక్‌హసీనా దేశం విడిచిపారిపోయేంతగా గాడితప్పాయి. ప్రభుత్వం అధ్యక్షుడి కోరిక మేరకు సైన్యంపరిస్థితిని అదుపులోకి తెచ్చుకొని, తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటు దిశగా వివిధ పక్షాలతో, విద్యార్థి నాయకులతో సంప్రదింపులుజరుపుతోంది. పొరుగుదేశం రాజకీయ పాలనా అస్థిరత్వంలో ఉండడం భారత్‌కుచేటు. మంచి స్నేహ సంబంధాల్ని కొనసాగించడానికి మనదేశం చాలా జాగ్రత్తగా అడుగులు వేయాల్సి ఉంది. ఎందుకంటే ఇప్పుడే గద్దెదిగిన షేక్ హసీనా ప్రభుత్వం మన దేశంతో మిత్రత్వం నెరిపింది. ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపడ్డాయి.

-డా.డి.వి.జి.శంకరరావు, విజయనగరం

## జీవో 117ను రద్దు చేయాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 117వల్ల పాఠశాలవిద్య అన్నివిధాల నష్టపోయింది. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో చేరే విద్యార్థులసంఖ్య తగ్గిపోయింది. అధిక పాఠశాలలు ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మారాయి. అనేక పాఠశాలలో విద్యార్థులు లేక మూతపడే స్థాయికి చేరుకొంటున్నాయి. ఈ జీవో నెంబర్ 117ను రద్దు చేయాలని దాదాపు అన్నిఉపాధ్యాయ సంఘాలు ముక్తకంఠంతో డిమాండ్‌చేస్తున్నాయి. ప్రస్తుత కూటమిప్రభుత్వ ప్రతినిధులు గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జీవో నెం బర్ 117ను రద్దుచేస్తామని, ఉపాధ్యాయుల పనిఒత్తిడి తగ్గిస్తామన్నారు. కొత్త ప్రభుత్వం వచ్చాక జీవో నెంబర్ 117ను రద్దు చేయకపోగా అదే జీఓతో టీచర్ల పని సర్దుబాటు చేయడానికి పూనుకోవడం సమంజసం కాదు.

-వాసిలి సురేష్, నెల్లూరుజిల్లా

## కాళ్లరిగేలా తిరిగినా ఫలితం శూన్యం

ప్రజాపాలనల దరఖాస్తుల డేటా ఎంట్రీలో చాలా వరకు లోపాలు దొర్లాయి. ప్రధానంగా డేటాఎంట్రీమండల ప్రజా పరిషత్‌లో ఎంపిడిఒఆఫీస్‌లో తప్పుల తడకలుగా ఎంట్రీని డిపిఒకు ఫిర్యాదు చేసిన క్లర్క్‌పై చర్యలు లేవు. దీంతో అర్హులైన బీద ప్రజలు అనేక మందికి ప్రభుత్వ పథకాలు, అందకుం డాపోయాయి. వాటికి పరిష్కారం చూపాలి.

-సింగు. లక్ష్మీనారాయణ, కొత్తపల్లి, కరీంనగర్‌జిల్లా

## వర్షపు నీటిని ఒడిసి పట్టాలి

మానవ అవసరాల కోసం నగరాలు, పట్టణాలు శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. దీంతో మానవ అవసరాలకు తగినంత నీరు లభించడం లేదు. దీంతో నీటి సమస్య కూడా తీవ్ర రూపం దాల్చుతోంది. దేశరాజధాని ఢిల్లీ, బెంగళూరు వంటి నగరాల్లో నీటి ఎద్దడి ఏర్పడింది. ఆ నగరాల్లో ప్రజల నీటి కష్టాలు వర్ణింపశక్యంకాదు. వాతావరణ మార్పుల వల్ల వర్షాలు పడకపోవడం, భూగర్భజలాలు ఇంకిపోవడం, నీటిని సంరక్షించుకునే ప్రయత్నాలు చేయకపోవడం, నీటిని వృధా చేయడం తదితర కారణాలవల్ల జల సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ఈ నేపథ్యంలో భూగర్భజలాల నిల్వ పెరిగేలా చర్యలు తీసుకోవాలని పర్యావరణవేత్తలు కోరుతున్నారు. చెరువులు, కుంటలలో నిల్వ చేసిన నీటిలో చాలాభాగం ఆవిరిరూపంలో వృధా అవుతుంది. నీటిని భూమిలోకి ఇంకేలా చేయాలి.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

## ప్లాస్టిక్ ఉత్పత్తులను నిషేధించాలి

పర్యావరణానికి ముప్పుగా పరిణమించిన ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్‌ల వినియోగం రోజురోజుకు పెరిగిపోతోంది. వీటి నియంత్రణపై రాష్ట్ర ప్రభుత్వంచేతులెత్తేసిందని చెప్పవచ్చును. ఎక్కడా నిబంధనల ప్రకారం వీటి వినియోగం జరగడం లేదు. ప్రభుత్వం చేసినచట్టం కాగితాలకే పరిమితమైపోయిందని కూడా చెప్పవచ్చును. అప్పుడప్పుడు చట్టాన్ని గుర్తు చేస్తూ మునిసిపల్ కార్పొరేషన్ అధికారులు నామ్కేవాస్తేగా తోపుడు బండ్లపై పూలు, పండ్లు, మిఠాయి, చిల్లర అంగళ్లులాంటి చిన్నచిన్న వ్యాపారులపై కేసులు నమోదు చేస్తూ ఉన్నారు. వీటిలో కూడా అధికారుల చేతివాటం స్పష్టంగా కనిపిస్తుంది. ఉత్పత్తి పరిశ్రమలపై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోలేకపోతున్నారు.

-ఎస్.జైనుల్లా ఆబెద్దీన్ బాషా, రాయచోటి

## సమస్యలు తీర్చండి

ఆధునిక సమాజంలో ఓపెన్ డిఫికేషన్ సిగ్గుచేటైన విషయం. పాఠశాలలకు టాయిలెట్స్ వాష్రూమ్స్ కట్టించి, మంచినీటి సౌకర్యం కల్పించి, ఆంగ్లమాధ్యమం ప్రవేశపెట్టింది గత ప్రభుత్వం. వీటి నిర్వహణ బాధ్యతను ఉపాధ్యాయి ఉపాధ్యాయులమీద ఉండేది. ఇప్పటి కూటమి ప్రభుత్వంలో ఉన్న విద్యాశాఖ మంత్రి ఫొటోలు తీసి అప్లోడ్ చేసే బాధ్యత నుంచి ఉపాధ్యాయి ఉపాధ్యాయులను తప్పించారు. ఉపాధ్యాయుల, విద్యార్థుల సమస్యలు తీర్చుతామన్నారు. ఈ సమస్యలన్నింటిని తీర్చాలి.

-వీరగంట భాస్కర్‌రావు, బొబ్బిలి

# బడి భద్రత, బాలలకు భరోసా సాధ్యమేనా?



మల్లాడి శ్రీనగేష్

బడి అంటే నిండా పిల్లలతోనిండి కళకళలాడుతూ సంబరంగా ఉంటుంది. చదువుతోబాటు స్నేహితుల మధ్య ఓ ఆహ్లాదకర వాతావరణంలోఆడుతూ పాడుతూ ప్రపంచాన్నే మరచిపోయి ప్రగతి బాటలో వడివడిగా అడుగులు వేస్తూ బంగారు భవిష్యత్తును అందుకోవడానికి గురువులసమక్షంలో గురుతర బాధ్యతతో అక్షరాల సమూహంలా ఒకరికొకరు సంతోషాల సంబరాలతో పాఠశాలలోమధురమైన బాల్యాన్ని గడపడం ఇప్పటి పెద్దలకు పిల్లలకు నిత్యం నెమరు వేసుకొనే నిజమైన స్వేచ్ఛా సామ్రాజ్యం. స్నేహితులంటే ప్రాణం, గురువులంటే భయం, భక్తి, తల్లిదండ్రులకన్నాతన తోటి స్నేహితులే మిక్కిలి ఎక్కువ అనుకొని తమ కష్టాలను, ఇష్టాలను పంచుకొని తమ వ్యక్తిత్వ వికాసానికి బాటలు వేసుకొనే ప్రాంగణం బడి. బడి భద్రంగా ఉంటేనే బాల్యం మరింత భరోసాగా ముందుకు సాగుతుంది. ఒకప్పటి పాఠశాలలు ఊరు చివరఉన్నా ఆ ఊరు ప్రజలంతా తమ బడిని గుడి కన్నా పదిలంగా కాపాడుకుంటూ ఒక సామాజిక బాధ్యత అనే కంచెతో ఎటువంటి స్వార్థచింతన లేకుండా కాపాడుకొనేవారు. అప్పట్లో ప్రభుత్వ యాజమాన్య పాఠశాలలే ప్రధానం. అందరినీ అక్షరాస్యతతో తీర్చిదిద్దే ఒకే ఒక్క సామాజిక చైతన్య కేంద్రం బడి. అందుకే బడి అంటే భావి భారత నిర్మాణానికి పునాది అని, భావి పౌరులను తీర్చిదిద్దే ఒక దివ్యమైన కేంద్రమని అందరూ భావించి సేవించేవారు. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వ యాజమాన్య పాఠశాలలతో ప్రైవేట్ యాజమాన్య పాఠశాలలు మనుగడలోకి వచ్చాయి. అయితే ఈ మార్పు విలువలతో కూడిన చదువుకన్నా ఉపాధిసాధించే కేంద్రాలుగా వాణిజ్యధోరణిలో వ్యాప్తి చెందుతున్నాయి. ఈ పరిణామ క్రమంలో ప్రభుత్వ యాజమాన్య పాఠశాలలు విద్య, విలువలు, జీవన నైపుణ్యాలు, సాంప్రదాయాల వంటి అదనపు సిలబస్‌తో పాఠ్యాంశాలనురూపొందించి నిర్వహిస్తున్నప్పటికీ బయట ఉన్న ప్రపంచం, పోటీ, వాణిజ్యం, మార్కెట్, డిమాండ్, విలువల కన్నా విలువైన ఉద్యోగం లేదా ఉపాధి వైపుపరుగెత్తడం వాస్తవానికి అందరికీ తల్లిదండ్రులకు, పాఠశాల యాజమాన్యాలకు ఓపెద్ద పరీక్ష. ఈ క్రమంలో ఎన్నో తప్పిదాలు జరుగుతున్నాయి. పిల్లల రక్షణ, భద్రత, విలువల పట్ల అవగాహన, జీవన నైపుణ్యాల సాధన, అభిప్రాయ వ్యక్తీకరణ, భాగస్వామ్యం తనకు తాను తన భవిష్యత్తు నిర్ధారించుకునే వెసులుబాటు ఇవన్నీ కొరవడ్డాయి. పోటీ ప్రపంచానికి సంసిద్ధత తప్పితే విద్యార్థి ఇష్టాలకు, తాను ఎంచుకొన్నమార్గానికి, చదవదలచిన కోర్సు వంటి విషయాలు కనుమరుగైపోతున్నాయి. ఈ నేపథ్యంలో పాఠశాలభద్రత అనే విషయం అంత ముఖ్యమైన అంశంగా చాలా మంది భావించినప్పటికీ బాలల భవిష్యత్తరాల పౌరులుగా మలచబడేది పాఠశాలలోనే కనుక ప్రతి బడిభద్రతా అంశాలతో ముడిపడి ఉండాలి. అంతేకాదు పాఠశాల భద్రత పట్ల విజ్ఞానమే కాదు నైపుణ్యాలను కూడా ఆకళింపచేసుకొనేలా విద్యార్థులను, పాఠశాల యాజమాన్యాలను తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనా, ప్రభుత్వ పాఠశాల యాజమాన్యాలపైనా ఆధారపడి ఉంది. భద్రత లేదా జీవన నైపుణ్యాల నేర్పరితనాన్ని చిన్నప్రాయం నుండి అనగా కనీసం 3వ తరగతి నుండి ప్రారంభం కావాలి. ఎందుకనగా మునుపటి పరిస్థితులను పోల్చుకుంటే పాఠ



శాల భద్రత ప్రస్తుత కాలంలో చాలా ప్రధానంగా చూడాలి. ఎందుకంటే పిల్లలు బడిలో, బడి బయట ఎదుర్కొంటున్న సమస్యలు, వాటిని ఎలా ఎదుర్కోవాలి, రక్షణ సంబంధం అంశమైతే ఎవరిని సంప్రదించాలి అనే విషయాలు, వాటి సమాచారం చాలా ముఖ్యం. అయితే పాఠశాల భద్రతను హోమ్ టు స్కూల్, స్కూల్ టు హోమ్ అనే దృక్కోణంలో భద్రతను పరిశీలించాలి. పిల్లలు ఇంటి నుండి బయల్దేరినప్పటి నుండి బడికి చేరేవరకు, తిరిగి ఇంటికి చేరేవరకు భద్రతను పర్యవేక్షించడం అందరి బాధ్యతగా అనగా పాఠశాల యాజమాన్యం, విద్యాశాఖ, పోలీసు, ఆరోగ్యశాఖ, స్త్రీశిశు సంక్షేమ శాఖ, రవాణాశాఖ, ఆర్.టి.ఓ వంటి పలు శాఖలు కలసికట్టుగా పిల్లల భద్రత, రక్షణ విషయాల్లో పటిష్టమైన ప్రణాళికల ద్వారా పగడ్బందీ ఏర్పాటుచేయడం తప్పనిసరి. కేంద్ర ప్రభుత్వ జాతీయ విపత్తుల నిర్వహణ యాజమాన్య సంస్థ2016లో విడుదలచేసిన మార్గదర్శకాల ప్రకారం పాఠశాల, విద్యార్థుల భద్రత అనేది ఇంటి నుండి బడికి, బడి నుండి ఇంటికి అనే దృక్కోణంలో చూడాలి అని తదనుగుణమైన సూచనలు చేశారు. దీనిని కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వాలు తగిన ప్రణాళికలు సిద్ధం చేసి అమలుకు తగిన యంత్రాంగాలను ఏర్పరచడం తదనుగుణమైన ఉత్తర్వులను జారీ చేసింది. దీనికి ప్రధాన కారణాలు అనేకం. గతంలో జరిగిన ప్రమాదాలు, పెద్ద సంఖ్యలో పిల్లలు ప్రాణాలు కోల్పోవడం వంటి పరిస్థితులు. 2001లో గుజరాత్ భూకంపంవల్ల కుచ్ జిల్లాలో 400 మంది పిల్లలు రిపబ్లిక్ డే ర్యాలీ సందర్భంగా ప్రాణాలు కోల్పోవడం, 2004లో కుంభకోణంలో జరిగిన అగ్ని ప్రమాద ఘటన ద్వారా 84 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. 2017లో ఉత్తరాదిలో వచ్చిన వరదలవలన 18వేల పాఠశాలలు ముప్పునకు గురయ్యాయి. 2017లో ర్యాన్ ఇంటర్నేషనల్ పాఠశాలలో ఒక విద్యార్థి మర్డర్‌కారణంగా మరణించడం వంటి విపత్కర పరిస్థితులు పాఠశాల భద్రత చాలా ప్రధానమైనదిగా పరిగణించడమే కాక తగిన ప్రణాళికలను చేయడమే కాక ఆయా రాష్ట్రాలు వివిధ భద్రతా కార్యక్రమాల పట్ల నిమగ్నమయ్యారు. పాఠశాల ప్రధాన లక్ష్యం ప్రాణనష్టం లేకుండా చూడడం, పిల్లల పాఠశాల దినాలు నష్టపోకుండా జాగ్రత్తలు తీసుకోవడం తద్వారా పాఠశాలలు విపత్తులు అనగావరదలు వంటి పరిస్థితుల్లో కూడా పిల్లల చదువుకు ఆటంకం, వివిధ విపత్తులవల్ల భయభ్రాంతులై మానసిక ఆందోళనలకు గురయ్యే పిల్లలకు కౌన్సిలింగ్ ద్వారా మానసికస్థైర్యాన్ని అందించడమే కాకుండా వారి ఆరోగ్యం వంటి విషయాలపై పాఠశాలలు, స్థానిక సంస్థలు, సమాజం కలిసికట్టుగా కృషి చేయాల్సిన అవశ్యకతను కూడా కేంద్రవిపత్తుల నిర్వహణ, యాజమాన్య సంస్థ వక్కాణించింది. విపత్తులలో పిల్లల ప్రాధాన్యతతో నష్టాన్ని తగ్గించేందుకు 'చైల్డ్ సెంట్రిక్ డిసాస్టర్ రిస్క్ రిడక్షన్' పేరిట ఒక ప్రత్యేక విభాగాన్ని కూడా ఏర్పరచి దేశవ్యాప్తంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులకు, కీలకస్వచ్ఛంద సంస్థల కార్యకర్తలకు పాఠశాల భద్రతలో తీసుకోవాల్సిన కీలక అంశాలతోపాటు విపత్తులు సంభవించకముందు, సంభవించినప్పుడు బాలలను ఎలా రక్షించాలి అనే అంశాలతోపాటు బాలలులేదా సమాజం విపత్తులను ఎదుర్కొనే సామర్థ్యాలను సంసిద్ధతను ప్రత్యేకంగా పొందుపరిచింది. ప్రస్తుతం పిల్లలు సాధారణంగా పాఠశాలలో మౌలిక సదుపాయాల కొరత వలన ఎదుర్కొంటున్న సమస్యలను పరిగణనలోకి తీసుకొని నివారణోపాయాలు తీసుకోవాల్సిన చర్యలను శిక్షణల ద్వారా ఆయా శాఖాధికారులకు సమాచారాన్ని తగిన నైపుణ్యాలను జాతీయ విపత్తునిర్వహణ యాజమాన్యసంస్థ, బాల్‌రక్షా భారత్‌గా పిలవబడే సేవ్ ది చిల్డ్రన్ స్వచ్ఛంద సంస్థ సంయుక్తంగా వివిధ శాఖాధికారులను చేపట్టాల్సిన కార్యక్రమాల పట్ల సమాయత్తపరుస్తున్నారు. శిధిలావస్థలో ఉన్న భవనాలను పునరుద్ధరించేలా ప్రణాళికలు, నిధులు ఏర్పాటు, పిల్లలకు సురక్షిత తాగునీరు సరఫరా, పారిశుధ్య నిర్వహణలో భాగంగా బాలికలకు ప్రత్యేకంగా మరుగుదొడ్ల ఏర్పాటు, ఆటలకు అనుకూలంగా క్రీడా రంగాన్ని ప్రోత్సహించడం, పిల్లలకు రక్షణ కవచంగా ప్రహరీ గోడ ద్వారా ఒక ప్రత్యేక వాతావరణాన్ని కల్పించాలి. పాఠశాల భద్రత ప్రభుత్వానిదేకాదు అందరూ కలిసికట్టుగా కృషి చేసినప్పుడే బాలలకు భద్రత, భరోసా ఏర్పడుతుంది. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# కొనసాగుతున్న 'కోటా' మంటలు



## మొత్తం 440 మంది మృతి...వేలాది ఇళ్లు ధ్వంసం

## హిందూ వాణిజ్యసంస్థలు, దేవాలయాలపై దాడులు

## ప్రభుత్వ మార్పిడి తరుణంలో పెచ్చుమీరిన ఆందోళనలు

**ఢాకా, ఆగస్టు 7:** బంగ్లాదేశ్‌లో నెలకొన్న రిజర్వేషన్ కోటా మంటలు ఇప్పటికీ చల్లారలేదు. కోటా రిజర్వేషన్లను ఐదుశాతానికి కుదించినా ప్రధాని షేక్ హసీనా రాజీనామాచేయాలని, ఆప్రభుత్వాన్ని రద్దుచేయాలన్న ఏకైక డిమాండ్‌తో సాగిన ఈనిరసనలు పలు ప్రభుత్వ ఆస్తులను ధ్వంసంచేసాయి. బంగ్లా ప్రధాని నివాసాన్ని సైతం ఛిద్రంచేసాయి. అలాగే పలు హిందువుల ఆస్తులు, హిందుప్రముఖులు, దేవాలయాలపైనా దాడులు జరిగాయి. అవామీ లీగ్‌ప్రభుత్వానికి మద్దతున్న నాయకులను కూడా అదుపులోకి తీసుకుంటున్నారు. అలాగే మరి కొందరు అప్పటికే దేశాన్ని వీడి వెళ్లిపోగా హసీనా ప్రభుత్వంలో మంత్రులుగా పనిచేసిన వారిని దేశం వీడకుండా వారిని ఎయిర్‌పోర్టులోనే అదుపులోకి తీసుకుంటున్నారు. సముద్ర మార్గంలో వెళ్లాలని భావించినా ఎక్కడికీ పోనీయ కుండా గట్టిభద్రత ఏర్పాటుచేసారు. హిందూ మైనార్టీ వర్గాలే లక్ష్యంగా ఆందోళనకారులు రెచ్చిపోతున్నట్లు అక్కడ పరిస్థితులు వెల్లడి అవుతునానయి. అయితే కొన్ని ప్రాంతాల్లో హిందువులకు మద్దతుగా ప్రజలు బయటకి వచ్చారు. అలాగే దేవాలయాలను కూడా ముస్లింలు, హిందువులు కలిసి సమిష్టిగా భద్రత కల్పిస్తున్నట్లు తెలియవచ్చింది. బంగ్లాదేశ్‌లోని 17 కోట్ల జనాభాలో ఎనిమిదిశాతం వరకూ హిందువులున్నారు. ఎక్కువ మంది షేక్ హసీనా ఆవామి లీగ్‌నే బలపరుస్తూ వచ్చారు. అందువల్లనే హసీనా భారత్‌లో పటిష్టమైన బంధం ఏర్పాటుచేసుకున్నారు. ప్రభుత్వం కూలిపోయి కొత్త పాలన యాత్రంగా ఛార్జితీసుకున్న తరుణంలో అల్లరిమూకలు మళ్లీ రెచ్చిపోయాయి. పోలీస్ స్టేషన్లు, జైళ్లు, అవామీ లీగ్ నాయకుల ఇళ్లు, హిందూ వ్యవస్థలనే టార్గెట్‌చేసుకుంటున్నారు. మాజీ ప్రధాని ఖలీదా జియా కుమారుడు బిఎన్‌పి నాయకుడు తారిక్ రహమాన్ ఇప్పటికే అల్లర్లకు కారణం కావద్దంటూ నిరసనకారులను శాంతిపచేసే ప్రయత్నాలుచేస్తున్నారు. కులం మతం ప్రాతిపదికన కాకుండా రాజకీయ రహితంగా బంగ్లాదేశీయులందరినీ రక్షించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

ఎవ్వరిపైనా ప్రతీకారం ఉండకూడదని, ముస్లింలు, హిందూలు, క్రైస్తవులు, బౌద్ధులు, నాస్తికులు, ఆస్తికులు ఎవ్వరైనా సరే అందరినీ సమాన ప్రాతిపదికన పరిగణించాలని అందువల్లనే మనం ఈరోజు సర్వమత సమానత్వంతో కొనసాగుతున్నట్లు తెలిపారు. సుమారు 300కు పైగా హిందూమతస్తులకు చెందిన వ్యాపార సంస్థలు, ఇళ్లు టార్గెట్‌గా దాడులు జరిగాయి. 15 నుంచి 20 వరకూ హిందూ దేవాలయాలను ధ్వంసంచేసారని, 40మందికిపైగా తీవ్రగాయాల పాలయినట్లు హెచ్‌బిసియూనిటీ మండలి రాణాదాస్‌గుప్త అన్నారు. పలువురు జర్నలిస్టులు, కళాకారులను కూడా లక్ష్యంగాచేసుకుని దాడులుచేసినట్లు తెలిపారు. 25 మంది జర్నలిస్టులను తీవ్రంగా గాయపరిచారని అన్నారు. వారిలో ఎక్కువమంది ముస్లింలే కావడం గమనార్హం.బంగ్లా గాయకుడు రాహుల్ ఆనంద పూర్వీకుల ఇంటిని దగ్ధంచేసారు. ఆతని సంగీతపరికరాలు, ఫర్నిచర్ మొత్తం కాలి బూడి అయ్యాయి. కుటుంబసభ్యులు ఎలాగో తప్పించుకుని బయటపడ్డారు. 19 వేలమందివరకూ భారతీయులు ప్రస్తుతం ఉన్నారని, వారిలో తొమ్మిదివేలమంది విద్యార్థులేనని తేలింది. వారందరినీ సరిహద్దులద్వారా భారత్‌లోకి పంపించే ఏర్పాట్లుచేసారు. ఎయిర్ ఇండియా ఛార్టర్డ్ విమానం కూడా ఇందుకోసం సర్వీసులు నడిపింది.

ఇదిలా ఉంటే సైన్యంలో మేజర్ జనరల్‌గా ఉన్న జియావుల్ అహసాన్‌పై వేటువేసారు. లెఫ్టినెంట్ జనరల్ మహ్మద్ సైఫుల్ అలాంను విదేశాంగమంత్రిత్వశాఖకు కేటాయించారు. కొందరు లెఫ్టినెంట్ జనరళ్లను వారిస్థానాలనుంచి తప్పించారు. భారత్‌కువెళ్లేందుకు ప్రయత్నించిన ఐటి మంత్రి జునైద్ అహ్మద్ పలక్‌ను విదేశాంగ శాఖమాజీ మంత్రి హసన్ మహమూద్‌ను అధికారులు ఢాకా విమానాశ్రయంలో అదుపులోకి తీసుకున్నారు. సముద్రమార్గంగుండా భారత్‌కు వెళ్లాలని తౌలుత మహమూద్ విఫల యత్నం చేసారు. హసీనా కంటే ముందే పలువురునేతలు వీడివెళ్లిపోయారు. హసీనాను ఆమె సోదరిని అరెస్టుచేసి బంగ్లాకు అప్పగించాలని బంగ్లాదేశ్ సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ అద్యక్షుడు మహబూబ్ ఉద్దీన్ ఖోఖోన్ భారత్‌కు విజ్ఞప్తి చేయడం గమనార్హం. కాగామూడు వారాల ఆందోళనల్లో 440మందికిపైగా చనిపోతే సోమవారం ఒక్కరోజే 109 మంది మృతిచెందారు. సరిహద్దులవద్దభారత్ గట్టినిఘా ఏర్పాటు చేసింది. విమానసర్వీసులన్నీ రద్దయ్యాయి. ఢాకావైపు వెళ్లే రైళ్లన్నింటినీ భారతీయ రైల్వే రద్దుచేసింది.



# గంగా నదికి భారీ వరదలు

## గంటకు నాలుగు సెంటీమీటర్లు పెరుగుతున్న నీటిమట్టం

**వారణాసి, ఆగస్టు 7:** గంగానదిలో ఉప్పొంగిన వరదలకు నీటిమట్టాలు పెరుగుతున్నాయి. అకాల వర్షాలతో కొండప్రాంతాలనుంచి భారీగా వర్షాలు రావడంతో గంగానదికి వరదలు ఉప్పొంగాయి. కేంద్ర జలవనరుల సంఘం అంచనాల మేరకు గంటకు నాలుగు సెంటీమీటర్ల చొప్పున వరదలు పెరుగుతున్నట్లు తేలింది. గంగానదీ తీరంలోని ప్రముఖ ఘాట్‌లలో కూడా వరద జలాలు భారీ ఎత్తున ఉప్పొంగడంతో గంగాఆర్తికి ఆటంకాలు ఏర్పడ్డాయి. చిన్న చిన్న పడవలన్నింటినీ నదిలో తిరగకుండా ఆంక్షలు విధించారు. మాఝి కులానికి చెందిన ప్రజానీకం ఈ నదీ తీరంలో ఎక్కువ నివసిస్తుంటారు. వీరందరినీ సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ప్రయాగ రాజ్‌లోని ఘాట్‌లలోనికి కూడా గంగా వరద నీటిప్రవాహం పెరిగిపోవడంతో ఆప్రాంత వాసులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. గంగా, యమున వరదలతో యుపిలోని నదీ తీరప్రాంత వాసులు అల్లాడిపోయారు. అంతేకాకుండా నదిలోకి ఎక్కువగా ప్లాస్టిక్ ఉత్పత్తులు పడేస్తుండటంతో వాతావరణ కాలుష్యానికి కూడా ఎక్కువ కారణం అవుతునన్నదని చెపుతున్నారు. ముందు నదీతీరంలో పారవేస్తున్న ప్లాస్టిక్ ఉత్పత్తులను నివారిస్తే గంగా కాలుష్యం కొంత మేర నివారించవచ్చని అంచనా. ప్రస్తుతం యుపిలో కురుస్తున్న భారీ వర్షాలతో గంగా, యమునా నదులకు వరదలు వెల్లువెత్తినట్లు సమాచారం. ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం వారణాసి కావడంలో అధికారులు యుద్ధప్రాతిపదికన అక్కడ సహాయ కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారు. వరద ఉధృతి తగ్గేంతవరకూ మత్స్యకారులను చేపల వేటకు వెళ్లవద్దని అధికార యంత్రాంగం ఉత్తర్వులు జారీచేసింది.



# వయనాడ్ ఉపద్రవాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించాలి

## - రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 7:** కేరళలోని వాయనాడు జిల్లాలో వరదలతో కొండచరియలు విరిగిపడిన ఘటనను జాతీయ విపత్తుగా ప్రకటించాలని లోక్‌సభప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ కేంద్రాన్ని కోరారు. రాహుల్ బుధవారం లోక్‌సభలో జీరో అవర్‌లో మాట్లాడుతూ కొండ చరియలు విరిగిపడినప్రాంతాలను సందర్శించానని ఈ ఉత్పాతం జరిగిన ప్రదేశంలో కీలకమైన రహదారులన్నీ దెబ్బతిన్నాయని అన్నారు. ఈఘటనలో 200 మందికిపైగా మృతిచెందగా వందలమంది ఆచూకీ ఇప్పటికీ గల్లంతయిందని ఆయన అన్నారు. మృతులసంఖ్య రోజురోజుకూ పెరుగుతోందని, బాధితుల్లో కుటుంబ సభ్యులందరినీ కోల్పోయి ఒంటరిగా మిగిలినవారుసైతం ఉన్నారన్నారు. ఇటువంటి సందర్భాల్లో కేంద్రం బాధిత కుటుంబాలకు అండగా నిలవాలి. ఈ విపత్తును జాతీయ విపత్తుగా ప్రకటించాలని వారికి ఇచ్చే పరిహారంపెంచి సమగ్ర పునరావాసం కల్పించాలనికోరారు. సంక్షోభ సమయంలో బాధితులకు సాయం చేసిన వారికి రాహుల్ కృతజ్ఞతలు తెలిపారు. సహాయక చర్యల్లో సహకరించిన కేంద్రబలగాలు సైనికులతోపాటు కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రప్రభుత్వాలను ఆయన ప్రశంసించారు.

## బంగ్లా మాజీ ప్రధాని హసీనా తండ్రి బయోపిక్‌లో నటించిన

# యువ నటుడి దారుణ హత్య!



**ఢాకా, ఆగస్టు 7:** రిజర్వేషన్లకు వ్యతిరేకంగా బంగ్లాదేశ్‌లో నెలకొన్న అల్లకల్లోల పరిస్థితుల కారణంగా షేక్ హసీనా ప్రధాని పీఠం నుంచి దిగిపోయి, దేశాన్ని వీడాల్సి వచ్చింది. ఆమె రాజీనామా చేయగానే అవామీలీగ్ మద్దతుదారులను లక్ష్యం చేసుకుని అల్లరిమూకలు హింసాకాండకు పాల్పడ్డాయి. ఈ క్రమంలోనే ఓ యువ నటుడు, దర్శకుడైన అతడి తండ్రిని నిరసనకారులు అతికిరాతకంగా చంపేశారు. కాగా ఈ నటుడు గతంలో హసీనా తండ్రి షేక్ ముజిబుర్ రెహమాన్ బయోపిక్‌లో నటించడం గమనార్హం. బంగబంధు షేక్ ముజిబుర్ రెహమాన్ జీవితం, కెరీర్ తొలినాళ్లలో జరిగిన సంఘటనల ఆధారంగా బంగ్లాదేశ్‌కు చెందిన దర్శకనిర్మాత సలీమ్‌ఖాన్ 2021లో ఓ సినిమాను తెరకెక్కించారు. తుంగిపరార్ మియా భాయ్ పేరుతో నిర్మించిన ఈ సినిమాలో సలీమ్ కుమారుడు, నటుడు శాంతోఖాన్ హసీనా తండ్రి రెహమాన్ యుక్తవయసు పాత్రను పోషించాడు.

ఈ సినిమాతో శాంతోఖాన్ కెరీర్ మలుపు తిరిగింది. చిత్రానికి కూడా ప్రేక్షకుల నుంచి విశేష ఆదరణ పెరిగింది. అయితే హసీనా ప్రధాని పదవికి రాజీనామా చేశారన్న వార్త బయటకు రాగానే శాంతో, సలీమ్‌ను ఆందోళనకారులు లక్ష్యంగా చేసుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న తండ్రికుమారులు చాంద్‌పుర్‌లోని తమ స్వగ్రామానికి పారియేందుకు ప్రయత్నించారు. మార్గమధ్యంలో ఆందోళనకారులు వీరిని అడ్డుకున్నారు. ఆత్మరక్షణ కోసం వీరు కాల్పులు జరిపేందుకు ప్రయత్నించారు. కానీ అప్పటికే నిరసనకారులు వీరిని చుట్టుముట్టి కర్రలతో కొట్టి చంపినట్లు స్థానిక పోలీసులు ధృవీకరించారు. ఈ తండ్రీకొడుకులకు భారత సినీరంగంతోనూ అనుబంధంఉంది. పశ్చిమబెంగాల్‌లోని టాలీవుడ్‌లో సలీమ్‌ఖాన్ పలు సినిమాలను నిర్మించారు. శాంతోకూడా కొన్ని బెంగాలీ చిత్రాల్లో నటించి భారత ప్రేక్షకులకు చేరువయ్యారు. వీరి మృతి గురించి తెలియగానే పలువురు బెంగాలీ సినీ ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సలీమ్‌ఖాన్ స్థానికంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం నిర్వహించేవారు.

హసీనా, ఆమె పార్టీతో ఆయనకు సన్నిహిత సంబంధాలున్నాయి. ఢాకాలోని ప్రముఖ బంగ్లాదేశీ జానపద గాయకుడు రాహుల్ ఆనందో నివాసానికి ఆందోళనకారులు నిప్పు పెట్టారు. నిరసనకారులు దాడి చేయగానే రాహుల్ కుటుంబం అక్కడి నుంచి పారిపోవడంతో వారు ప్రాణాలతో బయటపడ్డారు. ప్రస్తుతం వారు రహస్య ప్రాంతంలో తలదాచుకున్నట్లు తెలుస్తోంది.



# రెజ్లర్ ఫొగట్‌పై అనర్హత వేటు..

## పార్లమెంటులో విపక్షాలు చర్చకు డిమాండ్

**న్యూఢిల్లీ, ఆగస్టు 7:** ప్యారిస్ ఒలింపిక్స్‌లో రెజ్లింగ్ ఫైనల్‌కు చేరిన వినేశ్ ఫొగట్ పతకం ఆశలుగల్లంతయ్యాయి. అధిక బరువు కారణంగా ఆమెపై అనర్హత వేటు పడింది. నంబర్‌వన్ రెజ్లర్ సుసాకిపై విజయం సాధించి ఫైనల్‌కు చేరిన ఫొగట్‌పై అనర్హత వేటు పడటంతో భారత రాజకీయాల్లో కూడా దుమారం రేగింది. వినేశ్ అనర్హతపై లోక్‌సభలో కేంద్రంప్రకటనచేసింది. విపక్ష ఇండియా కూటమి పార్టీల ఎంపిలు చర్చ జరపాలని పట్టుబట్టాయి. కేంద్ర క్రీడల మంత్రి మన్సుక్ మాండవీయమాట్లాడుతూ వంద గ్రాముల అదనపు బరువు కారణంగా వినేశ్ అనర్హతకు గురైనట్లు తెలిపారు. ఈ వ్యవహారంపై యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్ వద్ద భారత ఒలింపిక్‌సంఘం తీవ్రనిరసన వ్యక్తంచేసిందని తెలిపారు. వినేశ్ ఫొగట్ బరువు 50 కిలోల 100 గ్రాములు ఉన్నట్లు గుర్తించారు. దీనితో రెజ్లర్ అనర్హతకు గురయ్యారు. ఈ వ్యవహారంపై అంతర్జాతీయ సంఘం వద్ద భారత ఐఒఏ తీవ్ర నిరసన వ్యక్తంచేసింది.

ఐఒఏ అధ్యక్షురాలు పిటి ఉష ప్రస్తుతం పారిస్‌లోనే ఉన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ కూడా అంతర్జాతీయ ఒలిం పిక్ అసోసియేషన్ చీఫ్‌తో మాట్లాడారు. అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు వినేశ్‌ఫొగట్ సన్నద్ధత కోసం కేంద్రం అన్ని విధాలుగా సాయం అందించిందని మాండవీయ అన్నారు. అనర్హత వేటు వెనుక కుట్ర ఉందని ఫొగట్ తండ్రి ప్రకటించారు. పప్పుయాదవ్, చంద్రశేఖర్, అసదుద్దీన్ ఒవైసీ, హరేంద్ర మాలిక్‌లు లోక్‌సభలో కేంద్రాన్ని ప్రశ్నించారు. వినేష్‌ను కావాలని టార్గెట్‌చేసారని ఎంపిలు ఆరోపించారు. ఈ మొత్తం వ్యవహారం ప్రభుత్వం తీవ్రంగా పరిగణించాలని ఆప్‌ఎంపి సంజయ్ సింగ్ కోరారు. సమాజ్‌వాదినేత అఖిలేష్‌యాదవ్ ఈమొత్తం ఉదంతంపై విచారణజరిపించాలని పట్టుబట్టారు. సాంకేతిక కారణాలను లోతుగా అధ్యయనంచేసి నిర్ధారించాలని కోరారు. ఆమె కోసం ప్రభుత్వం 70.45 లక్షలు ఖర్చుచేసిందని మంత్రి వివరించారు. టోక్యో స్వర్ణపతక విజేత సుసాకిని ఓడించి రికార్డు సాధించిందన్నారు.

**ప్రధాని మోడీ ఓదార్పు**

వినేష్ ఫొగట్‌పై అనర్హత వేటు వేయడంపై భారత ప్రధాని నరేంద్రమోడీ స్పందించారు. వినేశ్ నువ్వుఛాంపియన్లకే ఛాంపియన్. నీవు భారత్‌కే గర్వకారణం. ప్రతిభారతీయుడికి నీవు స్ఫూర్తిదాయకం. ఈరోజు నీకు తగిలిన ఎదురుదెబ్బ బాగాబాధిస్తుంది. నిన్ను ఓదార్చేందుకు నావద్ద మాటలు కూడా లేవని ఈ బాధనుంచి సత్వరమే బయటకు రాగలవని ఆకాక్షిస్తున్నట్లు ఆయన ట్వీట్‌చేసారు. సవాళ్లను ఎదిరించడం నీకు బాగా తెలుసని అన్నారు. అలాగే అంతర్జాతీయ ఒలింపిక్‌సంఘం ప్రతినిధులతో కూడా మాట్లాడిన మోడీ ప్యారిస్‌లోనే ఉన్న భారత ఒలింపిక్‌సంఘం చీఫ్ పిటిఉషతో మాట్లాడి అవసరమైన చర్యలుతీసుకోవాలని సూచించారు.

# ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్‌కు కేజ్రీవాల్ లేఖ

## పంద్రాగస్టు వేడుకలకు ఆప్ మంత్రి అతిషి జెండావందనం



**న్యూఢిల్లీ, ఆగస్టు 7:** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15 వేడుకల్లో జెండా వందన కార్యనరకమం నిర్వహించేందుకు మంత్రి అతిషికి అనుమతి ఇవ్వాలని ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనాకు సిఎం అరవింద్‌కేజ్రీవాల్ లేఖరాసారు. ఈమేరకు ఆమ్ ఆద్మీపార్టీ ప్రకటన కూడా విడుదలచేసింది. ప్రతి ఏడాది ఆగస్టు 15న ఛత్రసాల్‌స్టేడియం వేదికగా కేజ్రీవాల్ ప్రభుత్వం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నది. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులోను, మనీలాండరింగ్ జరిగిందన్న కేసులు ఎదుర్కొనడంతో ఈ ఏడాది మార్చినెలలో ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు అరెస్టుచేసారు. అప్పటినుంచి ఆయన తీహార్‌జైలులోనే ఉన్నారు. సార్వత్రిక ఎన్నికలవేళ తాను ఎన్నికల ప్రచారం నిర్వహించుకోవాలని సుప్రీంకోర్టులో ఆయన పిటిషన్ దాఖలుచేసారు. దీనితో ఆయనకు షరతులతో కూడిన బెయిల్ మంజూరుచేసింది. ఎన్నికల ప్రచారం పూర్తికాగానే సిఎం కేజ్రీవాల్ మళ్లీ జైలులోకి వెళ్లిపోయారు. అప్పటినుంచి ఆయన తీహార్‌జైలులోనే ఉన్నారు. ఇదే కేసులో ఇటీవలే స్థానిక కోర్టు కేజ్రీవాల్‌కు బెయిల్ మంజూరుచేసింది.

దాంతో ఆయన విడుదలవుతారని అంతా భావించారు. కానీ ఇదే కేసులో ఆయన్ని సిబిఐ సైతం అరెస్టుచేసింది. దీనితో బెయిల్ వచ్చినా బయటకు రాలేని పరిస్థితిలో అరవింద్ కేజ్రీవాల్ జైలులోనే ఉండిపోయారు. బెయిల్‌కోసం ఆయన ప్రస్తుతం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. కానీ ఆయనకు బెయిల్ రానిపరిస్థితి నెలకొంది. ఈ పరిస్థితుల్లో ఆగస్టు 15 జెండా వందన కార్యక్రమంలో ఢిల్లీ ఆప్ ప్రభుత్వం నిర్వహించాల్సి ఉంటుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి ఏటా హాజరవుతున్నారు. ఈఏడు ఆ పరిస్థితి లేదు. ఇక ఢిల్లీ డిప్యూటి సిఎం మనీశ్ సిసోడియా కూడా తీహార్ జైలులోనే ఉన్నారు. ఆయన కూడా ఇదే కేసులో అరెస్టు అయ్యారు. ఈపరిస్థితుల్లో మరో వారం రోజుల్లో జెండా పండుగవేడుకల్లో ఎవరూ పాల్గొంటారంటూ ఓ చర్చ సైతం మొదలయింది.

ఆ క్రమంలో మంత్రి అతిషి పేరును పార్టీలోని నేతలు తెరపైకి తీసుకువచ్చినట్లు సమాచారం. అదీకాక ప్రభుత్వ పరంగా ఏమైనా నిర్ణయాలు వెల్లడించాల్సి ఉన్నా మోడీ ప్రభుత్వంపై నిప్పులు చెరగాలన్నా అతిషి ముందుంటారనే అంశం అందరికీ తెలిసిందే. దీనితో త్రివర్ణ పతాకం ఎగరవేసే బాధ్యతలు ఆమెకు అప్పగించాలని ఆమ్ ఆద్మీపార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. ఢిల్లీ ఎల్జీ నిర్ణయంపైనే ఆమ్ ఆద్మీపార్టీ ఎదురుచూస్తోంది.



# అడుగేస్తే కరెంటు!

## విద్యుదుత్పత్తి చేసే బూట్లు

**ఇండోర్, ఆగస్టు 7:** సైనిక దళాల కోసం ఇండోర్ ఐఐటి పరిశోధకులు వినూత్న బూట్లను డిజైన్ చేశారు. ఇవి నడక నుంచి విద్యుత్‌ను ఉత్పత్తి చేయగలవు. అంతేకాదు వీటిని ధరించినవారి ప్రస్తుత ప్రదేశాన్ని ఉన్నతాధికారులకు తెలియజేయగలవు. ఇప్పటికే 10 జతల బూట్లను రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థకు సరఫరా చేసినట్లు ఐఐటి అధికారులు తెలిపారు. వీటివల్ల సైనికుల భద్రత, సమర్థత, వారి మధ్య సమన్వయం మరింత మెరుగవుతాయని వివరించారు. ఈ బూట్లలో ట్రిబో-ఎలక్ట్రిక్ నానోజనరేటర్ పరిజ్ఞానాన్ని ఉపయోగించారు. ఫలితంగా వీటిని ధరించిన సైనికుడు వేసే ప్రతి అడుగుకీ విద్యుదుత్పత్తి జరుగుతుంది. ఈ కరెంటును బూట్లలోని ఒక సాధనం నిల్వ చేస్తుంది. చిన్నపాటి ఉపకరణాల నిర్వహణకు ఈ విద్యుత్‌ను వాడవచ్చు.

# అమెరికా జాతీయ పక్షిగా 'బాల్డ్ ఈగిల్'

**వాషింగ్టన్,ఆగస్టు 7:** రెండుశతాబ్దాల తర్వాత అమెరికా ఇపుడు తన జాతీయ పక్షిని ఎంపిక చేసుకుంది. దశాబ్దాలుగాఈ పక్షిని గుర్తుగా వాడుతున్నా హోదా మాత్రం రాలేదు. ది బాల్డ్ ఈగిల్ పక్షిని అమెరికానుసూచించేచిహ్నంగా అమెరికా సెనేట్ ఆమోదించింది. అధికారపక్షిగా ఎంపిక చేసిన బిల్లుకు వమోంలభించింది. మిన్నెసోటాకు చెందిన డెమ్రాట్ సెనేటర్ అమీ క్లోబుచర్ ఈ ప్రతిపాదనచేస్తే సెనేట్ ఏకగ్రీవంగా ఆమోదించింది. సుమారు 240 ఏళ్లుగా బాల్డ్ ఈగిల్ (ప్రత్యేక తరహా గద్ద)ను అమెరికాప్రభుత్వంలో కూడా అనేక సందర్భాల్లో గుర్తుగాను, ప్రత్యేక చిహ్నంగాను వాడుతున్నారు.అయితే అధికారిక హోదా మాత్రం రాలేదు. రోమన్ హయాంనుంచి కూడా ఈ గుర్తును కొనసాగిస్తున్నా, రోమన్ సామ్రాజ్యం పతనం అయినా కూడా ఈ గద్దలు తిరుగుతూనే ఉన్నాయి. తలభాగంమొత్తం తెల్లగాను, మిగిలిన భాగం మొత్తం నలుపురంగుతో ఉండే ఈ గద్ద ఇపుడు అధికారిక చిహ్నంగా మారింది. అమెరికా వ్యవస్థాపకులప్పటినుంచి కూడా ఈ గద్దను గుర్తుగా కొనసాగించారు. అయితే సరిహద్దులు దాటి ఈ పక్షులు వెళ్లిపోయాయి. ప్రాథమికంగా అమెరికాలోను, కెనడా, మెక్సికో ప్రాంతాల్లో ఈగద్దలు తిరుగుతుంటాయి. 1782 ప్రాంతంనుంచి కూడా అధికార పక్షి క ఆకపోయినా ఈ గద్దను పలుపర్యాయాలు వాడుతూనే వచ్చారు. కాంగ్రెస్‌ప్రతినిదుల సభ కార్యదర్శి ఛార్లెస్ థామస్సన్‌కూడా వైట్ ఈగల్‌ను అధికార పక్షిగా ప్రకటించేందుకు సాగించిప ఏకాభిప్రాయంలో విఫలం అయ్యారు. ఇపుడు అమెరికా గ్రేట్ సీల్ అంటే రాజముద్రగా కూడా వ్యవహారిస్తారు. రెండోప్రపంచ యుద్ధం తర్వాత కొన్ని జంతుజాలాలను తరిమేసేందుకు అమెరికా యంత్రాంగం రసాయనాలను వాడింది. ఈ పక్షులనుప్రమాదకర పక్షులుగా పరిగణించారు.



# ఎలాన్ మస్క్ నన్ను ఇంటర్వ్యూ చేస్తారు: ట్రంప్



**వాషింగ్టన్, ఆగస్టు 7:** అమెరికాలో అధ్యక్ష ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. అటు డెమొక్రటిక్, ఇటు రిపబ్లికన్ పార్టీ అభ్యర్థులు హోరాహోరీగా ర్యాలీలు చేస్తున్నారు. వివిధ కార్యక్రమాలతో ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ పరంపరలో వివిధ టివి ఛానెళ్లకు ఇంటర్వ్యూలు ఇస్తున్నారు. ప్రముఖులతో చర్చిస్తూ తమ అభిప్రాయాలను ప్రజల్లోకి తీసుకెళుతున్నారు. ఈ క్రమంలో రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ తాజాగా ఓ కీలక విషయం వెల్లడించారు.

టెస్లా, స్పేస్‌ఎక్స్ సంస్థల అధినేత, బిలియనీర్ ఎలాన్ మస్క్ తనని ఇంటర్వ్యూ చేయబోతున్నట్లు ట్రంప్ వెల్లడించారు. బుధవారం ఈ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. మస్క్ మాత్రం దీనిపై ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. ఈ ఇంటర్వ్యూ ఎక్స్‌లో ప్రసారమయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. గతంలో ట్రంప్‌ను ఎక్స్ నిషేధించిన విషయం తెలిసిందే. మరోవైపు మస్క్ తానే సృష్టించినట్లుగా చెబుతున్న పొలిటికల్ యాక్షన్ కమిటీపై మిషిగన్, నార్త్ కరోలినా ఎన్నికల బోర్డు అధికారులు దర్యాప్తు ప్రారంభించారు.

ఈ కమిటీ ఓటర్ల సమాచారాన్ని దుర్వినియోగం చేస్తోందని, అనేక మందిపై నిఘా వేస్తోందని ఆరోపణలున్నాయి. ఓటర్ల వ్యక్తిగత సమాచారాన్ని సేకరిస్తోందనే వాదన ఉంది. వీటన్నింటిపై తాజాగా ఎన్నికల అధికారులు విచారణ ప్రారంభించారు. ఈ పిఎసి ట్రంప్‌కు మద్దతుగా పనిచేస్తోంది. ఈ తరుణంలో మస్క్‌తో ఇంటర్వ్యూ ప్రకటన వెలువడడం ప్రాధాన్యం సంతరించుకుంది.



# కుండపోతతో తడిసి ముద్దైన భద్రగిరి

**భద్రాచలం, ప్రభాతవార్త :** ఎడతెరిపి లేకుండా కురిసిన వానతో భద్రాచలం పుణ్యక్షేత్రం జలమయమైంది. మంగళవారంరాత్రి నుంచి బుధవారం కురిసిన భారీ వర్షంతో భద్రాచలం రామాలయం ప్రాంతం నీటితో నిండిపోయింది. అన్నదాన సత్రంలోకి వర్షపు నీరు చేరుకుంది. రామాలయం సమీప విస్తా కాంప్లెక్స్ వర్షపు నీటితో జలమ యమైంది. దీంతో సమీప దుకాణాలు, ఇళ్ళు నీట మునిగాయి. రామాలయ పరిసరాలు జలమయం కావడంతో భక్తులు ఇబ్బందులకు లోనయ్యారు. కరకట్ట స్లూయిస్‌లు ఓపెన్ కాకపోవడంతో మురుగునీరు ఎక్కడక్కడే పట్టణంలో నిలిచిపోవడంతో పట్టణమంతా నీటితో నిండిపోయింది. అనంతరం స్లూయిస్‌లు ఓపెన్ చేసి మోటార్ల ద్వారా పట్టణంలోని వర్షపు నీరును గోదావరిలోకి విడి చిపెట్టారు. బుధవారం మధ్యాహ్నం నుంచి పట్టణంలో కాస్త వర్షం నీరు తొలగించారు. దీంతో ప్రజలు ఊపిరి పీల్చు కున్నారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ హుటాహుటిన భద్రాచలం చేరుకుని జలమ యమైన ప్రాంతంలో పర్యటించారు. స్థానిక అధికారులకు తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఇదిలా ఉండగా భద్రాచలం పట్టణంలో రంగనాయకగుట్టపై ఉన్న కుసుమ హరినా ధబాబా ఆలయ మండపం భారీ వర్షంతో కిందకు కుంగటంతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై అధికారులు దృష్టి సారించారు. గుట్టపై నుంచి బండరాళ్ళు జారి పడ డంతో స్థానికులు తీవ్ర ఆందోళన చెందారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా బుధవారం జోరు వర్షం పడింది. చుంచుపల్లి మండలం గరిమలపాడు వద్ద 75.3 మిల్లీమీటర్ల అత్యధిక వర్షపాతం నమోదైంది. భద్రాచలం వద్ద 60, లక్ష్మీదేవిపల్లి 55.0, దమ్మపేట 51.5, సుజాతనగర్ 51 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. భద్రాచలం వద్ద క్రమేపీ గోదావరి పెరుగుతోంది. బుధవారం రాత్రి 7 గంటలకు భద్రాచలం వద్ద 35 అడుగుల గోదావరి నీటిమట్టం నమోదైంది. చర్ల మండలం తాలిపేరు ప్రాజెక్టులోకి కూడా భారీగా వరద నీరు చేరుకుంటోంది.

# నిండుకుండల్లా కృష్ణా ప్రాజెక్టులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 7, ప్రభాతవార్త :** కృష్ణా బేసిన్‌లో వరద ఏమాత్రం తగ్గుముఖం పట్టడం లేదు. కర్ణాటక ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షం కారణంగా ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టులకు జలకళ సంతరిం చుకున్నది. జూరాల డ్యాంకు నిరంతరంగా వరద కొనసాగుతున్నది. బుధవారం జూరాల జలాశయానికి 2,70,000 క్యూసెక్కుల వరద చేరగా 39గేట్లు ఎత్తి స్పిల్‌వే ద్వారా 2,68,937 క్యూసెక్కులు, పవర్ హౌజ్ ద్వారా 21వేల660 క్యూసెక్కులు దిగువకు వదిలారు. జూరాలలో పూర్తి స్థాయి నీటి మట్టం 9.657 టీఎంసీలకు గానూ ప్రస్తుతం



8.850టీఎంసీల నీరు నిల్వ ఉన్నది. ఎగువ, దిగువ జూరాల జల విద్యుత్ కేంద్రాల్లోని విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతున్నది. జూరాల ఎడయ కాలువకు 820క్యూసెక్కులు, కుడి కాలువకు 717, ఆర్డీఎస్ కెనాల్‌కు 100, నెట్టెంపాడుకు 750, కోయిల్‌సాగర్‌కు 315క్యూసెక్కులు విడుదల చేశారు. జూరాల నుంచి మొత్తంగా 2,93,269 క్యూసెక్కులు అవట్‌ఫ్లో నమోదైంది.

**ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టుల్లో..** ఆల్మట్టి డ్యాంకు 2,95,580 క్యూసెక్కులు ఇన్‌ఫ్లో వస్తుండగా 2,00,000 వేల క్యూసెక్కులు అవుట్‌ఫ్లో నమోదు అయింది. ప్రాజెక్టు నీట్టిమట్టం 519.60మీటర్లు,123.081 టీఎంసీలు కాగా ప్రస్తుతం 517.76మీటర్లు, 94.365 టీఎంసీల నీట్టిమట్టం ఉన్నది. నారాయణపూర్‌కు 2,05,000 క్యూసెక్కుల వరద వస్తుండడంతో 25గేట్ల ద్వారా 2,00,260 క్యూసెక్కులు దిగువకు వదులుతున్నట్లు అధికారులు వెల్లడించారు. ప్రాజెక్టునీటిమట్టం 492.25మీ. 33.313 టీఎంసీలు కాగా ప్రస్తుతం 490.96మీటర్లు, 27.688టీఎంసీల నీట్టిమట్టం ఉన్నది.

**నిండుకుండలా శ్రీశైలం**

శ్రీశైలం ప్రాజెక్టుకు నిరంతరంగా భారీగా వరద చేరుతున్నది. బుధవారం సాయంత్రం 6గంటలకు జూరాల స్పిల్ వే ద్వారా 2,66,172క్యూసెక్కులు, పవర్ హౌజ్ ద్వారా 21,402క్యూసెక్కులు, సుంకేసుల నుంచి 44,790క్యూసెక్కులు శ్రీశైలానికి వచ్చి చేరుతున్నట్లు అధికారులు తెలిపారు. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు, 215.807టీఎంసీలు కాగా ప్రస్తుతం 882.90అడుగులకు చేరగా 203.4290టీఎంసీలకు చేరింది. దీంతో ప్రాజెక్టు 10గేట్లను 12అడుగుల ఎత్తుకు తెరిచి సాగర్‌కు నీటి విడుదల చేశారు. ఏపీ పవర్ హౌస్‌కు 26,911, తెలంగాణ పవర్‌హౌజ్‌కు 37,857క్యూసెక్కుల నీటి విడుదల చేయగా గేట్ల ద్వారా దిగువకు 3,09,890 క్యూసెక్కులు సాగర్‌కు విడుదల చేస్తున్నట్ల అధికారులు తెలిపారు. కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు కృష్ణా బేసిన్‌లోని అన్ని ప్రాజెక్టులకు జలకళ సంతరించుకున్నది.



బుధవారం జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొన్న పిడమర్తి రవి, జిలుకర శ్రీనివాస్, నల్లా సూర్యప్రకాశ్ తదితరులు

# జనాభా ప్రకారం రిజర్వేషన్ ఇవ్వాలి

## ఎస్సీ కార్పొరేషన్ పూర్వ చైర్మన్ పిడమర్తి రవి

**హైదరాబాద్, ఆగస్టు 7 ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణలో అత్యంత వెనుకబడిన ఉపకులాలకు ప్రాధాన్యత ఇచ్చి ప్రత్యేక కేటగిరీలు కేటాయించాలని, జనాభా ప్రకారం రిజర్వేషన్ ఇవ్వాలని ఎస్సీ కార్పొరేషన్ పూర్వ చైర్మన్ పిడమర్తి రవి డిమాండ్‌చేశారు. బుధవారం సాయంత్రం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో విముక్త చిరుతల కచ్చి(విసికె) ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణలో ఉపకులాల కోటా అనే అంశంపై రౌండ్‌టేబుల్ సమావేశం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జిలుకర శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగింది. సుప్రీంకోర్టు తీర్పును అమలు చేస్తామని ప్రకటించిన సిఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. విముక్త చిరుతల కచ్చి కేంద్ర కార్యాలయం కార్యదర్శి బాలసింగం మాట్లాడుతూ సామాజిక న్యాయం అమలు కావాలని కోరే పార్టీగా విసికె రిజర్వేషన్ అంశాన్ని సమర్ధిస్తుందన్నారు. కొన్ని శక్తులు వర్గీకరణ అమలు కాకుండా అడ్డుపడుతున్నాయని ఎమార్పీఎస్ వ్యవస్థాక ప్రధాన కార్యదర్శి కృపాకర్ మాదిగ అన్నారు. జనాభాలెక్కలు తేలాలని పసునూరి రవీందర్ అన్నారు.

ఉపకోటాపై బహుజన లెఫ్ట్ ఫ్రంట్ చైర్మన్‌నల్లా సూర్యప్రకాశ్ ప్రసంగించారు. కార్యక్రమంలో విసికె సెంట్రల్ కమిటీ నాయకులు నీలవత్తు నెలవన్, రాష్ట్ర వర్కింగ్‌ప్రెసిడెంట్ మచ్చ దేవేందర్, ప్రధాన కార్యదర్శి చెరిపెల్లి ఆనంద్, కోశాధికారి దానబోయిన రవి, కార్యదర్శులు నల్లా రమేశ్, కొయ్యడ కిరణ్, మంచింటి అంజయ్య, చొప్పర కోటేశ్వరరావు, కెయు జాక్ నేతలు డాక్టర్ వీరేందర్, మాదిగ నాయకులు మైస ఉపేందర్, నక్కామహేష్, ప్రముఖ కవి దాసోజు లలిత, ప్రొఫెసర్ ప్రభంజన్‌యాదవ్, పోషం అశోక్, బైండ్లకుల నాయకులు మారపాక మనోహర్, విజయ్, విసికె నాయకురాలు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# తూంకుంటలోని జుయెలర్స్ షాపులో భారీ చోరీ

## 45 తులాల బంగారం, 80కిలోల వెండి, లక్షా50వేల రూపాయలు, ఇతర సామాగ్రి అపహరణ

### సందర్శించిన బాలానగర్ డిసిపి సురేశ్‌కుమార్, మేడ్చల్ అడిషనల్ డిసిపి నర్సింహ్మారెడ్డి, ఏసిపి రాములు

**శామీర్‌పేట, ఆగస్టు 7, ప్రభాతవార్త:** తూంకుంటలోని కృష్ణ జువెలర్స్ షాపులో భారీ ఎత్తున చోరీ జరిగింది. బుధవారం ఉదయం ఈ విషయం వెలుగులోకి వచ్చింది. అయితే మంగళవారం అర్ధ రాత్రి దాటిన తరువాత చోరీ జరిగి ఉంటుందని భావిస్తున్నారు. మేడ్చల్ జిల్లా శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ కేంద్రంలోని తూంకుంట రాజీవ్‌రహదారి పక్కనే ఉన్న కృష్ణ జువెలర్స్ షాపులో భారీ చోరీ జరిగింది. బుధవారం ఉదయం కృష్ణ జువెలర్స్ షాపు యజమాని గణేశ్ శామీర్‌పేట పోలీసులకు షాపులో చోరీ జరిగిన విషయాన్ని సమాచారం అందించటంతో వెంటనే పోలీసులు రంగంలోకి దిగారు. పోలీసుల, జువెలర్స్ షాపు యజమాని గణేశ్ కథనం ప్రకారం మంగళవారం రాత్రి జువెలర్స్ షాపును యజమాని గణేశ్ బంద్ చేసి వెళ్లినట్లు తెలిపారు. అయితే బుదవారం ఉదయం షాపు చూసేసరికి షెటర్ తాళం విరగొట్టి ఉన్నట్లు, కొంత షెటర్ పైకి లేపి ఉండటంతో చోరి జరిగినట్లు తెలిపారు. ఈ జువెలరీ షాపులో ఉన్న



తూంకుంటలో కృష్ణ జ్యువెలర్స్ షాపులో భారీ ఎత్తున చోరీ జరగటంతో డిసిపి సురేశ్‌కుమార్, అడిషనల్ డిసిపి నర్సింహ్మారెడ్డి, ఏసిపి రాములు,సిఐ శ్రీనాథ్ సందర్శించి పరిశీలించిన దృశ్యం

సుమారు 45తులాలబంగారం, 80కిలోల వెండి, లక్షా 50వేల రూపాయల నగదు, మరి కొన్ని వస్తువులు చోరీ జరిగినట్లు తెలిపారు. సుమారు 18లక్షల రూపాయల వరకు బంగారు, వెండి ఆభరణాలు, వస్తువులు,నగదు చోరీ జరిగినట్లు తెలిపారు. అయితే ముగ్గురు దొంగలు చోరీకి పాల్పడినట్లు తెలుస్తుందని పోలీసులు తెలిపారు. అయితే ఈ షాపులో బంగారం, వెండి ఆభరణాల వస్తువులతో పాటు, నగదు చోరీ జరిగినట్లు పోలీసులు తెలిపారు. రాజీవ్‌రహదారికి పక్కనే ఉన్న కృష్ణ జువెలర్స్ షాపులో గుర్తు తెలియని దొంగలు పెద్ద ఎత్తున చోరీకి పాల్పడినట్లు తెలిపారు. తూంకుంటలో భారీ ఎత్తున చోరీ జరిగినట్లు సమాచారం అందుకున్న బాలానగర్ డిసిపి సురేశ్‌కుమార్, మేడ్చల్ జోన్ అడిషనల్ డిసిపి నర్సింహ్మారెడ్డి, పేట్‌బషీరాబాద్ ఏసిపి రాములు, శామీర్‌పేట సిఐ శ్రీనాథ్‌లు సందర్శించి చోరీ సంఘటనను పరిశీలించారు. షాపు యజమానిని చోరీ జరిగిన విషయాలపై ఆరా తీశారు. ఈ షాపులో పెద్ద ఎత్తున చోరీ జరిగినందున దొంగలను పట్టుకోవటానికి 5పోలీసు బృందాలను రంగంలోకి దింపినట్లు, త్వరలోనే దొంగలను పట్టుకోవటం జరుగుతుందని మేడ్చల్ అడిషనల్ డిసిపి నర్సింహ్మారెడ్డి పేర్కొన్నారు. అయితే దీనిలో ముగ్గురు దొంగలు చోరీచేసినట్లు సిసికెమెరాలను బట్టి తెలుస్తుందన్నారు. సిసి కెమెరాల సిసిపుటేజీలను కూడ ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. ఇంకా ఎంత మంది దొంగలు ఉన్నారనేది కూడ దర్యాప్తులో తేలనుందని అన్నారు. చోరీ సంఘటనను చేధించటానికి క్లూస్‌టీమ్ పోలీస్ బృందం కూడవచ్చి చోరీ సంఘటన దృశ్యాలపై ఆరా తీసింది. త్వరలోనే దొంగలను పట్టుకుంటామని పోలీసు ఉన్నతాధికారులు పేర్కొనటం జరిగింది. పేట్‌బషీరాబాద్‌ఏసిపి రాములు,శామీర్‌పేట పోలీస్ ఇన్స్‌పెక్టర్ శ్రీనాథ్‌ల పర్యవేక్షణలో శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. రాజీవ్‌రహదారికి పక్కనే ఉన్న షాపులో చోరీ జరగటంతో అంతా అవాక్కయ్యారు.

# టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన బందిపోటు ముఠా

## కుల్సుంపురా దోపిడీపై వీడిన మిస్టరీ

**హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త:** కుల్సుంపురా పరిధిలో ఈ నెల నాలుగవ తేదీన రాత్రి వేళ జరిగిన దారిదోపిడిపై మిస్టరీ వీడింది. స్విగ్గి బాయ్‌తో పాటు అతని స్నేహితుడిపై దాడిచేసి సెల్‌ఫోన్‌తో పాటు వారి వద్ద వున్న నగదు దోచుకుని, వారిని కత్తితో గాయపరిచిన ఐదుగురు బందిపోట్లను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సం దర్భంగా వీరి వద్ద నుంచి దోపిడికి గురైన సెల్‌ఫోన్‌తో పాటు కత్తిని స్వాధీనం చేసుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి సుధీం ంద్ర బుధవారం మీడియాకు వెల్లడించారు. ఈ నెల నాలుగవ తేదన కుల్సుంపురా పరిధిలో గల ఓ ఫంక్షన్ హాల్‌లో ఆర్డర్ డెలివరి చేసేందుకు స్విగ్గి డెలివరి బాయ్ అ తని స్నేహితుడు ద్విచక్ర వాహనంపై వెళుతుండగా మార్గమధ్యన ఐదుగురు నేరగాళ్లు వారిని అడ్డగించి సెల్‌ఫోన్‌ను, వారి వద్ద వున్న నగదును దోచుకున్నారు. ప్రతిఘటి ంచిన ఇద్దరిని బందిపోట్లు కత్తితో గాయపరిచారు. దీంతో బాధితులు దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు వెంటనే కేసు నమోదు చేసి విచారణ చేబట్టారు. దీనిపై రంగంలో దిగిన సౌత్..వెస్ట్ టాస్క్‌ఫోర్స్ పోలీసు బృందంతో పాటు కుల్సుంపురా పోలీసులు ఘటనా స్థలంతో పాటు సమీపంలోని సిసి కెమెరాలను పరిశీలిం చగా కొన్ని ఆధారాలు లభించాయి. వీటి ఆధారంగా ఈ దోపిడికి పాల్పడింది పురానాపూల్ పార్ధివాడకు చెందిన చౌకత్ ఆకాష్ (20) (ఇతను ఓ నేరగాడు. రౌడీషీటర్. ఇతనిపై హత్య కేసుతో పాటు డ్రగ్స్ కేసు కూడా వుంది)తో పాటు ఇతని స్నేహితులు పాతబస్తీలోని లాల్ దర్వాకజకు చెందిన పార్ద విశాల్ సింగ్ (21), హరీబౌలికి చెందిన బిరిదర్ కిషన్‌రావు రోహిత్ (25), సీతాఫల్‌మండికి చెందిన సాకత్ జితేందర్ (19), లంగర్‌హౌజ్‌కు చెందిన గున్నాల ప్రదీప్ (20)గా తేలింది. ఈ ఐదుగురు క లిసి స్విగ్గి బాయ్‌తో పాటు అతని స్నేహితుడిపై దాడిచేసి దారి దోపిడికి పాల్పడినట్లు తేలింది. ఈ ఐదుగురిని మంగళవారం రాత్రి అరెస్టు చేయగా వారి వద్ద దోపిడి స మయంలో వాడిన కత్తితో పాటు సెల్‌ఫోన్‌ను జప్తు చేశారు. నిందితులను తదుపరి విచారణ నిమిత్తం కుల్సుంపురా పోలీసులకు అప్పగించారు.

## చికిత్సపొందుతూ వ్యక్తి మృతి

**ఘట్‌కేసర్, ఆగస్టు 7, ప్రభాతవార్త:** ఆర్థిక ఇబ్బందులతో ఓవ్యక్తి ఆసిడ్ తాగి ఆత్మహత్యకు యత్నించి ఆసుపత్రిలో చికిత్సపొందుతూ మృతి చెందిన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మహబూబాబాద్ జిల్లా కురవి మండలం చంద్రాయతండాకు చెందిన మలోతు వాసు (32) బోడుప్పల్‌లో ఉంటున్నాడు. గత నెల 29న మధ్యాహ్నం 2 గంటలకు ఘట్‌కేసర్-కుశాయిగూడరోడ్డులోని ఓఆర్ఆర్ అండర్‌పాస్ వద్ద ఆసిడ్ తాగి ఆత్మహత యకు యత్నించాడు. స్థానికులు గమనించి పోలీసులకు, అంబులెన్సుకు సమాచారం ఇవ్వడంతో నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఈనెల 6న వాసు మృతిచెందాడు. ఆర్థిక సమస్యలతోనే వాసు ఆత్మహత్య చేసుకున్నాడని కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ ఎస్.సైదులు తెలిపారు.

# ఉస్మానియా, గాంధీలో ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ

## 9న ఇంటర్వ్యూలు, 14న నియామక ప్రక్రియ పూర్తి

**హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త :** వైద్య, ఆరోగ్య శాఖలో ఇటీవల జరిగిన సాధారణ బదిలీలలో భాగంగా గాంధీ, ఉస్మానియా ఆసుపత్రుల్లో టీచింగ్ ఫ్యాకల్టీ కొరత నేపథ్యంలో ఆయా ఆసుపత్రుల్లో ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకానికి నోటిఫికేషన్ జారీ చేసింది. కాంట్రాక్టు ప్రాతిపదికన వివిధ స్థాయిల్లో 235 డాక్టర్ల నియామకాలను వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ చేపట్టనుంది. ఇందులో భాగంగా ఉస్మానియా ఆసుపత్రిలో ప్రొఫెసర్లు 8, అసోసియేట్ ప్రొఫెసర్లు 23, అసిస్టెంట్ ప్రొఫెసర్లు 111, సీనియర్ రెసిడెంట్ డాక్టర్లు 33 మొత్తంగా 175 పోస్టులను భర్తీ చేస్తారు. అలాగే, గాంధీ ఆసుపత్రిలో ప్రొఫెసర్లు 3, అసిస్టెంట్ ప్రొఫెసర్లు 29, సీనియర్ రెసిడెంట్ డాక్టర్లు 29, ట్యూటర్లు మొత్తం 60 పోస్టులను భర్తీ చేస్తారు. ఈ పోస్టులకు గానుఈనెల 9న ఇంటర్వ్యూలను నిర్వహించి, 12న ధ్రువపత్రాలను పరిశీలిస్తారు. 13న అభ్యంతరాలను పరిశీలించి 14న ఎంపిక ప్రక్రియను పూర్తి చేస్తారు.

ఈ నియామకాలు వాకిన్ ఇంటర్వ్యూ ద్వారా పూర్తి చేయాలని ఉత్తర్వులలో వెల్లడించారు. ఈనెల 9న ఉదయం 10.30 గంటలకు గాంధీ మెడికల్ కాలేజ్ పరిపాలన విభాగంగా డీఎంఈ సమక్షంలో ఇంటర్వ్యూలు జరుగుతాయి. అదే రోజు ఉదయం 10.30 గంటలకు ఉస్మానియా మెడికల్ కాలేజ్ అకడమిక్ బ్లాక్‌లో కమిషనర్ తెలంగాణ వైద్య విధాన పరిషత్ సమక్షంలో ఇంటర్వ్యూలు జరుగుతాయి. ఈ నియామకాలను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మ అధికారులను ఆదేశిం చారు. మంత్రి ఆదేశాల మేరకు హైదరాబాద్ జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, డీఎంఈ, వైద్య విధాన పరిషత్ కమిషనర్‌లను నోడల్ అధికారులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# కబ్జాదారుల ఆగడాలకు రైతు బలి

### పెట్రేగిపోతున్న భూకబ్జాదారులు

### పట్టించుకోని పోలీసులు

### సంచలనం కలిగిస్తున్న రైతుల ఆత్మహత్యలు

**ఖమ్మం రూరల్, ఆగస్టు 7, ప్రభాతవార్త:** భూకబ్జాదారుల ఆగడాలకు ఖమ్మంజిల్లాలో మరో రైతు బలి అయ్యాడు. జులై 2న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నియోజకవర్గం పొద్దుటూరులో బోజడ్ల ప్రభాకర్ అనే రైతు పురుగుల మందు తాగి మృతి చెందిన ఘటన మరవకముందే రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న పాలేరు నియోజకవర్గం ఖమ్మం రూరల్ మండలం జాన్‌పహాడ్ తండాలో ఏలేటి వెంకటరెడ్డి(46) తన పొలం వద్దనే పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఖమ్మం రూరల్ మండలం జాన్‌పహాడ్ తండాకు చెందిన ఏలేటి వెంకటరెడ్డి, భూపాల్‌రెడ్డి అనే అన్నదమ్ములు ఉన్నారు. వీరి వాటాకు వచ్చిన



ఏలేటి వెంకటరెడ్డి(ఫైల్)

భూమిలో వెంకటరెడ్డి తమ్ముడు భూపాల్‌రెడ్డి అనే రైతు అదే గ్రామానికి చెందిన జాటోత్ వీరన్నకు ఎకరం భూమిని విక్రయించాడు. డబ్బులు చెల్లింపులో అలసత్వం వహించి విడతల వారీగా చెల్లిస్తూ భూపాల్‌రెడ్డి కుటుంబ సభ్యుల ప్రమేయం లేకుండా గతంలో రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. సరిహద్దుల విషయంలో మరో మారు తప్పుడు పత్రాలు సృష్టించి సంతకాలు తీసుకొని ఆ భూమిని తన వశం చేసుకునేందుకు ప్రయత్నించాడు. వీరన్న ఆగడాలు తట్టుకోలేక భూపాల్‌రెడ్డి తీవ్ర మనస్థాపానికి గురై 2021లో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈక్రమంలో జాటోతు వీరన్న కొనుగోలు చేసిన భూమి సాగుకు అనుకూలంగా లేదని భావించి, భూపాల్‌రెడ్డి అన్న వెంకటరెడ్డి భూమిని దాదాపు అరఎకరం మేర సరిహద్దు భూమిని కబ్జా చేసి సాగు చేయటం ప్రారంభించాడు. దీనిని అడ్డుకునేందుకు వెళ్లిన వెంకటరెడ్డిపై ఎస్సీ,ఎస్టీ, అట్రా సిటీ కేసు నమోదు చేయించాడు. పలు ధపాలు దాడులు దౌర్జన్యాలకు పాల్పడ్డాడు. వీరన్నపై పోలీసులు పలు సెక్షన్ల కింద గతంలో కేసులు నమోదు చేశారు. ఈ వివాదంలో ఇరువురు కూడా కోర్టును ఆశ్రయించి ఎవరికి వారుగా పై చేయి సాధించారు. ఈ వివాదం దాదాపు గత 10 సంవత్సరాలుగా కొనసాగుతూ వస్తుంది. ఈ నెల నాలుగో తేదిన ఆదివారం ట్రాక్టర్ సహాయంతో తను ఆక్రమించిన భూమిని దున్నేందుకు వీరన్న సిద్ధమయ్యాడు. ఈ క్రమంలో వెంకటరెడ్డి తన పొలానికి వచ్చి చూడగా అప్పటికే ట్రాక్టర్ సహాయంతో వీరన్నతో పాటు అతని కుటుంబ సభ్యులు నాట్లు వేసే పనిలో నిమగ్నమే ఉన్నారు. ఆ పనులను ఆపమని వెంకటరెడ్డి వేడుకున్నా వారు వినలేదు. దీంతో మనస్థాపానికి గురైన వెంకటరెడ్డి తన పొలంలో ఉన్న పురుగుల మందు తాగి సెల్ఫ్ వీడియో తీసుకున్నాడు. తన చావుకు జాటోత్ వీరన్న అతని కుటుంబ సభ్యులేనని, పోలీసులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేస్తూ తన సెల్ఫీ వీడియోలో ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ నెల 4న పురుగుల మందు తాగిన వెంకటరెడ్డి మూడు రోజులు పాటు ఖమ్మంలోని ఓ ఆసుపత్రిలో మృత్యువుతో పోరాడుతూ బుధవారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. వెంకటరెడ్డి ఆత్మహత్య చేసుకున్న ఘటనపై ఖమ్మం రూరల్ పోలీసులు జాటోత్ వీరన్నతో పాటు మరో ఆరుగురుపై 306రెడ్‌విత్, 447,427సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఖమ్మం రూరల్ పోలీసులు తెలిపారు.

# పోలీసులకు సవాల్‌గా మారిన ఫోన్ ట్యాపింగ్ కేసు

## ప్రభాకర్ రావు, శ్రవణ్‌రావులపై రెడ్ కార్నర్ నోటీసు జారీ అయినా అరెస్టుపై కొరవడిన స్పష్టత

**హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ పోలీసులకు కొత్త చిక్కులు తెచ్చిపెడుతోంది. ఈ కేసు వెలుగులోకి వ చ్చి ఐదు నెలలు దాటడం, అమెరికాలో తలదాచుకున్న నాటి ఎస్ఐబి బాస్ ప్రభాకర్ రావు, మీడియా అధినేత శ్రవణ్ రావుల అరెస్టుకు ఇంటర్ పోల్ రెడ్ కార్నర్ నోటీసు జారీ చేసినా పోలీసుల వైఖరిపై స్పష్టత కొరవడింది. ప్రభాకర్ రావు, శ్రవణ్ రావుల అరెస్టుకు రెడ్ కార్నర్ నోటీసు జారీ అయి రెండు వారాలు దాటినా ఈ విషయంలో తదుపరి చర్యలేమిటనేది తెలియరావడం లేదు. ఇందులో అనారోగ్యంతో వున్న తాను ఇప్పట్లో భారత్‌కు వచ్చేది లేదని ప్రభాకర్ రావు తెగేసి చెప్పగా ఆరోగ్యంతోనే వున్న శ్రవణ్‌రావును ఎందుకు రప్పించలేక పోవడం వెనుక కారణాలేమిటో అధికారులే చెప్పాలి. కేసు విచారణలో పోలీసులకు దర్యాప్తు కొనసాగేకొద్దీ చిక్కులు, సమస్యలు పెరిగిపోతున్నాయి. ఈ ఏడాది మార్చి నెల మొదటి వారంలో ఈ కేసు వెలుగు చూడడం తెలిసిందే. ఈ కేసులో మొదట ఎస్ఐబి మాజీ డిఎస్‌పి దుగ్యాల ప్రణీత్ రావును అరెస్టు చేయగా ఆ తరువాత అదనపు ఎస్‌పిలు భుజంగరావు, తిరుపతన్న, అనంతరం హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ మాజీ డిసిపి రాధా కిషన్ రావులను అరెస్టు చేయడం విదితమే. వీరంతా నాలుగు నెలలకు పైగా చంచల్‌గూడ జైల్లో వున్నారు. ఈ నలుగురిని పోలీసులు కస్టడీలోకి తీసుకుని విచారించి అనేక విషయాలపై సమాచారం సేకరించారు. దీని తరువాత ఫోన్ ట్యాపింగ్‌లో నాటి ఎస్ఐబి బాస్ ప్రభాకర్ రావు, మీడియా అధినేత శ్రవణ్ రావుల పాత్ర వుందని నిర్ధారించారు. అయితే అప్పటికే అమెరికాకు ఉడా యించిన వీరిని వెనక్కు రప్పించేందుకు లుకవుట్ నోటీసులు జారీ చేసి, హైదరాబాద్‌లో వున్న వారి బంధువులతో మాట్లాడి, ఒత్తిడి తెచ్చి నా ప్రయోజనం లేకుండా పోయింది. దీంతో వీరిని భారత్‌కు రప్పించేందుకు రెడ్ కార్నర్ నోటీసు జారీ కోసం మొదట కోర్టు నుంచి అరెస్టు వారంట్ తీసుకుని, ఆ త రువాత సిబిఐ సహకారంతో ఫ్రాన్స్‌లోని ఇంటర్‌పోల్ కార్యాలయానికి లేఖను సిబిఐ ద్వారా పంపిన రాష్ట్ర పోలీసులు రెండు వారాల క్రితం రెడ్ కార్నర్ నోటీసు వచ్చే లా చూడగలిగారు. అమెరికాలో వున్న ప్రభాకర్ రావు, శ్రవణ్ రావుల అరెస్టుకు ఇంటర్‌పోల్ జారీ చేసిన రెడ్ కార్నర్ నోటీసుతో ఒక పోలీసు బృందం ఆ దేశానికి వెళ్లినట్లు అధికారులు చెబుతున్నా వారు ఇంతకాలం అక్కడ ఏం చేస్తున్నారనేది తెలియరావడం లేదు. అమెరికాలో వున్న ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులను ఇక్కడి నుంచి వెళ్లిన పోలీసు బృందం అరెస్టు చేసిందా? లేదా? ఆఖరుకు వారి ఆచూకీ అయినా కనుగొందా? అనే వివరాలు కూడా వెలుగు చూడడం లేదు. మరోవైపు ప్ర భాకర్ రావు తన న్యాయవాదితో హైదరాబాద్ పోలీసులతో పాటు కోర్టులో తాను అనారోగ్యంతో బాధప డుతున్నందున ఇప్పట్లో విచారణకు రాలేనని చెబుతూ వస్తున్నారు. ప్రభాకర్ రావు పంపిన లేఖలను పరిశీలిస్తే ఆయన మరో ఐదారు నెలల దాకా భారత్‌కు వచ్చే అవకాశాలు కనిపించడం లేదు. ఆయనతో పాటు అమెరికాలో వున్న శ్రవణ్ రావు విషయంలో పోలీసుల వైఖరి ఏమిటన్నదీ తెలియరావడం లేదు.

**కోర్టుకు ఆధారాలు సమర్పించడంలో మరింత ఆలస్యం...ఎఫ్ఎస్ఎల్ నుంచి అందని ఆధారాలు**

ఇదిలావుండగా ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటి వరకు వెలుగు చూసిన వివరాలు, అరెస్టయిన నిందితులకు ఇందులో వున్న పాత్రపై పోలీసులు నాంపల్లి కోర్టుకు ఛార్జిషీట్‌ను సమర్పించారు. అయితే ఈ ఛార్జిషీట్‌లో తప్పులు వుండడంతో పలుమార్లు వెనక్కు తీసుకోవాల్సి వచ్చింది. ఇలా ఎందుకు జరిగిందనే దానిపై ప్రాసిక్యూషన్ విభాగం అధికారులు సమాధానం చెప్పాల్సి వుంది. తమను అరెస్టు చేసి వంద రోజులో దాటినా ఇప్పటి వరకు కోర్టుకు పూర్తి వివరాలతో ఛార్జిషీట్ దాఖలు చేయనందున వెంటనే డిఫాల్ట్ బెయిల్ ఇవ్వాలని నలుగురు నిందితులు కోర్టును కోరారు. అయితే వీరి పిటిషన్‌ను కోర్టు డిస్మిస్ చేసింది. అయితే దీనిపై నిందితుల తరపున వాదించిన డిఫెన్స్ న్యాయవాది మరోమారు కోర్టును ఆశ్రయించేందుకు నిర్ణయించారు. మరోవైపు ఈ కేసులో పోలీసులు ఇప్పటి వరకు పూర్తి ఆధారాలను కోర్టుకు ఇవ్వలేక పోవడం గమనార్హం. ఫోన్ ట్యాపింగ్‌లో కీలకమైన హార్డ్ డిస్కుల విధ్వంసం, కంప్యూటర్ల కాల్చివేత, అందులోని డాటాను ధ్వంసం చేయడం ముఖ్యమైనవి. ధ్వంసమైన కంప్యూటర్లను, హార్డ్ డిస్కులలో గతంలో వున్న సమాచారాన్ని తిరిగి రప్పించేందుకు ఎఫ్ఎస్ఎల్ సహాయాన్ని పోలీసులు తీసుకున్నారు. పోలీసులకు సహకరించేందుకు రంగంలో దిగిన ఎఫ్ఎస్ఎల్ ధ్వంసమైన కంప్యూటర్లు, హార్డ్ డిస్కులను తీసుకుని విశ్లేశించసాగింది. ఎఫ్ఎస్ఎల్ ఎంత త్వరగా ఆధారాలు ఇస్తే పోలీసులు అంతే త్వరగా వీటి ని కోర్టుకు ఇచ్చే వీలుంది. దీనికోసం పోలీసులు ఎదురు చూస్తున్నారు. ఆధారాలు రావడం ఆలస్యమయితే నిందితులకు మేలు జరిగే వీలుందని న్యాయ నిపుణులు అంటున్నారు.

# ఇందిరమ్మ రాజ్యం తెస్తాం - రైతును రాజును చేస్తాం

## పాలేరు రిజర్వాయర్ నుండి సాగర్ నీరు విడుదల

### రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



బుధవారం పాలేరు రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేస్తున్న మంత్రి పొంగులేటి

**ఖమ్మం రూరల్, ఆగస్టు 7, ప్రభాతవార్త:** శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టుల్లో రెండు పంటలు పండించుకోవడానికి రెండు కాల్వలకు పుష్కలంగా, కావాల్సిన నీరు ఉన్నట్లు రాష్ట్ర రెవిన్యూ హౌసింగ్, సమాచార పౌర సంబందాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్‌తో కలిసి కూసుమంచి మండలం పాలేరు వద్ద పాలేరు రిజర్వాయర్ నుండి లెఫ్ట్ మెయిన్ కెనాల్ రెండో జోన్‌కు సాగునీరు విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రింద 2.75లక్షల ఆయకట్టు, 37మండలాల పరిధిలో ఉందన్నారు. తెలంగాణతోపాటు ఆంధ్రప్రదేశ్‌లో 1.25లక్షల ఎకరాల ఆయకట్టు ఉందని ఆయన తెలిపారు. గోదావరి పరివాహక ప్రాంత నీటిని దూరదృష్టితో సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. భవిష్యత్తులో కృష్ణ బేసిన్‌లో నీటికి సమస్యలు వస్తే సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి నీటిని సాగుకు ఇవ్వనున్నట్లు ఆయన అన్నారు. రూ.80కోట్ల వ్యయంతో ఏన్కూరు లింక్ కెనాల్ నిర్మాణం చేపట్టినట్లు, ఆగస్టు 15కల్లా పనులు పూర్తి చేసుకొని నీటిని విడుదలకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. వర్షాలు పడక శ్రీశైలం, నాగార్జునసాగర్‌లకు నీరు రాకపోతే, ప్రత్యామ్నయంగా ఏన్కూరు లింక్ కెనాల్‌తో గోదావరి నీటిని సద్వినియోగం చేసుకోవచ్చన్నారు. దీనితో సుమారు 1.75లక్షల ఎకరాలకు సాగునీరు అందడంతో పాటు వందలాది మైనర్ ఇర్రిగేషన్ వనరులు, లంకాసాగర్‌లకు నీరు అందుతుందని, భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని దీన్ని చేపట్టినట్లు ఆయన అన్నారు. ఈనెల 15న ముఖ్యమంత్రి చేతుల మీదుగా సీతారామ ప్రాజెక్టును ప్రారంభించుకోబోతు న్నామన్నారు. దేవుళ్లు దీవించబట్టే ఇందిరమ్మ రాజ్యంలో రెండు పంటలకు సరిపడా నీరు వచ్చిందని మంత్రి తెలిపారు. ఇందిరమ్మ రాజ్యం తెస్తాం, రైతును రాజు చేస్తామని ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేశామని, రైతు భరోసా అందించబో తున్నామని ఆయన అన్నారు. రైతు పండించిన పంటకు కనీస మద్దతు ధర అందిస్తున్నట్లు పంటలకు ఇన్సూరెన్స్ ప్రభుత్వంచే ఏర్పాట్లు చేస్తున్నట్లు సన్నవడ్లకు రూ.500ల బోనస్ అందించనున్నట్లు ఆయన అన్నారు. అనంతరం పాలేరు మినీ హైడల్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. కేంద్రం పనిచేయకపోవడంపై కారణాలు అడిగారు.

నీరు విడుదల అయ్యే సందర్భం లోగా కేంద్రంలో మరమ్మత్తులు ఉంటే పూర్తి చేసుకొని, ఉత్పత్తికి సిద్దంగా ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మినీ హైడల్ కేంద్రానికి సంబంధించి వివరాలతో సమగ్ర నివేదిక వెంటనే సమర్పించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ సిఇ విద్యాసాగర్, ఇఇ వెంకటేశ్వరరావు, హైడల్ స్టేషన్ ఏడిఇ పద్మజ, ఏఇ అఖిల్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చేనేతకు పునరుజ్జీవం కల్పించడం మా బాధ్యత: సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఆగస్టు7:** జాతీయ చేనేత దినోత్సవ సందర్భంగా నేతన్నలకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. నాటి స్వాతంత్ర్య సంగ్రామంలో ఒక సాధనమైన చేనేత నేటి తెలంగాణ పునర్నిర్మాణంలోనూ ప్రధానంగా నిలిచిందని పేర్కొన్నారు. చేనేతకు పునరుజ్జీవనం కల్పించడానికి ప్రజా ప్రభుత్వం బాధ్యత వహిస్తుందన్నారు. మహిళా శక్తి గ్రూప్‌లు, ప్రభుత్వ శాఖల ద్వారా చేనేతను ప్రోత్సహించే కార్యక్రమాలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. 'నిండైన భారతీయతకు నిజమైన అందాన్ని ఇచ్చే చేనేత వస్త్రాలను ధరిద్దాం, నేతన్నలకు ప్రోత్సాహాన్ని అందిద్దాం, నేతన్నలకు జాతీయ చేనేత దినోత్సవ శుభాకాంక్షలు' అంటూ తెలంగాణ కాంగ్రెస్ ఎక్స్ హ్యాండిల్ ట్వీట్ చేసింది.

# సస్పెన్షన్ అన్యాయం.. కండక్టర్‌కు అండగా తోటి ఉద్యోగుల ఆందోళన

## బస్టాండ్‌లో నిలిచిన బస్సులు



బుధవారం జనగామ డిపోవద్ద ఆందోళన నిర్వహిస్తున్న ఉద్యోగులు

**జనగామ టౌన్, ఆగస్టు 7 ప్రభాతవార్త :** గర్భిణీ మహిళకు కండక్టర్ సీటు ఆపినందుకు ప్రయాణీకులతో తలెత్తిన వివాదం చివరకు సదరు కండక్టర్‌ను సస్పెండ్ చేసే వరకు వచ్చింది. దీంతో కండక్టర్ భూక్యశంకర్‌కు మద్దతుగా తోటి ఉద్యోగులు బస్‌డిపోలో విధులను బహిష్కరించి ధర్నాకు పూనుకున్న సంఘటన జనగామ జిల్లాకేంద్రంలోని బస్టాండ్‌లో బుధవారం నెలకొంది. సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. ఈనెల 1వ తేదీన జనగామ ఆర్‌టీసీ డిపోకు చెందిన ఎక్స్‌ప్రెస్ బస్సు హన్మకొండ నుంచి ఉప్పల్‌కు వెళ్లతుంది. ఈ క్రమంలో దేవన్నపేట గ్రామానికి చెందిన అఖిల అనే మహిళ ఉప్పల్ వెళ్లేందుకు గాను హన్మకొండ బస్టాండ్‌లో బస్సు ఎక్కి కండక్టర్ సీటువెనుకాల కూర్చోగా ఈమె పక్కనే మరోక మహిళ ఒక చిన్నబాబుతో కూర్చున్నట్లు తెలిసింది. బస్సు కాజీపేట స్టేజీవద్దకు రాగానే అక్కడ గర్భవతితో ఉన్న మరో మహిళ బస్సు ఎక్కి నిలబడి ఉండగా బస్సులో ఉన్న ప్రయాణీకులు మహిళ గర్భవతితో ఉన్నదని తెలుపడంతో కండక్టర్ శంకర్ కూడా లేవమనడంతో ఇద్దరి మధ్య జరిగిన వాగ్వాదం అనంతరం బస్సును నిలిపివేయించిన మహిళ అఖిల మడికొండ వద్ద కండక్టర్ ఫోటోలు, బస్‌నెంబర్ ఫోటోలు తీసి ఈవిషయమై ట్విటర్‌లో ఆర్‌టీసీ ఎండి సజ్జన్నార్‌కు పోస్టుచేసినట్లు తెలిసింది. దీంతో ఎండి ఆదేశాల మేరకు జనగామ డీఎం రెండురోజుల క్రితం అఖిలను జనగామ డిపోకు పిలిపించి జరిగిన విషయమై రాతపూర్వకంగా తీసుకుని మంగళవారం రాత్రి కండక్టర్ భూక్యశంకర్‌ను సస్పెండ్ చేసినట్లు తెలిపారు. దీంతో ఎలాంటి విచారణ లేకుండా మహిళ ఇచ్చిన పిర్యాదుపై సస్పెండ్ చేయడం సరైంది కాదని బాధిత కండక్టర్ శంకర్ తన భార్యాపిల్లలతో కలిసి బుధవారం టీఎంయు జనగామ ఆర్‌టీసీ డిపోసెక్రటరీ వీఎస్‌ఆర్.రెడ్డి, ఎస్‌డబ్ల్యుఎఫ్ జనగామ డిపో యూనియన్ అధ్యక్షులు ఎనగందుల సతీష్ ఆధ్వర్యంలో ఆర్‌టీసీ డిపో మెయిన్‌గేట్‌ముందు ధర్నాకు దిగడంతో బస్టాండ్‌లోని బస్సులు అన్ని ఎక్కడివక్కడే నిలిచిపోయాయి. దీంతో ప్రయాణీకులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. కాగా, ధర్నా విషయం తెలిసిన వరంగల్ రీజినల్ మేనేజర్ సంఘటన స్థలానికిచేరుకుని కార్మికులతో చర్చించి 15రోజుల్లో సస్పెన్షన్ ఎత్తివేసి ఇదే డిపోలో తిరిగి పోస్టింగ్ ఇస్తాం అని హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించారు. దీంతో బస్సులు యధావిధిగా అన్నిరూట్లలో బయలుదేరాయి.

# మాదిగ ఉపకులాల మధ్య సమానత్వం తీసుకురావాలి

## కమిటీ వేసుకుని నివేదికను సీఎం రేవంత్ రెడ్డికి ఇస్తాం

### మంత్రి దామోదర రాజనర్సింహ్మా



**హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త :** సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు వెల్లడించిన నేపథ్యంలో బుధవారం మాదిగ ఉప కులాల నేతలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మా అధ్యక్షత వహించారు. సమావేశానికి ఎమ్మెల్యేలు లక్ష్మీనారాయణ, సత్యనారాయణ, శామ్యూల్, వీరేశం, యాదయ్య, ప్రొ.మల్లేశం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర మాట్లాడుతూ మాదిగ ఉప కులాలకు విద్య, ఉద్యోగాల్లో వారి జనాభా ప్రకారం సమాన అవకాశాలు రావాలన్నారు. సుప్రీం కోర్టు వర్గీకరణ విషయంలో రాష్ట్రాలు అమలు చేసుకునే స్వాతంత్ర్యం ఇచ్చింది కానీ, అమలు చేయాలని ఆదేశించలేదన్నారు. సుప్రీం తీర్పు నేపథ్యంలో ఇద్దరు ముగ్గురు లాయర్లు, ప్రజాప్రతినిధులు, సంఘాల నేతలు, ప్రొఫెసర్లతో ఒక కమిటీ వేసుకుని ముందుకు పోవాలని సూచించారు. అంతేకాకుండా గతంలో జరిగిన వర్గీకరణ ఇప్పుడున్న తెలంగాణకు వర్తిస్తుందా లేదా అని ఆలోచించాలన్నారు. కుల గణన చేయడం జాతికి నాయకత్వం వహిస్తున్న వారితో కమిటీ వేసుకుని వచ్చిన సారాంశాన్ని సీఎం రేవంత్‌కు నివేదిక రూపంలో అందజేయాలన్నారు. విద్య, ఉద్యోగాల ద్వారా కేవలం 15 శాతం మందికి అవకాశాలు దక్కుతాయనీ, మిగతా వరు ఆర్థి కంగా అభివృద్ధి చెందడానికి ప్రభుత్వమే యాభై శాతం సబ్సిడీతో లోన్లు ఇచ్చేవిధంగా చూస్తామన్నారు. ప్రతీ మనిషి సిద్ధాంతపరులం కావాలనీ, సంస్కారవంతులు కావాలనీ, అప్పుడే జాతి బాగు పడుతుందన్నారు.

# వన్డే సిరీస్ శ్రీలంక కైవసం

## 110 పరుగుల తేడాతో టీమిండియా ఓటమి



**కొలంబో, ఆగస్టు 8:** భారత్‌తో జరుగుతున్న వన్డే సిరీస్‌ను 2-0తో సొంతంచేసుకుని శ్రీలంక క్రికెట్ జట్టు చరిత్ర సృష్టించింది. 27 ఏళ్ల తర్వాత ద్వైపాక్షిక వన్డే సిరీస్‌లో భారత్‌ను ఓడించింది. 1997లో అర్జున రణతుంగ ఆధ్వర్యంలో శ్రీలంక 3-0తో టీమిండియాను అప్పట్లో ఓడించింది. బుధవారం జరిగిన మూడో వన్డేలో 110 పరుగుల తేడాతో గెలిచి ఈ ఫీట్ సొంతం చేసుకుంది. ఈ మ్యాచ్‌లో శ్రీలంక నిర్ణీత 50 ఓవర్లలో ఏడు వికెట్లనష్టానికి 248 పరుగులు చేస్తే భారత్ 26.1 ఓవర్లలో 138 పరుగులకు ఆలౌట్ అయింది. స్పిన్ ఉచ్చులో భారత్‌పడింది. పొట్టిసిరీస్‌లో శ్రీలంకను వణికించిన భారత్ జట్టు వన్డే సిరీస్‌లో తేలిపోయింది. వరుసగా రెండో మ్యాచ్‌లోకూడా ఓటమి చవిచూసింది. తొలి మ్యాచ్ ఇరువురుసమాన స్కోరుచేయడంతో టైగా ముగిసింది. ఇతరత్రా రెండు మ్యాచ్‌లు శ్రీలంక గెలుచుకోవడంతో శ్రీలంక సిరీస్‌ను కైవసం చేసుకుంది. ప్రపంచ శ్రేణి బాట్స్మన్లతోకూడిన భారత్ లంక స్పిన్నర్ల ధాటికికుదేలైంది. దునిత్ వెల్లలాగే 27 పరుగులిచ్చి ఏకంగా ఐదు వికెట్లు తీసాడు. రోహిత్‌సేన దీనితోమరోసారి పరాభవం ఏర్పడింది. దాంతో చరిత అసలంక నేతృత్వంలోని లంక 2-1 తేడాతో వన్డే సిరీస్ కైవసంచేసుకుంది. చివరిదైన మూడో వన్డేలో భారత బౌలర్లు శ్రీలంకను అద్భుతంగా కట్టడిచేసారు. అరంగేట్రం వీరుడు రియాన్‌పరాగ్ 54 పరుగులిచ్చి మూడు వికెట్లు తీసాడు.

ఓపెనర్లు అవిష్క ఫెర్నాండో 94, పథుం నిశాంక 45లు మంచి ఆరంభం ఇచ్చినా మిడిలార్డర్ చేతులేఎత్తేసింది. చివరిలో కుశాల్‌మెండిస్ 59, కమింద్‌మెండిస్ 23 నాటౌట్‌గా నిలిచారుజ. దాంతో శ్రీలంక పోరాడే స్కోరును చేసింది. భారత బౌలర్లలో రియాన్ పరాగ్3, కుల్దీప్ యాదవ్, సిరాజ్, అక్షర్‌పటేల్, వాషింగ్టన్ సుందర్‌లు తలో వికెట్ తీసారు.

# రుణ మాఫీలో చేతి వాటం

## 121 సంఘాల్లో అక్రమాలు

## 16 మంది సిఇఓ, కార్యదర్శుల సస్పెన్షన్

## 105 మందికి షోకాజ్ నోటీసులు

### అక్రమాలకు అడ్డగా సహకార సంఘాలు, బ్యాంకులు

### చర్యలకు ఉపక్రమించిన రాష్ట్ర సర్కార్

**హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త:** వ్యవసాయ రుణ మాఫీ ప్రక్రియలో అక్రమాలు, లోటుపాట్లు చోటు చేసుకున్నాయి. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రుణ మాఫీ పథకంతో అధికారులు చేసిన తప్పిదాలు, అక్రమాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. పలు ప్రాథమిక వ్యవసాయ, సహకార పరపతి సంఘాలు (పీఏసీఎస్), బ్యాంకుల్లో రుణ మాఫీ సొమ్ములు పక్కదారి పట్టించినట్లు వెల్లడైంది. రాష్ట్రంలోని 121 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలోన ఈ అక్రమాలు జరిగినట్లు సహకార శాఖ విచారణలో వెల్లడైంది. దీంతో 16 సంఘాలకు చెందిన సిఇఓ, కార్యదర్శులను సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకుంది. అంతేకాకుండా మరో 105 సంఘాలకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. వీటితో పాటు వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకునేందుకు ఉపక్రమించింది. కాగా రాష్ట్రంలోని పలు సంఘాల్లో పెద్ద ఎత్తున అవినీతి జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సహకార సంఘాల్లో రైతులు పంట రుణాలు తీసుకున్నారు. అయితే రుణం తీసుకున్న రైతుల స్థానంలో వేరే వారి పేర్లు ఉండటం, ఆధార్ కార్డు నెంబర్లు ఒకరకి బదులు మరొకరివి నమోదు చేయడం జరిగినట్లు తెలుస్తోంది. అలాగే వివిధ సొసైటీల్లో 2009లోనే మూసివేసిన రైతుల ఖాతాలో మళ్లీ అప్పు ఉన్నట్లు చూపించారు. అసలు ఎలాంటి అప్పు తీసుకోని వారి పేరు మీద సైతం ఎంతో కొంత అప్పు ఉన్నట్లు చూపించి కోట్లాది రూపాయలను పక్కదారి పట్టించినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వం నిర్ధేశించిన 2018 డిసెంబరు 12 నుండి 2023 డిసెంబరు 9వ తేదీ మధ్య కాలంలో తీసుకున్న రుణాలకు మాత్రమే మాఫీ వర్తించనుండగా, కొన్ని చోట్ల వాటికి సంబంధం లేకుండా మాఫీకి సంబంధించిన అర్హత ఉన్నట్లు జాబితాలు పంపించారు. వీరందరికీ రుణాలు మఫీకి క్లైమ్ చేశారు.

మరికొన్ని సంఘాల్లో కార్యదర్శులు అసలు, వడీని తప్పుగా లెక్కించి ఎక్కువ మొత్తాలకు మాఫీ చేసే ప్రయత్నం చేశారు. ఇంకొన్ని చోట్ల రైతులకు తెలియ కుండానే వారి పేర్లు రుణాలు తీసుకోవడమే కాకుండా ప్రభుత్వం అమలు చేసిన పంట రుణాల మాఫీ పథకంలో వాటిని రద్దు చేసి చేతి వాటానికి పాల్పడ్డారు. పలు చోట్ల వీటిపై గ్రీవన్ సెల్స్‌కు ఫిర్యాదులు రావడంతో రున మాఫీ అక్రమాల బాగోతాలు వెలుగులోకి వస్తున్నాయి. అంతేకా కుండా క్రాప్ రుణాలు తీసుకున్న పలువురు రైతులు వాటిని చెల్లించినప్పటికీ రికార్డుల్లో నమోదు చేయకుండా పెండింగ్‌లో పెటారు. అటువంటి వాటిని రుణ మాఫీలో రద్దు చేశారు. అయితే వీటన్నింటినీ సాంకేతిక లోపం వల్లే ఇవన్నీ జరిగినట్లు అధికారులు చెబుతుండటం విశేషం.

# రికార్డు స్థాయిలో స్వచ్ఛ- పచ్చదనం పనులు

**హైదరాబాద్, ఆగస్టు 7 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం జోరుగా కొనసాగుతోంది. గత మూడు రోజులుగా కొసాగుతున్న ఈన కార్యక్రమంలో ఇప్పటి వరకు లక్షల సంఖ్యలో మొక్కలు నాటారు. సోమవారం స్వచ్ఛదనం- పచ్చదనం ప్రారంభం కాగా బుధవారం సాయంత్రం వరకు 25.55లక్షల మెక్కలు నాటారు. 29, 102 కిలోమీటర్ల రహదారులలను శుభ్రపరిచారు. 18,599 కిలోమీటర్ల డ్రైనేజీ శుద్ధి చేశారు. 50వేల ప్రభుత్వ స్థలాలు కార్యలయాల్లో పారిశుధ్య నిర్వహణ చేపట్టారు. నీళ్ల నిలవకుండా 11.876 లోతట్టు ప్రాంతాలను చదును చేశారు.

మొదటి మూడు రోజుల్లోనే రికార్డు స్థాయిలో పనులు పూర్తవ్వగా మరో రెండు రోజులు పాటు ఈ కార్యక్రమాలు కొనసాగనున్నాయి.

# ఒక్కొక్క కార్పొరేట్ కంపెనీ ఒక్కో గ్రామాన్ని దత్తత తీసుకోవాలి

## మంత్రి సీతక్క.. సంసిద్ధత వ్యక్తం చేసిన ఐటి కంపెనీలు

**హైదరాబాద్, ఆగస్టు 8 ప్రభాతవార్త:** వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం కార్పొరేటర్ కంపెనీలు తమ వంతు సహకారం అందించాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. చివరి వరుసలలో ఉన్న వారి అభివృద్ధి కోసం సామాజిక బాధ్యతగా కంపెనీలు ముందుకు రావాలని కోరారు. ఒక్కో కార్పోరేట్ కంపెనీ ఒక్కో గ్రామాన్ని దత్తత ఈసుకుని అభివృద్ధి పరచాలన్నారు. హైదరాబాద్‌లోని ప్రజా భవన్‌లో మంత్రి సీతక్క సెర్ఫ్ సిఈఓ దివ్యాదేవరాజన్, ములుగు కలెక్టర్ దివాకర్‌లతో ఐటి దిగ్గ కంపెనీలైన మైక్రోసాఫ్ట్, ఇన్ఫోసిస్, కాగ్నిజెంట్, క్వాల్కమ్స్, బోష్, గ్రాన్యూల్ ఇండియా, టిసిఎస్, ఉషా, నిర్మాణ సంస్థలతో బుధవారం భేటి అయ్యారు.

# గైడ్‌కాస్ట్‌లో 2వ ఎపిసోడ్‌ను రిలీజ్ చేసిన నారాయణ

**హైదరాబాద్, ఆగస్టు 7 ప్రభాతవార్త:** విద్యార్థుల మానసిక ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టిసారించిన నారాయణ, గైడ్‌కాస్ట్‌లోని రెండవ ఎపిసోడ్‌ను యూట్యూబ్ వేదికగా విడుదల చేసింది. ఈ గైడ్‌కాస్ట్‌లో పిల్లల స్నేహాల విషయంలో తల్లి దండ్రుల పాత్ర? గొప్ప స్నేహాలు పెంపొందించడంపై తల్లిదండ్రులు ఎలా సహాయం చేయవచ్చు? అనే అంశాలపై చర్చించడం జరిగింది. ఈ గైడ్‌కాస్ట్‌లో ప్రముఖ సైకాలజీ నిపుణురాలు విజయలక్ష్మి తమ విలువైన అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ పిల్లల జీవితంలో స్నేహం పాత్రను సవివరంగా వివరించారు. స్నేహం అనేది ప్రతి ఒక్కరి జీవితంలో చాలా కీలకమైంది. తల్లిదండ్రులు తరువాత స్నేహితుల ప్రభావమే అధికంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. స్నేహంలో చాలా భావోద్వేగాలు ఇమిడి ఉంటాయన్నారు. కౌమారదశలో భావోద్వేగాలు తీవ్రత అధికంగా ఉంటుందన్నారు. యుక్తవయస్సు వచ్చే సరికి స్నేహబంధాలతో పాటు తోటి వారితోనూ సత్సంబంధాలు కలిగి ఉండటం తెలుసుకుంటారు. కొంత మంది పిల్లలు చాలా సులభంగా స్నేహితులను ఆకర్షిస్తారు. అయితే కొందరు మాత్రం స్నేహితులను సంపాదించుకోవటంలో కష్టపడుతుంటారు. పెరిగిన వాతావరణం, కుటుంబ నేపథ్యంలో, వ్యక్తిత్వం వంటి అనేక కారణాలు ఉండవచ్చు. మొదల స్నేహం అనేది అవసరం ప్రాతిపదికన ఏర్పడిన సమయంలో గడిచే కొద్ది నమ్మకం ప్రాతిపదికన దీర్ఘకాలం కొనసాగుతుందని పేర్కొన్నారు. కేవలం అవసరాల కోసం ఏర్పడిన స్నేహం కొద్ది రోజుల్లోనే మసకబారుతుందన్నారు. నమ్మకం విచ్చిన్నమైన సందర్భాలలో స్నేహం బంధం కొనసాగకపోవచ్చు. విద్యార్థుల్లో మానసిక ఉల్లాసాన్ని పెంపొదించడానికి నారాయణ దిశా కార్యక్రమాన్ని ప్రారంభించింది. 2017లో విజయ లక్ష్మి ఎంపే సైకాలజీ ఆధ్వర్యంలో మొదలైన ఈ కార్యక్రమం గణనీయమైన సేవలు అందిస్తోంది. 100 మందికిపైగామ మనస్తత్వవేత్తలతో 283 పాఠశాలలు, 279 కళాశాలల్లో దిశ సేవలు అందించింది. సంవత్సరానికి 3500 లకు పైగా విద్యార్థులతో ముఖాముఖీ చర్చలు నిర్వహించింది. గత సంవత్సరం 3,00,000 మంది విద్యార్థులకు మద్దతుగా నిలిచిందని. సుమారు 15,000 మందికి వ్యక్తిగతంగా సేవలు అందించారని నారాయణగ్రూప్ మేనేజింగ్ డైరక్టర్లు డా.పి. సింధూరనారాయణ, శరణి నారాయణలు తెలిపారు.

# దేశ ఆర్థిక వ్యవస్థలో గనుల పాత్ర కీలకం

## కేంద్రగనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి

### వచ్చే యేడాది ఏడు ఉత్తమ సంస్థలకు, ఏడు స్టార్ రేటింగ్ అందిస్తామని వెల్లడి

**హైదరాబాద్, ఆగస్టు 7 ప్రభాతవార్త:** దేశ ఆర్థికాభివృద్ధిలో గనుల రంగం పోషిస్తున్న పాత్ర కీలకమైందని రానున్న రోజుల్లో దేశం గనుల రంగంలో స్వయం సమృద్ధి సాధించే దిశగా మరింత కృషి జరగాలని కేంద్ర గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. దేశంలో ఎక్కువ సంఖ్యలో ఉపాధి కల్పిస్తున్నది మైనంగ్ పరిశ్రమ అన్నారు. బుధవారం ఢిల్లీలోని అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో దేశ వ్యాప్తంగా అత్యున్నత ప్రమాణాలతో సుస్థిరాభివృద్ధి నిబంధనలకు అనుగుణంగామైనింగ్ చేస్తున్న 68 సంస్థలకు కేంద్ర మంత్రి 5స్టార్ అవార్డుల ప్రధాన చేశారు. ఈ అవార్డులు అందుకున్న వారితో, తెలంగాణ నుంచి 5, ఆంధ్రప్రదేశ్ నుంచి 5మైనింగ్ సంస్థలున్నాయి. అనంతరం కేంద్రమంత్రి మాట్లాడుతూ అవార్డులు పొందిన వారందరీ హృదయపూర్వకంగా అభినందనీయమన్నారు. మైనింగ్ రంగంలో సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను చేరుకునేందుకు, పర్యావరణాన్ని కాపాడేందుకు పనిచేస్తున్న వారందరీ అభినం దనీయమన్నారు. కేంద్ర ప్రభుత్వం బాధ్యతన్నారు. ఈ అవా ర్డులు, మైనింగ్ రంగంలో చేస్తున్న కృషిని ప్రోత్సహిం చడానికేనని అన్నారు. ఈ వ్యవస్థను మరింత పటిష్టచేసేందుకు ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ హైదరాబాద్‌లో ఓ వర్క్‌షాప్ నిర్వహించాలని గుర్తుచేసిన కేంద్ర, ఈ కార్యక్రమంలో మైనింగ్ పరిశ్రమల ప్రతినిధులు ఇచ్చిన సూచనలు ఆధారంగా కొత్త నిబంధనను నిర్దేశించుకుని ముందకెళ్తున్నామన్నారు. మైనింగ్ రంగం, మంత్రిత్వశాఖ సమన్వయంతో పనిచేస్తూ దేశాభివృద్ధితో భాగస్వామ్యం కావాల్సిన అవసరం ఉందన్నారు. భారతదేశంలో అపారమైన ఖనిజ సామర్థ్య ఉందని, దీన్ని సద్వినియోగం చేసుకుంటూ ముందకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి ఆలోచన ప్రకారం, భారతదేశం ఈ రంగంలో స్వయం సమృద్ధిని సాధించాల్సిన అవసరం ఉందన్నారు.

## మంత్రి తుమ్మలతో జీఆర్‌ఎంబి చైర్మన్ సిన్హా భేటీ

**హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు చైర్మన్ ఎంకే సిన్హా భేటీ అయ్యారు. బుధవారం హైదరాబాద్‌లోని మంత్రి తుమ్మల నివాసంలో భేటీ అయిన సిన్హా సాగునీటి ప్రాజెక్టులు నీటి కేటాయింపులపై చర్చించారు. భద్రాద్రి జిల్లాలో భారీ వర్షాలకు తెగిన పెద్దవాగు ప్రాజెక్టు రీ డిజైన్‌తో పాటు మూడు గేట్లు నుంచి ఆరు గేట్లకు పెంచి 80వేల క్యూసెక్కుల ద్వారా నీరు విడుద లయ్యేలా పునర్నిర్మాణంచేయాలని కోరారు. అలాగే, గోదావరి జలాల్లో తెలంగాణ నీటివాటా హక్కులు కాపాడాలనీ, రాష్ట్ర వాటా హక్కులు కాపాడా లని రాష్ట్ర వాటాకు ఇబ్బందులు లేకుండా కేటాయింపులు అమలు చేయాలనీ, ఇరు రాష్ట్రాలకు ఎలాంటి నీటిసమస్యలు లేకుండా చూడాలని పేర్కొన్నారు. ఏటా భారీగా గోదావరిజలాల వృధాఅవుతున్నాయనీ, అలా కాకుండా తెలంగాణ విని యోగించుకునేలా ఎలాంటికార్యాచరణ చేపట్టవచ్చనే అంశాలపై చర్చించారు.

## 15న సీతారామ ప్రాజెక్టు ప్రారంభోత్సవం

### సమీక్షలో మంత్రి ఉత్తమ్ వెల్లడి

**హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త** :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెంలో నిర్మించిన సీతారామ ప్రాజెక్టును ఈనెల 15న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నట్లు రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. ఈమేరకు బుధవారం ప్రాజెక్టు ప్రారంభోత్సవ ఏర్పాట్లపై ఆశాఖ అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సంద ర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఆగస్టు 15న రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల అనంతరం హెలికాప్టర్ ద్వారా నేరుగా ఖమ్మం జిల్లా వైరాకు చేరుకుంటారని తెలిపారు. అక్కడే భోజనాలు పూర్తి చేసుకుని అనంతరం వైరాలో జరుగనున్న భారీ బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొంటారనీ ఆయన చెప్పారు.


**IN THE HON'BLE COURT OF THE II ADDL. DISTRICT JUDGE At Medchal, Medchal-Malkajgiri District O. S. No. 110 Of 2023**

In the matter of:
**Mrs. Ashaboina Laxmi** ...Plaintiff
Versus
**Mr. Chittaboina Bhikshapathi and Others** ...Defendants

To,
1). **Mrs. Ramapla Swapna,** D/o. Mr. B. Narsimha, aged about 45 years, Occ: Housewife, R/o. H.No.12-8-275-15-5, Govindapuram, Mettuguda, Secunderabad **(def no.2)**
2). **Mr. B. Vinod Kumar,** S/o. Mr. B. Narsimha, aged about 49 years, Occ: Business, R/o. H.No.3-7-527, Plot No. 27, Vinayak Nagar Colony, Musheerabad, Hyderabad **(def no.3)**
3). **Mr. Bala Nagaraju,** S/o. Mr. B. Narsimha, aged about 42 years, Occ: Service, R/o. H.No.LIG C-3/350, Laxmi Nilayam, 2nd Floor, Huda Complex, VTC Chandanagar, Sheer Lingampally, Hyderabad **(def no.4)**
4). **Mrs. P. Meerabai,** D/o. Late. Chittaboina Achhayya &W/o. Mr. P. Narsing Rao, Aged about 67 years, Occ: Housewife, R/o. 1-1-383/1/5, Gandhinagar, V.V. Giri Nagar, Hyderabad **(def no.5)**
5). **Miss. Chittaboina Gayathri,** D/o. Late. Chittaboina Ramesh, aged about 25 years, Occ: Student, R/o. H. No. 1-39, Pet Basheerabad, Qutubullapur, Medchal-Malkajgiri District **(def no.7)**
6). **Mr. G. Lachiraju,** S/o. Rama Raju, aged about 51 years, Occ: Business, R/o. H. No. 48, Vertex Privilege, Nizampet Village, Qutubullapur Mandal, Medchal-Malkajgiri District **(def no.11)**
7). **Mrs. G.V.G. Vineela,** D/o. Gadiraju Lachi Raju, aged about 25 years, Occ: Housewife, R/o. H.No.48, Vertex Privilege, Nizampet (V), Qutubullapur (M), Medchal-Malkajgiri Dist.**(def no.12)**
8). **Mr. D.V. Kishore Raju,** S/o. D. Shivaji Raju, aged about 37 years, Occ: Business, R/o. Plot No.301, G.L.R. Wind Word Residency, Nizampet (V), Quter Balapur (M), R.R. District **(def no.14)**
9). **Mr. M. Ankineedu Prasad,** S/o. Ch. Veeraiah, aged about 58 years, Occ: Advocate, R/o. Plot No.514 Mathrusri Nagar, Miyarpur, Serilingampally, Ranga Reddy District **(def no.18)**
10). **Mrs. I. Devi,** W/o. Venkat Raju, aged about 34 years, Occ: Housewife, R/o. H.No.1/C, 8-3-682, Vishal Tower, LIC Colony, Yellareddyguda, Khairatabad Hyderabad **(def no.21)**
11). **Mr. P.A. Venkata Varma,** S/o. Keshava Raju, aged about 29 years, Occ: Business, R/o. Flat No.402, Pavitra Residency, near old age home, Nizampet, Qutubullapur, Medchal-Malkajgiri District **(def no.22)**
12). **Mr. A. Satish,** S/o. A. Ramulu, aged about 37 years, Occ: Pvt Job, R/o. H. No. 7-1-396/B/1, Balkampet, S.R. Nagar, Hyderabad **(def no.23)**
13). **Mr. Vegesina Venkata Siva Naga Srinivasa Raju,** S/o. Naga Raju, aged about 40 years, Occ: Business, R/o. Flat no. 302, Pavitra Residency, Nizampet, Qutubullapur (M) Medchal- Malkajgiri District **(def no.28)**
14). **Mr. Sumit Kumar Patel,** S/o. Ghanshyam Prasad Patel, aged about 33 years, Occ: Service, R/o. Flat No. 309, Sai Shivaragha Tower, HUDA Trade Center, Serilingampally, Hyderabad **(def no.30)**
15). **Mr. Aleti Gangadhar,** S/o. Aleti Linganna, aged about 43 years, Occ; Agriculture, R/o. Hasakothur village & Post, Kammarpally Mandal, Nizamabad District **(def no.36)**
16). **Mr. Gaddam Linga Reddy,** S/o. Rajalingam, aged about 36 years, Occ; Agriculture, R/o. Hasakothur village & Post, Kammarpally Mandal, Nizamabad Dist. **(def no.37)**
17). **Mrs. Sampally Amrutha Varshini,** D/o. Rajeshwar Rao, aged about 25 years, Occ: Student, R/o. Flat No. 246, D1 Block, 6th floor, Kanthi Shikara Complex, Punjagutta, Hyderabad **(def no.38)**
18). **Mr. Kantheti Suryanarayana Raju,** S/o. Bhujanga raju, aged about 59 years, Occ: Business, R/o. H. No. 8-3-167/D/86, Kalyan Nagar, Hyderabad (def no.43)
19). **Mr. G.V.R. Vinod Varma,** S/o. G. Latchi Raju, aged about 28 years, Occ: Student, R/o. H. No. 2-39, Kallakaru Village, Kalla Manda,West Godavari District **(def no.44)**
20). **Mrs. Kantheti Naga Lakshmi,** W/o. K. Suryanarayana, aged about 54 years, Occ: Housewife, R/o. H.No.8-3-167/ D/ 86, Kalyan Nagar, Hyderabad **(def no.45)**
21). **Mr. D. Damodar Reddy,** S/o. Late. D. Koti Reddy, aged about 72 years, Occ: Business, R/o. H.No.8-2-293/JIII/564/A/16/4, Road No. 92, Jubilee Hills, Hyderabad **(def no.46)**
22). **Mr. Alluri Srinivasa Raju,** S/o. A. Ranga Raju, aged about 33 years, Occ: Pvt Job, R/o. H. No. 1-99, Surampurdi Village, **(def no.47)** Irgavaram Mandal, West Godavari District

Please take notice that above named plaintiffs have filed the above suit for Partition and Separate Possession.
Hence you are hereby summoned to appear in the said court either in person or by an Advocate on **19-08-2024 at 10.30 A.M.,** for filing any objections from any one and if no objections are received from any one, the matter will be decided on merits as per law.

"BY ORDER OF THE COURT"
**B. RANJITH KUMAR & J. SRINATH CHARY**
**(Advocates)**
**Counsel for Plaintiff**
R/o. H.No.6-6-269/79, Arunjyothi Colony, Gandhi Nagar, Hyderabad - 500080
**Tel No : 9652518957 & 7207456149**
**email: legalaidclinichyd@gmail.com**



తెలంగాణ ప్రభుత్వం
**పురపాలక సంఘ కార్యాలయము బాన్సువాడ, జిల్లా కామారెడ్డి**
నెం.యం.సి.బి/ఈ1/35/2023-24 తేది: 07.08.2024
ఇ-ప్రొక్యూర్‌మెంట్ షార్ట్ టెండర్ ప్రకటన
పురపాలక సంఘం బాన్సువాడ కమిషనర్ గారిచే ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫాం ద్వారా ఆన్‌లైన్ టెండర్ పిలవడం జరిగింది. 1) మొత్తం పనులు: 03, 2) పని వివరములు: బాన్సువాడ మునిసిపల్ పరిధిలో అభివృద్ధి పనుల నిమిత్తం రూ.7.68 లక్షలు, 3) బిడ్ డౌన్‌లోడ్ ప్రారంభ తేది మరియు సమయం: 08.08.2024 ఉ.11.00 గంటలకు, 4) బిడ్ డౌన్‌లోడ్ ముగింపు తేది మరియు సమయం: 19.08.2024 సా.4.00 గంటలకు, ఇతర వివరముల కొరకు http://tender.eprocurement.gov.in చూడగలరు మరియు కార్యాలయ పని వేళల యందు ఫోన్ నం.6305996373 నకు సంప్రదించగలరు.
**DIPR.No.2597-PP/CL/Advt/1/2024-25, తేది: 07.08.2024** సం/- కమిషనర్, పురపాలక సంఘం బాన్సువాడ

# 'స్వీటీ నాటీ క్రేజీ' లాంఛనంగా ప్రారంభం

త్రిగుణ్, శ్రీజిత ఘోష్ కాంబోలో అరుణ్ విజువల్స్ బ్యానర్‌మీద ఆర్.అరుణ్ నిర్మించిన చిత్రం 'స్వీటీ నాటీ క్రేజీ'. ఈ మూవీకి రాజశేఖర్.జి దర్శకత్వం వహించారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. బుధవారం నాడు అతిథుల సమక్షంలో ఈ చిత్రాన్ని లాంఛనంగా ప్రారంభించారు. త్రిగుణ్, శ్రీజిత ఘోష్, ఇనయ, రాధ, అలీ, రఘుబాబు, రవి, ప్రముఖ పాత్రల్లో నటించిన ఈ చిత్రాన్ని బుధవారం ప్రారంభించారు. ముహూర్తపు సన్నివేశానికి అలీ క్లాప్ కొట్టగా, దామోదర్ ప్రసాద్ స్క్రిప్ట్ అందచేయగా, బెక్కెం వేణుగోపాల్ దర్శకత్వంవహించారు. అనంతరం మీడియాతో హీరో త్రిగణ్ మాట్లాడుతూ, అరుణ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అరుణ్ విజువల్స్ మీద రాజశేఖర్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. శ్రీజిత, ఇనియలు ఇందులో మంచి పాత్రలుంటాయి. టైటిల్‌కు తగ్గట్టుగా స్వీటీ, నాటీ, క్రేజీలా ఉంటాయి. నాకు ఇంత వరకు కామెడీ చిత్రాలు బాగా వర్కౌట్ అయ్యాయి. కథతో మొదలైన నా ప్రయాణానికి మీడియావారు సపోర్ట్ అందించారు అని అన్నారు. నటుడు రఘుబాబు మాట్లాడుతూ, త్రిగుణ్ ద్విభాష చిత్రంగా ఈ మూవీని చేస్తున్నారు. తెలుగులో నేను నటిస్తున్నాను. తమిళంలో నాపాత్రను రవి చేస్తున్నారు. ఈ చిత్రం మంచి సక్సెస్ సాధిస్తుందని నమ్ముతున్నాను అని అన్నారు. నటుడు రవి మరియ మాట్లాడుతూ, తమిళంలో నేను ఎన్నో చిత్రాల్లో నటించాను. దర్శకత్వం వహించాను. ఖుషీ, నాని చిత్రాలకు కో డైరెక్టర్‌గా పనిచేశాను. ఇప్పుడు ఈచిత్రంలో నేను ఓమంచి పాత్రను పోషిస్తున్నాను అని అన్నారు. హీరోయిన్ ఇనియ మాట్లాడుతూ, నాకు తెలుగు అంతగా రాదు. ఈ సినిమా అయ్యేలోపు నేర్చుకుంటాను. ఇది నాకు 45వ సినిమా. ఇందులో నేను నందిని అనే మంచిపాత్రను చేస్తున్నాను. ఈ చిత్రంలో భాగమైనందుకు ఆనందంగా ఉంది అన్నారు. హీరోయిన్ రాధ మాట్లాడుతూ, నాకు ఇంత మంచి అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతలకు థాంక్స్. ఇనియతో నేను తమిళంలో చేశాను. త్రిగుణ్‌తో నటించడం ఆనందంగా ఉంది. ఇది నాకు రీఎంట్రీలా అనిపిస్తోంది. మా సినిమాను అందరూ ఆదరించండి అని అన్నారు. హీరోయిన్ శ్రీజిత్ ఘోష్ మాట్లాడుతూ, ఇలాంటి సినిమాలో నటిస్తుండడం మొదటి సారి. ఓ నటిగా అన్ని రకాల పాత్రలను, సినిమాలను చేయాలని ఈ చిత్రాన్ని ఎంచుకున్నాను.



# వయనాడ్ బాధితులకు ప్రభాస్ రూ.2కోట్ల విరాళం

సమాజంలో ఏ విపత్తు జరిగినా తక్షణమే స్పందిస్తుంటారు రెబెల్ స్టార్ ప్రభాస్. పెద్ద మనసుతో భారీగా విరాళం ఇస్తుంటారు. కేరళలోని వయనాడ్‌లో జరిగిన ప్రకృతి విపత్తు బాధితులకు ఆపన్న హస్తం అందించారు ప్రభాస్. కేరళలోని వయనాడ్ జిల్లాలో కొండ చరియలు విరిగిపడి వందలాది మంది ప్రాణాలు కోల్పోయిన ఘటన అందరినీ కలచివేస్తోంది. సహాయక చర్యల కోసం పలువురు సినీతారలు ముందుకొచ్చి ఆపన్నహస్తం అందిస్తున్నారు. వయనాడ్ బాధితుల సహాయార్థం కేరళ సిఎం రిలీఫ్ ఫండ్‌కు 2 కోట్ల రూపాయల విరాళం ఇస్తున్నట్లు ప్రకటించారు ప్రభాస్. దీనిపై సినీప్రియులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. టాలీవుడ్ నుంచి అంత మొత్తంలో విరాళాన్ని చెల్లించిన హీరో ఆయనే కావడం విశేషమని నెటిజన్లు అనుకుంటున్నారు. ఆయన గొప్ప మనసుని మెచ్చుకుంటున్నారు. వయనాడ్ ప్రజలకు తన ప్రగాఢ సానుభూతిని ప్రభాస్ తెలియచేసారు. ఈ కష్ట సమయంలో కేరళ ప్రజలు ధైర్యంగా ఉండాలని, వారికి మనమంతా అండగా ఉండాలని ప్రభాస్ కోరారు.





శ్రద్ధా కపూర్ నయా లుక్

# డబుల్ బ్లాక్ బస్టర్ 'డబుల్ ఇస్మార్ట్'

ఉస్తాద్ రామ్ పోతినేని, డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ డెడ్లీ కాంబినేషన్‌లో మోస్ట్-వెయిటెడ్ పాన్ ఇండియా మూవీ డబుల్ ఇస్మార్ట్. ఈ మూవీలో బాలీవుడ్ స్టార్ సంజయ్ దత్ పవర్ ఫుల్ క్యారెక్టర్ చేస్తున్నారు. పూరి కనెక్ట్స్ బ్యానర్‌పై పూరి జగన్నాథ్, ఛార్మి కౌర్ గ్రాండ్‌గా నిర్మించిన ఈ సినిమాలో రామ్ పోతినేనికి జోడీగా కావ్య థాపర్ నటించింది. డబుల్ ఇస్మార్ట్ ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం రోజున తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో హీరోయిన్ కావ్య థాపర్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.



హీరోయిన్ కావ్య థాపర్

**'డబుల్ ఇస్మార్ట్' ప్రాజెక్ట్‌లోకి ఎలా వచ్చారు?**

పూరి, ఛార్జిని కలిసి ఆడిషన్స్ ఇచ్చాను. నా ఆడిషన్ వారికి నచ్చింది. అయితే ఆ సమయంలో ఓ చిన్న యాక్సిడెంట్‌గా కారణంగా కాస్త వెయిట్‌పెరిగాను. కొంచెం వెయిట్ తగ్గమని చెప్పారు. రెండు నెలలు హార్డ్ వర్క్ చేసి వెయిట్ తగ్గాను. పూరి క్రియేట్ చేసిన క్యారెక్టర్‌కి ఫిట్ అయ్యాను అన్నారు.

**ఇందులో మీ క్యారెక్టర్ ఎలా ఉండబోతోంది?**

ఇందులో నా క్యారెక్టర్ చాలా బోల్డ్ అండ్ స్ట్రాంగ్‌గా ఉంటుంది. ఏదైనా సొంతంగా నేర్చుకునే అమ్మాయి. తను చాలా స్మార్ట్, అదే సమయంలో తనలో ఇన్నోసెన్స్ కూడా ఉంటుంది అన్నారు.

**రామ్‌తో డ్యాన్స్ చేయడం ఎలా అనిపించింది?**

అదొక బెస్ట్ ఎక్స్‌పీరియన్స్. సాంగ్ షూట్‌లో ఫస్ట్ డే మార్నింగ్ సిక్ అయ్యాను. చాలా ఎనర్జీ, పవర్ కావాల్సిన సాంగ్ అది అన్నారు.

**సంజయ్ దత్‌తో మీకు కాంబినేషన్ సీన్స్ ఉన్నాయి?** ఉన్నాయి. ఆయనతో వర్క్ చేయడం మైండ్ బ్లోయింగ్ ఎక్స్‌పీరియన్స్. ఆయన సినిమాలు చూస్తూ పెరిగాను అన్నారు.

**పూరి నుంచి ఎలాంటి విషయాలు నేర్చుకున్నారు?**

ఓర్పుగా ఉండడంతో పాటు చాలా విషయాలు ఆయన నుంచి నేర్చుకున్నాను. ఆయన విజన్ చాలా క్లియర్‌గా ఉంటుంది అన్నారు. **ఛార్మితో కలిసి వర్క్ చేయడం ఎలా అనిపించింది?**

ఛార్మి బాస్ లేడీ. నన్ను చాలా కేరింగ్‌గా చూసుకున్నారు. తను పవర్ హౌస్. చాలా ఫ్రెండ్లీగా ఉంటారు అన్నారు.

**ఇస్మార్ట్ శంకర్ పెద్ద హిట్ అయ్యింది. డబుల్ ఇస్మార్ట్ ఎలా ఉండబోతోంది?**

డబుల్ ఇస్మార్ట్ డబుల్ బ్లాక్ బస్టర్ ఉంది. ఇస్మార్ట్ శంకర్‌కి దీనికి కంపారిజన్ లేదు అన్నారు.

**డబుల్ ఇస్మార్ట్ మీ ఫేవరేట్ సాంగ్?** మార్ ముూత ఛోడ్ చింతా, స్టెప్పా మార్ నా ఫేవరేట్.

**డబుల్ ఇస్మార్ట్ హిందీలో కూడా రిలీజ్ అవుతుంది కదా నీ ఫీలింగ్ ఎలా ఉంది?**

డబుల్ ఇస్మార్ట్ స్ట్రయిట్‌గా హిందీలో రిలీజ్ కావడం చాలా ఎక్సయిటింగ్ ఉంది. ఇది నాకు చాలా స్పెషల్ మూవీ అన్నారు.

**ఎలాంటి క్యారెక్టర్స్ చేయాలని ఉంది?**

నాకు యాక్షన్ రోల్స్ చేయాలని ఉంది. యాక్షన్ చేయడం చాలాఇష్టం. అలాగే అద్వెంచరస్ మూవీ చేయాలని ఉంది.

# 'వీఎస్13' ప్రీ లుక్ రిలీజ్

మాస్ కా దాస్ విశ్వక్ సేన్ తన 13వ ప్రాజెక్ట్‌ను అనౌన్స్ చేశారు. దసరాతో భారీ బ్లాక్ బస్టర్ అందించిన ఎస్ఎల్‌వి సినిమాస్‌పై నిర్మాత సుధాకర్ చెరుకూరి ఈచిత్రాన్ని నిర్మించనున్నారు. బ్యానర్ నుంచి ప్రొడక్షన్ నం.8గా వస్తున్న ఈ చిత్రం గ్రాండ్ ప్రొడక్షన్ వాల్యూస్‌తో హై బడ్జెట్‌తో రూపొందనుంది. నూతన దర్శకుడు శ్రీధర్ గంటా రచన, దర్శకత్వం వహిస్తున్న వీఎస్ 13 విలేజ్ బ్యాక్ డ్రాప్‌లో సాగే యూనిక్ పొలిటికల్ యాక్షన్ డ్రామా. విశ్వక్ పవర్ ఫుల్ ఐపిఎస్ ఆఫీసర్‌గా ప్రీ లుక్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఫైర్ బ్యాక్ డ్రాప్‌లో ప్రజెంట్ చేసిన ఈ పోస్టర్ సినిమాపై క్యూరియాసిటీని క్రియేట్ చేసింది. ఎవ్రీ యాక్షన్ ఫైర్స్ ఎ రియాక్షన్ అనేది ఈ సినిమా ట్యాగ్‌లైన్. వీఎస్ 13లో టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. తంగలాన్ ఫేమ్ కిషోర్ కుమార్ సినిమాటోగ్రఫీని నిర్వహించనుండగా, కాంతార ఫేమ్ అజనీష్ లోక్‌నాథ్ సంగీతం సమకూర్చనున్నారు. తారాగణం: విశ్వక్ సేన్, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: శ్రీధర్ గంటా, నిర్మాత: సుధాకర్ చెరుకూరి, బ్యానర్: ఎస్ఎల్‌వి సినిమాస్ డివొపి: కిషోర్ కుమార్, సంగీతం: అజనీష్ లోక్‌నాథ్, పిఆర్‌వొ: వంశీ-శేఖర్.



# 'ధూం ధాం' ఫోర్త్ సింగిల్

చేతన్ కృష్ణ, హెబ్బా పటేల్ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా 'ధూం ధాం'. సాయి కుమార్, వెన్నెల కిషోర్, పృథ్వీరాజ్, గోపరాజు రమణ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఫ్రైడే ఫ్రేమ్ వర్క్స్ బ్యానర్‌పై ఎంఎస్ రామ్ కుమార్ నిర్మిస్తున్నారు. ధూం ధాం సినిమాను లవ్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా దర్శకుడు సాయి కిషోర్ మచ్చా రూపొందిస్తున్నారు. గోపీ మోహన్ స్టోరీ స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు. ఈ సినిమా వచ్చే నెలలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ధూం ధాం సినిమా మ్యూజికల్ ప్రమోషన్స్ సక్సెస్ ఫుల్‌గా సాగుతున్నాయి. ఇప్పటికే ఈ సినిమా నుంచి రిలీజ్ చేసిన 'మల్లె పూల టాక్సీ', 'మాయా సుందరి', 'టమాటో బుగ్గల పిల్ల'..పాటలు పాట చాట్ బస్టర్స్ అయ్యాయి. బుధవారం ధూం ధాం సినిమా ఫోర్త్ సింగిల్ కుందనాల బొమ్మను దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు విడుదల చేశారు. గోపీ సుందర్ మంచి బీట్‌తో కంపోజ్ చేసిన కుందనాల బొమ్మ పాటకు 'సరస్వతీ పుత్ర' రామజోగయ్య శాస్త్రి అందమైన సాహిత్యాన్ని అందించారు. సింగర్ శ్రీకృష్ణ పాడారు అందమైన కుందనాల బొమ్మరా అన్నమయ్య కీర్తనల్లే ఉందిరా..పద్ధతైన పారిజాత పువ్వురా నేనంటే ఇష్టమంటోందిరా అంటూ ఆకట్టుకునేలా సాగుతుంది పాట. నటీనటులు: చేతన్ కృష్ణ, హెబ్బా పటేల్, సాయి కుమార్, వెన్నెల కిషోర్, పృథ్వీరాజ్, గోపరాజు రమణ, శివన్నారాయణ, బెనర్జీ, సాయి శ్రీనివాస్, ప్రవీణ్, నవీన్ నేని, గిరిధర్, భద్రమ్ తదితరులు.



# ఆగస్టు 9న 'పాగల్ వర్సెస్ కాదల్'

విజయ్ శంకర్, విషిక హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా 'పాగల్ వర్సెస్ కాదల్'. ఈ చిత్రాన్ని శివత్రి ఫిలింస్ బ్యానర్‌పై పడ్డాన మన్మథరావు నిర్మిస్తున్నారు. రాజేశ్ ముదునూరి దర్శకత్వం వహిస్తున్నారు. బ్రహ్మాజీ, షకలక శంకర్, ప్రశాంత్ కూఛిబొట్ల, అనూహ్య సారిపల్లి ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన పాగల్ వర్సెస్ కాదల్ సినిమా ఈ నెల 9న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ నేపథ్యంలో చిత్ర ప్రీ రిలీజ్ మీట్‌ను హైదరాబాద్ ఫిలింఛాంబర్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హీరో విజయ్ శంకర్ మాట్లాడుతూ, మీడియా మిత్రులకు నమస్కారం. మా పాగల్ వర్సెస్ కాదల్ సినిమా ప్రెస్ మీట్‌కు వచ్చినందుకు థాంక్స్. ఈ సినిమా రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా మీ ముందుకు వస్తోంది. ఈ సినిమాలో నేను కార్తీక్ అనే క్యారెక్టర్‌లో నటిస్తున్నాను. కార్తీక్ ఇన్నోసెంట్ అబ్బాయి. తన ప్రేయసి ప్రియతో ఇబ్బందులు పడుతుంటాడు. పాగల్ వర్సెస్ కాదల్ సినిమా ప్రేమలో ఉన్న ప్రతి లవర్ రిలేట్ చేసుకునేలా ఉంటుంది. ప్రియ పాత్రలో విషిక అద్భుతంగా నటించింది. ఈ నెల 9న థియేటర్స్‌లోకి వస్తున్న మా చిత్రాన్ని ఆదరిస్తారని కోరుకుంటున్నా అన్నారు. హీరోయిన్ విషిక మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. పాగల్ వర్సెస్ కాదల్ సినిమాలో నేను ప్రియ అనే క్యారెక్టర్‌లో నటిస్తున్నాను. బాయ్ ఫ్రెండ్‌ను తన తన అనుమానంతో ఇబ్బందులు పెడుతుంటుంది. నా క్యారెక్టర్ చూసి మేము బాయ్ ఫ్రెండ్స్‌ను ఇంత ఇబ్బంది పెట్టం అని అమ్మాయిలు అనుకుంటారు. నేను నటించిన కమిటీ కుర్రాళ్లు సినిమాతో పాటు పాగల్ వర్సెస్ కాదల్ కూడా ఒకే డేట్‌కు ఈ నెల 9న రిలీజ్ అవుతున్నాయి. నా కెరీర్‌లో మర్చిపోలేని సందర్భం ఇది. మా పాగల్ వర్సెస్ కాదల్ సినిమాను ఆదరిస్తారని కోరుకుంటున్నా అని అన్నారు. నటీనటులు: విజయ్ శంకర్, విషిక, బ్రహ్మాజీ, షకలక శంకర్, ప్రశాంత్ కూఛిబొట్ల, అనూహ్య సారిపల్లి, ఆద్విక్ బండారు తదితరులు.



# 'తెలుసు కదా' రెగ్యులర్ షూటింగ్ షురూ

స్టార్ బాయ్ సిద్దు జొన్నలగడ్డ టిల్లు స్క్వేర్ సెన్సేషనల్ బ్లాక్‌బస్టర్ సక్సెస్ తర్వాత తన నెక్స్ట్ ప్రాజెక్ట్ తెలుగు కదాతో అలరించబోతున్నారు. ప్రముఖ స్టైలిస్ట్ నీరజ కోన ఈ మూవీతో డైరెక్టర్‌గా డెబ్యు చేస్తున్నారు. నీరజ కోన, సిద్దు స్టార్‌డమ్‌ను దృష్టిలో ఉంచుకుని పర్ఫెక్ట్ స్క్రిప్ట్‌ను రెడీ చేశారు. టాప్ ప్రొడక్షన్ వాల్యూస్‌తో సినిమాలని నిర్మించే పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తున్న తెలుసు కదా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభమైంది. ఇది 30 రోజుల పాటు సాగే క్రూషియల్ షెడ్యూల్. ఇందులో టాకీ సీన్స్, మ్యూజిక్ నంబర్స్ షూట్ చేస్తున్నారు. రాశీ ఖన్నా మొదటి రోజు షూటింగ్‌లో సిద్దూతో కలిసి జాయిన్ అయింది. ఈ చిత్రంలో శ్రీనిధి శెట్టి మరో హీరోయిన్‌గా నటిస్తుండగా, వైవా హర్ష ఒక ముఖ్యమైన పాత్రను పోషిస్తున్నారు. సిద్ధూ జొన్నలగడ్డ తన పాత్ర కోసం స్టైలిష్ మేకోవర్ కావడం, ఇంటెన్స్ ప్రీ-ప్రొడక్షన్ మూవీ గ్రాండ్ ప్రొడక్షన్ స్టాండర్డ్స్‌ను సూచిస్తుంది. నిర్మాత టిజి విశ్వప్రసాద్ ఈ సినిమాని హై బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో టాప్ టెక్నీషియన్లు పని చేస్తున్నారు. థమన్ ఎస్ సంగీతం అందించగా, జ్ఞాన శేఖర్ బాబా సినిమాటోగ్రఫీని హ్యాండిల్ చేస్తున్నారు. నేషనల్ అవార్డ్ విన్నింగ్ టెక్నీషియన్ నవీన్ నూలి ఎడిటర్. బిజి ప్రొడక్షన్ డిజైనర్లలో ఒకరైన అవినాష్ కొల్లా ఈ చిత్రానికి ప్రొడక్షన్ డిజైనర్. శీతల్‌శర్మ కాస్ట్యూమ్స్ డిజైన్ చేస్తున్నారు. నటీనటులు: సిద్దు జొన్నలగడ్డ, రాశి ఖన్నా, శ్రీనిధి శెట్టి, వైవా హర్ష.



# 'మోడరన్ మాస్టర్స్' ఎస్ఎస్ రాజమౌళి

శాంతినివాసం సీరియల్ నుంచి ఆస్కార్ గెలుపు వరకు దర్శకధీరుడు రాజమౌళి అద్భుత సినీ ప్రయాణం చేస్తున్నారు. ఆయన కెరీర్‌లోని ముఖ్య ఘట్టాలకు అద్దం పట్టేలా ప్రముఖ ఓటిటి సంస్థ నెట్ ఫ్లిక్స్ మోడరన్ మాస్టర్స్ డాక్యుమెంటరీ రూపొందించింది. ఈ నెల 2వ తేదీ నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతున్న మోడరన్ మాస్టర్స్ ప్రేక్షకుల్ని మెస్మరైజ్ చేస్తోంది. కెరీర్ ప్రారంభంలో ఒక ప్యాషనేట్ యంగ్ డైరెక్టర్‌గా, ఆ తర్వాత లార్జర్ దేన్ లైఫ్ మూవీస్ తెరపైకి తీసుకొచ్చిన బిగ్ డైరెక్టర్‌గా, ఆర్ఆర్ఆర్‌తో ఆస్కార్ గెలిచి అంతర్జాతీయంగా ఫేమ్ తెచ్చుకున్న మోస్ట్ సెలబ్రేటెడ్ ఇండియన్ డైరెక్టర్‌గా రాజమౌళి కెరీర్‌లోని ప్రతి దశను అందంగా చూపించింది మోడరన్ మాస్టర్స్. అప్లాజ్ ఎంటర్‌టైన్ మెంట్, ఫిల్మ్ కంపానియన్ ఈ సిరీస్‌ను నిర్మించాయి. రాఘవ్ కన్నా దర్శకత్వం వహించారు. మోడరన్ మాస్టర్స్‌లో సినిమా మేకింగ్ పట్ల ఎస్ఎస్ రాజమౌళి ప్రత్యేకత, అంకితభావం గురించి ప్రభాస్, ఎన్టీఆర్, రామ్ చరణ్, రానా, బాలీవుడ్ డైరెక్టర్ కరణ్ జోహార్, హాలీవుడ్ ఫేమస్ ఫిల్మ్ మేకర్స్ రూసో బ్రదర్స్, జేమ్స్ కామెరూన్ చెబుతూ ప్రశంసలు అందచేశారు.



# ఆమె సేవలను 'బ్రిక్స్' మెచ్చింది !




**వారిది విశాఖపట్నం నాన్న రెహమాన్ లారీ డ్రైవర్, అమ్మ మదీనాబీబీ చికెన్ దుకాణం నడుపుతారు. పేద కుటుంబం నిరక్ష్యరాస్యులు అయినా ఆ తల్లిదండ్రులు ఎక్కడా వెనకడుగు వేయలేదు. పిల్లలను బాగా చదువుకోవాలని ప్రోత్సహించారు..** వారి కృషి ఊరికే పోలేదు. కుమార్తెల్లో ఒకరైన ఆయేషా ఆ కుటుంబప్రతిష్ఠను మరో స్థాయికి తీసుకెళ్లారు. బ్రిక్స్ దేశాల యూత్ సమ్మిట్లో పాల్గొని అందరి ప్రశంసలందుకున్నారు. తన ప్రస్థానం గురించి అడిగితే ఆమె ఇలా చెబుతారు..

మేం ముగ్గురమ్మాయిలం. అమ్మ నాన్న చదువుకోలేదు. మాకు సొంతిల్లు కూడా లేదు. కానీ నాన్న మమ్మల్ని చదువుకోవాలని నిరంతరం ప్రోత్సహించేవారు. ప్రభుత్వ స్కూళ్లలోనేచదివినా మాకు ఎలాంటిలోటూ రానిచేనచవారు కాదు. పెద్దక బిటెక్, రెండో అక్క ఎంబిఎ చదివారు. నేను విసయనగరం కేంద్రీయ గిరిజన విశ్వ విద్యాలయంలో పిజి చదివా. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఆర్గానిక్ కెమిస్ట్రీలో పిహెచ్‌డి సీటు సాధించా. అంత పెద్ద చదువులు చదివించలేని అమ్మానాన్నలను కష్టపెట్టలేక ఫెలోసిప్‌తో సర్దుకుంటానని వారికి చెప్పి వచ్చా. అన్నట్లుగానే ఇప్పటికీ ఇంటి నుంచి డబ్బులు తీసుకోలేదు. నా ఫెలోసిప్ డబ్బులనే సరిపెట్టుకున్నా.

పిహెచ్‌డి చేస్తున్నప్పుడే విద్యార్థి రాజకీయాల్లో ప్రవేశించాను దానికో నేపథ్యం ఉంది. డిగ్రీ చదువుతున్న సమయంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ నిలిచిపోతే ఎబివిపి కార్యకర్తలు మా తరఫున పోరాడారు. నాకూ అలా అందరి తరఫున నిలబడాలని, నాయకురాలిగా ఎదగాలని అనిపించేది. సెంట్రల్ యూనివర్సిటీకి వచ్చాక దానికో రూపం వచ్చింది. ఎబివిపి సభ్యత్వం తీసుకుని సంస్థాగత కార్యక్రమాల్లో విస్తృతంగా పాల్గొనేదాన్ని. హెచ్‌సియూలో ఎబివిపిలో చేరిన ఏకైక ముస్లిం అమ్మాయిని నేనే. చదువుకుంటూనే యూనివర్సిటీ తరఫున పలు సామాజిక సేవా కార్యకలాపాల్లో పాల్గొన్నాను. మానవ హక్కులు, రుతుక్రమం సమయంలో పాటించాల్సిన శుభ్రత గురించి మురికివాడల్లో ప్రచారం చేశాను. మహిళా సాధికారత కోసం మిషన్ సహస్రి కింద పలు కార్యక్రమాల్లో పాల్గొన్నాను. అటు చదువునూ ఎక్కడా నిర్లక్ష్యం చేయలేదు. ఇటీవల రష్యాలో జరిగిన బ్రిక్స్ సదస్సుకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి నేను మాత్రమే ఎంపికయ్యాను. యూత్ కమ్యూనిటీ సర్వీసెస్, వాలంటరీ వర్క్‌లపై నన్ను బ్రిక్స్ సదస్సు అభినదించింది. వివిధ విషయాలపై నా ప్రతిపాదనలను కేంద్ర మంత్రి రక్షా ఖాడ్సే కూడా ప్రశంసించారు. ఇంట్లో ముగ్గురూ ఆడపిల్లలే.. ఒక్క కొడుకు లేడని తలోకరకంగా మాట్లాడేవారు వాటిని పట్టించుకోకుండా నాన్న ప్రోత్సహించేవారు. సొంతంగా ఎన్జీవో ఏర్పాటుచేయాలని పిహెచ్‌డిలో చేరినప్పుడే నిశ్చయించుకున్నా.

# ఓటమి ఎరుగని నేత హసీనా..

**షేక్ హసీనా.. ప్రస్తుతం ప్రపంచమంతా వినిపిస్తోన్న పేరు. బంగ్లా జాతిపిత కూతురుగా ప్రపంచంలోనే అత్యధిక కాలం ఏలిన మహిళా దేశానేతగా. బంగ్లాదేశ్‌ను అభివృద్ధి పథంలో నడిపించిన ఐరన్ లేడీగా.. ఎన్నో కీర్తికిరీటాల్ని సొంతం చేసుకున్న నాయకురాలు. నాన్న నమ్మిన్న సిద్ధాంతాలకు కట్టుబడి.. స్వదేశం కోసం ఆమె అలుపెరుగని పోరాటమే చేశారు!**



అది ఆగస్టు 15, 1975 ఢాకా నగరం అప్పుడే నిద్రలేస్తోంది. ఆకస్మాత్తుగా బుల్లెట్ల శబ్దం. అదెక్కడో కాదు, బంగ్లాదేశ్ ప్రధాని షేక్ ముజిబుర్ రెహమాన్ వ్యక్తిగత నివాసంలోనే. ఆర్మీ ఇంటిని చుట్టుముట్టిందని ఆ కుటుంబానికి అర్థమైంది. అంతా ఒక గదిలో దాక్కున్నారు. కాల్పులు నిలిచిపోయాయనుకుని ఆయన బయటకు వచ్చారు. వెంటనే ఆర్మీ అధికారులు ఆయన్ని చుట్టుముట్టి, బుల్లెట్ల వర్షం కురింపిచారు. 18 తూటాలు శరీరాన్ని ఛిద్రం చేశాయి. ముజిబుర్ రక్తపు మడుగులో పడిపోయారు. కుటుంబంలో అందరూ చనిపోయారు. కానీ, ఈ మారణకాండ నుంచి ఆయన ఇద్దరు కూతుళ్లు తప్పించుకున్నారు. ఎందుకంటే వాళ్లిద్దరూ అప్పుడు జర్మనీలో ఉన్నారు. వారిలో ఒకరే బంగ్లా మాజీ ప్రధాని షేక్ హసీనా. బంగ్లాదేశ్ రాయబారి, తన కుటుంబ మరణవార్త వినిపించిన వెంటనే ఆమె దిగ్భ్రాంతికి గురయ్యారు. అప్పటి నుంచీ హసీనా జీవితం మారిపోయింది. అలాంటి పరిస్థితుల నుంచి బంగ్లా ప్రధాని అయ్యేవరకూ ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు హసీనా. ఐదుగురు పిల్లల్లో పెద్దవారు హసీనా. 1947లో తూర్పు పాకిస్థాన్ (ప్రస్తుత బంగ్లాదేశ్)లో జన్మించారు. తండ్రి అప్పటికే రాజకీయనాయకుడు. బంగ్లాదేశ్ విముక్తి పోరాటంలో చురుగ్గా ఉండేవారు. దీంతో పాకిస్థాన్ ప్రభుత్వం అనేకసార్లు ఆయన్ని అరెస్టు చేసింది. అందుకే హసీనా, ఆమె తోబుట్టువులకు అందరి పిల్లల్లా నాన్నతో కూర్చొని సరదాగా కబుర్లు చెప్పే అనుభూతులే లేవు. తండ్రి ముజిబుర్, పాకిస్థానీ డిక్టేటర్ల గురించి చెప్పిన విషయాలూ, ఆయన్ను జైలుపాలు చేయడం..లాంటి పరిస్థితులు చిన్నారి హసీనాను ఆలోచింపజేసేవి. పాకిస్థాన్ మీద వ్యతిరేకతను పెంచాయి. ఢాకా యూనివర్సిటీలో చదువుకునే రోజుల్లోనే రాజకీయాల్లో చురుగ్గా ఉండేవారు హసీనా. 1967లో న్యూక్లియర్ సైంటిస్ట్ వాజీద్ మియాను పెళ్లి చేసుకున్నారు. వీరికి ఇద్దరు పిల్లలు. అప్పటికి బంగ్లాదేశ్ ఉద్యమం మరింత బలం పుంజుకుని 1971లో భారత్ సాయంతో బంగ్లా స్వతంత్ర దేశంగా ఏర్పడింది. .. ద్వేషం పెంచుకోలేదు!.. నాన్న బంగ్లా అధ్యక్షుడు అయ్యారు. అంతా బావుంది కదా అనుకుని జర్మనీలో ఉననన భర్త దగ్గరకు వెళ్లిపోయారు హసీనా. 1975 జులైలో కుటుంబమంతా తనను చూడ్డానికీ వచ్చారు. అయితే, అదే వాళ్ల చివరి చూపని అనుకోలేదామె. తరవాత నెలరోజులకే కుటుంబమంతా చనిపోయారన్న వార్త విన్నారు. తండ్రి మృత్యుబడిలోకి జరిగిపోయిన ఆ రాత్రి ఆమెకు ఎప్పటికీ పీడకలే. కానీ ఆమె దాన్నే తలచుకుంటూ కుమిలిపోలేదు. అది జరిగిన కొద్ది రోజులకే హసీనా ఢిల్లీ వచ్చి ప్రధాని ఇందిరాగాంధీని కలిశారు. భారత్‌లో ఆరేళ్ల నివసించారు. ఢాకాలో సైన్యం దేశాన్ని చేతుల్లోకి తీసుకుంది. దాంతో ఆమెకు ఇంటికి వెళ్లడమూ కష్టమైంది. కానీ ఎన్నో సంప్రదింపులతో ప్రపంచ దేశాల మద్దతు కూడగట్టగలిగారు హసీనా. కుటుంబన్ని పొట్టనబెట్టుకున్న సమాజాన్ని ద్వేషించకుండా.. ఆ దేశానికే సేవ చేసేందుకు.. 1981లో నాన్న స్థాపించిన పార్టీ అవామీ లీగ్‌కు అధ్యక్షురాలిగా ఎన్నికయ్యారు. వేలమంది ప్రజలు ఎయిర్‌పోర్టు నుంచి ఇంటి వరకూ ఆమెకు స్వాగతం పలికారు. 15 పార్టీలను కూడగట్టి మిలిటరీ రెజీమ్‌కు వ్యతిరేకంగా నిరసనలు చేశారు. 1983లో ఆర్మీ ఢాకా యూనివర్సిటీలోకి ప్రవేశించి విద్యార్థుల మీద కాల్పులు జరిపింది. దానికి వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహిస్తోన్న హసీనాను ఆర్మీ కళ్లకు గంతలు కట్టి మరీ కస్టడీలోకి తీసుకుంది. ఇలాంటి పరిస్థితులు నిత్యం జరిగేవి. ఇలా ఎన్నో నిర్బంధనలు.. 19 సార్లు హత్యాయత్నాలూ.. హసీనాను ఏమీ చేయలేకపోయాయి. 1996లో మొదటిసారి ప్రధాని అయ్యారామె ఆ తరవాత కథ మారింది. 2008 2014,2019, 2024 ఎన్నికల్లో వరుసగా నాలుగుసార్లు మొత్తం ఐదు పర్యాయాలు ప్రధానిగా వ్యవహరించి ప్రపంచంలోనే ఎక్కువకాలం పాలించిన మహిళగానూ చరిత్ర సృష్టించారు. అనేక సంస్కరణలలతో దేశ ఆర్థిక రంగాన్ని కొత్త పుంతలు తొక్కించారు. ప్రభుత్వ సృష్టించారు. అనేక సంస్కరణలతో దేశ ఆర్థిక రంగాన్ని కొత్త పుంతలు తొక్కించారు. ప్రభుత్వ విధానల్లో మిలిటరీ జోక్యం కల్పించుకోకుండా చేశారు. తండ్రి నుంచి నేర్చుకున్న లౌకికవాదాన్ని ప్రోత్సహిస్తూ మైనారిటీల మద్దతునీ దక్కించుకున్నారు. కానీ అప్పట్లో తండ్రి తెచ్చిన రిజర్వేషన్లే.. నేడు ఆమెను గద్దె దిగేలా.. చివరికి దేశాన్నీ వీడేలా చేయడం బాధాకరం.

# ఆకట్టుకునే ముత్యాల చోకర్





















శ్రావణంలో పూజలు, పెళ్లిళ్ల, వ్రతాలు..చాలానే ఉంటాయి. ఈ సందర్భాల్లో పట్టు చీరలు కట్టి నిండుగ అనిపించాలని ఎవరు కోరుకోరు చెప్పండి. ఇలాంటప్పుడు మెడలో చోకర్ పెడితే ఆ కళే వేరు. అయితే నిన్న మొన్నటిలా బంగారంతో చేసినవీ, ఆడంబరంగా కనిపించేవి కోరుకోవడం లేదు ఈ తరం అమ్మాయిలు. సింపుల్‌గా ఉండాలి. స్టైలిష్‌గా కనిపించాలి అంటున్నారు. కాలాన్ని బట్టి దుస్తులు, చాక్సె సరీల్లోనే.. నగల్లోనూ ఫ్యాషన్లు ఎప్పటికప్పుడు మారిపోతూ ఉంటాయి. అలాంటి అందం తెచ్చే వాటిల్లో ముత్యాలది ప్రత్యేపాత్ర. అందుకే వీటితో చేసిన చోకర్లు ఇప్పుడు ట్రెండింగ్‌లోకి వచ్చాయి. పండగ అయినా వేడుక అయినా.. ఇదొక్కటి మెడలో పెట్టుకుంటే చాలు.. మెరిసిపోవచ్చు. మధ్యలో చిన్న పెండెంట్.. చుట్టూ ముత్యాలు ముఖాన్ని చంద్రబింబంలా మెరిపిస్తాయి. వాటిని ఓ సారి మీరు చూసేయండి.

# జలుబుకు శొంఠి మంచి మందు



వర్షాలు పడుతున్నాయి. ఈ ముసురుకి జలుబు, దగ్గు, జ్వరం.. ఇట్టే వచ్చేస్తుంటాయి. వీటితో పాటు అజీర్తి, వికారం వంటి వాటిని త్వరగా తగ్గించడానికి శొంఠి చక్కటి పరిష్కారం. ఇది మరెన్నో ఆరోగ్య ప్రయోజనాలనూ అందిస్తుంది. అవేంటో? ఇంతకీ దీన్ని ఎలా వాడాలో చూద్దామా..

ఆగని తుమ్ములు, జ్వరం వచ్చిన భావన.. ఏపనీ చేయనివ్వవు. ఇలాంటప్పుడు శొంఠిపొడికి చిటికెడు బెల్లం ముక్క కలిపి రోజూ తిని చూడండి. జలుబు పరారవుతుంది. లేదంటే చిన్న శొంఠి ముక్క, రెడు లవగంగాలు, కాస్త పసుపు, ఉప్పు నీళ్లల్లో వేసి మురిగించి, గోరువెచ్చగా ఉన్నప్పుడు తాగితే సరి. గొంతు గరగర తగ్గుతుంది.

- ఈ కాలంలో అన్నం తినేటప్పుడు మొదటి ముద్దలో కాస్త శొంఠి పొడి, ఆవునెయ్యి కలిపి తినండి ఇది జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. అజీర్తిని పోగొట్టి, ఆకలిని పుట్టిస్తుంది.
- వేడి నీళ్లల్లో శొంఠి పొడిని కలిపి మరగించి, అరచెంచా తేనె కలిపి తాగితే, ఇది శరీరంలోని కొలెస్ట్రాల్‌ని తగ్గిస్తుంది. వ్యాధినిరోధక శక్తిని పెంచుతుంది.
- రోజు రాత్రిపూట వేడి పాలల్లో కాస్త శొంఠి పొడి పావు చెంచా చక్కెర కలిపి తాగండి మూత్రాశయ ఇబ్బందులు తగ్గుముఖం పడతాయి.

**చెలి చిట్కా**

గుండె నొప్పి వున్నచోట 200 గ్రాములు దురదగుండాకు ముద్దవేసి నొప్పి వున్నచోట పెట్టే ఇత్తడి చెంబులో వేడిబొగ్గులు వేసి కాపడం పెడితే గుండెనొప్పి కొన్ని సం॥ల వరకు అగుపడదు. మోకాలు నొప్పులకు కూడా ఈ వైద్యం పనిచేయును.

# అతినిద్ర ఆరోగ్యానికి హాని





**ఎన్.బి.సుధాకర్‌రెడ్డి**
**సైకాలజిస్టు**

**ప్రశ్న : మా అమ్మాయి ఎప్పుడు పడితే అప్పుడు నిద్ర పోతోంది. నిద్ర చోటెరగదు అన్నట్టు ఎక్కడ పడితే అక్కడ నిద్రపోతోంది. ఏడాది క్రితం బిటెక్ పూర్తి చేసింది. ఉద్యోగ ప్రయత్నాలు చేస్తోంది. మంచి సంబంధం చూసి పెళ్లి చేద్దామనుకుంటున్నాము. అయితే ఆమె నిద్రతీరు చూసి భయం వేస్తుంది పెళ్లయిన తరువాత కూడ ఇలా నిద్రపోతే అత్తమామలు, భర్తతో గొడవ తప్పదన్న ఆందోళన కలుగుతోంది. రాత్రి పది పదకొండు గంటలకు పడుకుని ఉదయం పది తరువాత లేస్తుంది. నిక్కి నీలిగి గంట తరువాత స్నానం చేస్తుంది. టిఫిన్ తిన్న తరువాత మళ్లీ గదిలోకి వెళ్లి పడుకుంటుంది. రెండుకో, మూడుకో లేచి భోజనం చేస్తుంది. అలాగే ప్రయాణ సమయంలో బస్సు కారు, రైలు ఏది ఎక్కినా ఎక్కువ సమయం నిద్రపోతుంది. ఈ మధ్య కాలంలో బరువు బాగా పెరిగింది. అప్పుడప్పుడు వెన్నునొప్పి, మెడనొప్పి అంటూ అమ్మమ్మ వద్ద మసాజ్ చేయించుకుంటుంది. నీరసం, అలసటకు గురవుతున్నది. ఒక్కోసారి తలనొప్పితో బాధపడుతోంది. పని పాటా లేకుండా తిని నిద్రపోవడం మంచిది కాదంటే వినడం లేదు. అతి నిద్రాలోలురు తెలివిలేని మూర్ఖులు అన్నట్టు ఆమె తెలివి తక్కువగా వ్యవహరిస్తోంది. రోజు ఉదయమే లేచి ఇంటి పనులు నేర్చుకోమంటే ససేమిరా అంటోంది. పరుగులు తీయవలసిన 22 ఏళ్ళ వయస్సులో ఆమె ఇలా వ్యవహ రించడం ఏమిటో అర్థం కాలేదు. ఇది కూడ ఏదైనా రుగ్మతా? దీని నుంచి బయట పడే మార్గం ఉందా తెలపగలరు.**

**- ఒక సోదరి, శ్రీకాళహస్తి**

**జవాబు:** కొందరు అనారోగ్య సమస్యల వల్ల అతిగా నిద్ర పోతుంటారు. కళ్ళు తిరగడం, చెవిలో హోరు ఉన్న కొందరు ఎక్కువగా పడుకోవడం జరుగుతుంది. కొంతమందిలో మానసిక ఒత్తిడి, డిప్రెషన్ అతి నిద్రకు దారి తీస్తుంది. నిరాశ, నిస్పృహ, సోమరితనం, బద్ధకం, అధిక బరువు ఉన్నవారిలో కొందరు ఎక్కువగా నిద్ర పోతుంటారు. అలా కాకుండా పని పాటా లేకుండా నిద్ర అలవాటు చేసుకున్న వారిలో శారీరక,మానసిక రుగ్మతలు తలెత్తే అవకాశాలు ఉన్నాయి. శరీరానికి ఆహారంతో పాటు నిద్ర విశ్రాంతి అవసరం. నిద్ర మన ఆరోగ్యాన్ని ఎన్నో రకాలుగా కాపాడుతుంది. ఇప్పటి ఉరుకులు, పరుగుల జీవితంలో చాలమంది తగినంత నిద్రలేక రుగ్మతల బారిన పడుతున్నారు. అయితే అతిగా నిద్ర నిద్రించడం కూడా ఆరోగ్యానికి హానికరంగా పరిణమిస్తుంది. రోజుకు ఏడు నుంచి తొమ్మిది గంటల నిద్ర అవసరం. ఆరు గంటలకంటే తక్కువ నిద్రపోతే సమస్యలు తప్పవు. అలాగే రోజుకు 10 గంటల కన్నా అధికంగా నిద్ర పోయినా ముప్పే అంటున్నారు నిపుణులు. అతి నిద్రవల్ల శరీరం చైతన్యం కోల్పోతుంది. చురుకుదనం తగ్గిపోతుంది. వెన్నునొప్పి, తలనొప్పి కండరాల నొప్పి వస్తుంది అతినిద్రవల్ల 15 శాతం మందిలో డిప్రెషన్ ఉన్నట్టు సర్వేలలో తేలింది. దీనివల్ల నాడీ వ్యవస్థ మెదడు సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. కాబట్టి ఒక సారి డాక్టరు ద్వారా శారీరక, మానసిక పరీక్షలు చేసి లోపాలు ఉంటే చికిత్స చేయించండి. సైకాలజిస్టు ద్వారా కౌన్సెలింగ్ చేయించడం కూడ మంచిది. ఆమె జీవన శైలిలో మార్పులు తీసుకుని వస్తే అతి నిద్ర సమస్య తొలగిపోతుంది.

**వ్యధ**

# పరిమళంతో జ్ఞాపకశక్తి మెరుగు..



అమ్మకిస్తే జాగ్రత్తగా దాస్తుందని, పిల్లలు వస్తువులను మనకిస్తారు. తీరా తిరిగి వాళ్లడినప్పుడే చిక్కంతా. జాగ్రత్తగా దాచిపెట్టామని మాత్రమే గుర్తుంటుంది. అయితే.. ఎంతకూ జ్ఞాపకం రాదు. పని ఒత్తిడి, ఆందోళన, కుంగుబాటు వంటివి ఎదురైనప్పు జ్ఞాపకశక్తి దూరమవుతుంది. అలాగే మెనోపాజ్ సమయంలోనూ ఇది తగ్గుతుంటుంది. దీన్ని తిరిగి తీసుకురావడంలో పరిమళద్రవ్యాలు సహాయపడతాయని అధ్యయనాలు చెబుతున్నాయి. మెదడులో మరుగున పడే జ్ఞాపకాలను తిరిగి పరిమళద్రవ్యాల వాసనలతో బయటకి తేవొచ్చని పిట్స్ బర్గ్‌స్కూల్ ఆఫ్ మెడిసిన్ పరిశోధన బృందం తాజాగా ఓ అధ్యయనంలో తేల్చింది. జ్ఞాపకం తెచ్చుకోవడం కోసం తీవ్రంగా ఆలోచించేటప్పుడు మెదడు వెంటనే స్పందించాల్సి ఉంటుంది. అయితే తీవ్ర ఒత్తిడివల్ల మెదడులోని అక్కడి భాగం నియంత్రణకు గురవుతుంది. ఈ సమస్య ఉన్న కొందరికి కాఫీ గింజలు, లవంగ మొగ్గలు, నారింజ ఎసెన్షియల్ ఆయిల్ వంటివాటితో చేసిన కొన్నిరకాల పరిమళనద్రవ్యాల వాసనలను చూపించారు. దాంతో దూరమైన వారి జ్ఞాపకాలు క్రమేపీ తిరిగి రావడం మొదలయ్యాయి. చిన్న చిన్న విషయాలను కూడా ఒత్తిడి మర్చిపోయేలా చేస్తోంది. అందుకే ఉదయం ఇంటిపని మొదలుెట్టేటప్పుడు లేదా రాత్రి నిద్రపోయే ముందు గదిని సహజసిద్ధమైన పరిమళాలతో నింపితే చాలు. జ్ఞాపకశక్తిని కాపాడుకోవచ్చు. మరిగించిన ముప్పావుకప్పు నీటిలో నాలుగు టేబుల్‌స్పూన్ల తులసి ఆకులు వేసి రెండు నిమిషాలు మరగనిచ్చి చల్లార్చాలి. దీన్ని వడకట్టి స్ప్రే సీసాలో నింపాలి. ఇందులో ముప్పావు కప్పు డిస్టిల్డ్ వాటర్, అయిదు చుక్కల నిమ్మ ఎసెన్షియల్ ఆయిల్ వేసిబాగా కలపాలి.ఈ మిశ్రమాన్ని ఇల్లంతా స్ప్రే చేస్తే చాలు. అలాగే చిన్న గిన్నె లేదా మట్టికుండలో గుప్పెడు నారింజపండు ముక్కలు ఏడెనిమిది లవంగాలు, చిన్నచిన్నగా కట్ చేసిన అయిదారు దాల్చినచెక్క ముక్కలను వేయాలి. ఇవి మునిగేలా నీటిని పోసి బాగామరిగిస్తే చాలు.ఇల్లంతా సువాసనతో నిండుతుంది. కుండీలో విరిసిన గులాబీలు నాలుగింటిని వాజ్‌లో ఉంచి భోజనబల్ల లేదా టీపాయిపై సర్దాలి. గులాబీల పరిమళం జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తూనే ఉల్లాసంగానూ ఉంచుతుంది.

# వెలిగించిన దీపం



**ఆధ్యాత్మికం**

ఇచ్చా

**మరణం అనేది సాయివంటి మహనీయులు సొత్తు.** వారికి ఇష్టమైతే వెల్లడి చేస్తారు. లేకుంటే లేదు. సాయింటి సత్పరుషులు సూచనలు కూడా అప్పుడప్పుడు ఇచ్చేవారు వారి మరణం గురించి, నాలుగు నెలల తరువాత సమాధి చెందుతాననగా సాయిబాబా , కాశీం అనే వ్యక్తితో ఔరంగాబాదు వెళ్లి అక్కడ ఉండే షంషుద్దీన్ మియాను రద్పించు అతనికి ఈ రెండు వందల రూపాయలివ్వు అక్కడ మౌలు, కవ్వాలి, న్యాస్ జరిపించు ఇంకా బన్నే మియా దగ్గరకు వెళ్లి వారి మెడలో ఈ పూల మాల వేసి 'సన్ దిన్, నవ్ తారీక్ అల్లా మియానే అప్నాదేనియా లేగయా, మర్జీ అల్లాకి అని చెప్పు' ఈ సంఘటన జూన్ మాసంలో జరిగి ఉంటుంది. కాశీం, ఇమాంభాయ్, ఛోటేఖాన్, అమీర్‌లు ఔరంగాబాదు చేరారు. షంషుదీనదన్‌ను కలిసి వచ్చిన పని చెప్పారు. షంషుద్దీన్ ఎంతో మందిని ఆహ్వానించి ఘనంగా సంతర్పణ (న్యాస్) చేశాడు. తరవాత సాధువులను గురించి కవ్వాలీ జరిపించాడు. మౌలు కూడా (దేవుని స్తుతిస్తూ పాడే పాటలు) చేయించాడు ఇక బన్నేమియా దగ్గరకు పోయారు వారు అప్పటికి బన్నేమియాకు 102 ఏండ్లు. సాయిబాబా సమకాలికులలో పేరు ప్రఖ్యాతులున్న సూఫీ యోగు ముగ్గురు। బన్నేమియా, బన్నేమియా అసలు పేరు హజ్రత్ ఆదంషా బియాబాని రిఫాయత్ చిస్తీ. ఆయన చిస్తీ సాంప్రదాయకుడని అంటారు. సాయిబాబాయే ఈయనకు దివ్య దర్శనమును ఇప్పించి, ఔరంగాబాదుకు పంపారని మెహర్ బాబా అంటారు. ఏది ఏమైనా బన్నేమియా వద్దకు కాశీం మొదలైన వారు పోగా, ఆయన తన్మయత్వంతో ఒక చేయి పైకెత్తి, వేరొక చేయి క్రిందకు పెట్టి నిలబడి ఉన్నారు. బన్నేమియా నిజ స్థితికి వస్త్రామోనని గుంటవరకు వేచి ఉన్నారు వారు, నిజస్థితికి రాకుంటే సాయిబాబా ఇచ్చిన పూలమాలను ఆయన మెడలో వేశాడు ఇమాంఖాన్. బన్నేమియా మామూలు స్థితికి రాగానే సాయిబాబా చెప్పిన మాటలను చెప్పారు. అప్పుడు బన్నేమియా తదేకంగా కాశం వైపు చూస్తూ ఉండిపోయారు. కన్నుల నుండి నీరు కారసాగింది. ఇక వారు బనేననమియా దగ్గర సెలవు తీసుకుని షిరిడీ చేరారు. బన్నేమియా సాయి బాబాసమాధి చెందిన 3 సంవత్సరములకు సామాధి చెందారు. సాయి ముందస్తు సూచనను కొందరు మాత్రమేచెందారు. సాయి ముందస్తు సూచనను కొందరు మాత్రమే గ్రహించగలిగారు.

**- యం.పి.సాయినాథ్**

# పాకిస్థాన్ టెస్ట్ సిరీస్ రద్దు!

## పిసిబి ఆఫర్‌కు బంగ్లా నో రిప్లై

**ఢిల్లీ:** పాకిస్థాన్-బంగ్లాదేశ్ మధ్య త్వరలో జరగనున్న టెస్టు సిరీస్ క్యానిల్స్ చేయాలని దాదాపు నిర్ణయం ఖరారైంది. బంగ్లాదేశ్‌లో నెలకొన్న అనిశ్చిత పరిస్థితుల నేపథ్యంలో ఆ జట్టు పర్యటన ప్రశ్నార్థకంగా మారింది. నిరసనకారుతో బంగ్లాదేశ్‌లో ఆందోళనలు మిన్నుంటుతున్నాయి. ఆందోళనకారులు దేశ వ్యాప్తంగా విధ్వంసం సృష్టిస్తున్నారు. ఇప్పటికీ అక్కడ ఇంకా పరిస్థితులు పూర్తి స్థాయిలో అదుపులోకి రాలేదు. ఇదే సమయంలో ఈ



నెల 21వ తేదీ నుండి బంగ్లాదేశ్-పాకిస్థాన్ జట్ల మధ్య రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ నిర్వహించేందుకు గతంలోనే షెడ్యూల్ ఖరారైంది. రావల్పిండి వేదికగా తొలి టెస్టు ఈ నెల 21 నుండి 25 తేదీ వరకూ, 30 నుండి సెప్టెంబరు 3వ తేదీ వరకూ కరాచీలో రెండో టెస్టు జరగాల్సి ఉంది. అయితే బాంగ్లాదేశ్‌లో ప్రస్తుతం జరుగుతున్న అల్లర్లు, ఆందోళనలతో విమానాల రాకపోకలు సైతం నిలిపివేశారు. ఈ పరిస్థితుల్లో బంగ్లాదేశ్ క్రికెట్ జట్టు పాకిస్థాన్ పర్యటన జరపడంలో భద్రతాపరమైన సమస్యలు ఎదురవుతాయని, ఈ సమయంలో దేశం వదలి వెళ్లేంత రిస్క్ చేయడం ప్లేయర్లకు ఏ మాత్రం శ్రేయస్కరం కాదనే దిశగా ఆలోచన జరుగుతోంది. దీనికి తగినట్లుగా ఇప్పటికే బంగ్లాదేశ్ క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మొర్తజా ఇంటిని ఆందోళన కారులు ధ్వసం చేసి, నిప్పంటించారు. ఈ నేపథ్యంలో బంగ్లాదేశ్ విడిచి వెళ్లడం కరెక్ట్ కాదని బంగ్లా జట్టు భావిస్తోంది. ఈ విషయమై పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పిసిబి) స్పందిస్తూ బంగ్లాదేశ్ క్రికెటర్లను సురక్షితంగా పాక్‌కు తీసుకెళ్లడంతో పాటు, అదనంగా మరికొన్ని రోజులు ఆతిథ్యం ఇచ్చేందుకు కూడా తాము సిద్ధంగా ఉన్నట్లు పాక్ క్రికెట్ బోర్డు బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డుకు లేఖ రాసింది. రావల్పిండిలో బాంగ్లాదేశ్ ఆటగాళ్ల కోసం ప్రత్యేక సదుపాయాలు కూడా ఏర్పాటు చేస్తామని ఆఫర్ ఇచ్చింది. అయితే పాక్ క్రికెట్ బోర్డు రాసిన లేఖపై ఇంత వరకూ బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డునుండి ఎటువంటి స్పందన రాలేదు. బంగ్లా బోర్డు అధ్యక్షుడు కూడా దేశం విడిచి వెళ్లే పరిస్థితి లేకపోవడంతో, బోర్డు కార్యకలాపాలకు కూడా అంతరాయం ఏర్పడింది. కాగా 2019-2020లో బంగ్లాదేశ్ క్రికెట్ జట్టు చివరిసారిగా పాకిస్థాన్‌లో పర్యటించింది

ఆట

# భారత్‌కు భారీ షాక్

## వినేశ్ ఫొగాట్‌పై అనర్హత వేటు

### పసిడి పతక ఆశలు ఆవిరి

### 100 గ్రాముల బరువు ఎక్కువతో నిర్ణయం



**ఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్‌లో భారత్‌కు భారీ షాక్ తగిలింది. పతకం సాధించే దిశగా చివరి అంచుకు చేరిన భారత్ స్టార్ రెజ్లర్ల వినేశ్ ఫోగాట్‌పై అనర్హత వేటు పడింది. ఫైనల్ పోరుకు ముందు బరువు కొలతల్లో తేడా ఉన్నట్లు ఒలింపిక్ సంఘం బుధవారం ఈ మేరకు నిర్ణయాన్ని తీసుకుంది. దీంతో పారిస్ ఒలింపిక్స్ రెజ్లింగ్ ఫైనల్‌కు చేరిన ఫోగాట్ పతకం సాధిస్తుందని భారీ ఆశలు, అంచనాలతో ఎదురు చూస్తున్న భారత్ అభిమానులకు అవన్నీ ఆవిరయ్యాయి. నంబర్ వన్ రెజ్లర్ సుసాకిపై విజయం సాధించి ఫైనల్‌కు చేరిన ఫోగాట్‌పై అనర్హత వేటు పడటం సర్వత్రా షాక్‌కు గురి చేసింది. 50 కేజీల విభాగంలో బుధవారం రాత్రి ఫైనల్‌లో ఫోగాట్ గోదాలోకి దిగాల్సి ఉంది. ఈ క్రమంలో ఆమె బరువును చూసిన ఒలింపిక్ నిర్వహకులు 100 గ్రాములు అదనంగా ఉన్నట్లు గుర్తించారు. దీంతో వినేశ్‌పై అనర్హత వేటు వేస్తూ ఒలింపిక్స్ కమిటీ, రెజ్లింగ్ కమిటీలు నిర్ణయం తీసుకున్నాయి. 'వినేశ్ ఫోగాట్ 50 కేజీల విభాగం నుండి అనర్హత వేటును ఎదుర్కోవాల్సి వచ్చింది. కేవలం కొన్ని గ్రాముల బరువు పెరగడంతో వేటు పడుపడింది. దయచేసి వినేశ్ ప్రైవసీకి భంగం కలగకుండా ప్రవర్తించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. అనర్హత వేటు వార్తను పంచుకోవడం అత్యంత బాధాకరం' అని భారత్ ఒలింపిక్ అసోసియేషన్ (ఐఒఎ) ప్రకటించింది.

**అనర్హత వేటును సవాల్ చేసిన ఐఒఎ**

భారత్ స్టార్ రెజ్లర్ వినేశ్ ఫోగాట్‌పై అంతర్జాతీయ ఒలింపిక్ సంఘం, రెజ్లింగ్ కమిటీలు తీసుకున్న అనర్హత వేటు నిర్ణయంపై ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ సవాల్ చేసింది. ఒలింపిక్ అసోసియేషన్ నిబంధనల ప్రకారం పోటీ జరిగే రోజున బరువుతో పాటు, వైద్య పరీక్షలను నిర్వహించడం ఆనవాయితి. అయితే మంగళవారం రాత్రి సెమీస్ పోరులో తలపడిన ఫోగాట్ బుధవారం ఉదయానికే 100 గ్రాములు బరువు పెరగడంపైనా ఐఒఎ అనుమానాలు వ్యక్తం చేసింది. ఒక వేళ దీనిపై ఒలింపిక్ కమిటీ పున్వసమీక్షించకపోయినట్లయితే మాత్రం ఫోగాట్‌పై అనర్హత వేటు కొనసాగుతుంది. కాగా ఒలింపిక్ సంఘం నియమ, నిబంధనల ప్రకారం ఫైనల్ సమయంలో రెజ్లర్‌పై వేటు పడటంతో తన ప్రత్యర్థి అయిన మరో ఫైనలిస్ట్‌కు స్వర్ణం దక్కనుంది. అయితే రెండో స్థానంలో ఉన్న వారికి సిల్వర్ మెడల్‌ను మాత్రం ఎవరికీ కేటాయించకుండా అలాగే వదిలేస్తారు. రెండు కాంస్య పతాలను అందచేస్తారు. అందులో ఒకటి సెమీస్‌లో ఓడిన ఇద్దరు రెజర్లు కాంస్యం కోసం తలపడాల్సి ఉంటుంది. మరొకటి రెపిఛేజ్ రౌండ్‌లో ఢీకొట్టుకుని విజేతగా నిలిచిన రెజ్లర్‌కు దక్కనుంది. ఫైనల్‌కు చేరిన తొలి భారత రెజ్లర్‌గా ఘన సాధించిన ఫోగాట్ ఒలింపిక్ సంఘం నిర్ణయంతో పతకం లేకుండానే స్వదేశానికి తిరిగి రావాల్సిన పరిస్థితి ఎదురైంది.

**అస్వస్థతతో ఆసుపత్రిలో చేరిన ఫోగాట్**

ఒలింపిక్స్ సంఘంచే అనర్హత వేటు పడిని ఫోగాట్ అస్వస్థకు గురైంది. అనర్హత వేటు విషయం తెలియగానే అక్కడే కుప్పకూలిపోయింది. ఈ నేపథ్యంలో ఆమె అనారోగ్యానికి గురి కావడంతో ఆసుపత్రిలో చేర్పించినట్లు సమాచారం. డీ హైడ్రేషన్ కారణంగా స్పృహ కోల్పోవడంతో ఈ పరిస్థితి కలిగింది.

**నువ్వు ఛాంపియన్లకే ఛాంపియన్: ప్రధాని నరేంద్ర మోడీ ఓదార్పు**

వినేశ్ ఫోగాట్‌పై అనర్మత వేటు వార్తపై భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్పందించారు. ఈ నిర్ణయం తనను ఎంతగానో బాధించిందని విచారం వ్యక్తం చేశారు. 'వినేశ్.. నువ్వు ఛాంపియన్లకే ఛాంపియన్!. నీ ప్రతిభ దేశానికి గర్వకారణం. భారతీయులందరికీ నువ్వు స్ఫూర్తిదాయకం. ఈ రోజు నీకు తగిలిన ఎదురు దెబ్బ ఎంతో బాధించింది. దీనిపై వ్యక్తం చేయడానికి నా దగ్గర మాటల్లేవు. కానీ, ఈ బాధ నుండి బయటపడి నువ్వు బలంగా తిరిగి రాగలవని నేను నమ్ముతున్నా. సవాళ్లను ఎదిరించడం నీ నైజం. నీకు మేమంతా అండగా ఉన్నాం' అని ప్రధానమంత్రి మోడీ భరోసా ఇచ్చారు.

# క్వార్టర్స్‌లో టేబుల్ టెన్నిస్ మహిళా టీమ్ ఓటమి

## ఒలింపిక్స్‌లో పతకం వేట నుండి నిష్క్రమణ

### మహిళల రెజ్లింగ్, జావెలిన్, పురుషుల హైజంప్‌లో నిరాశ

**ఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్‌లో మహిళల టేబుల్ టెన్నిస్ ఈవెంట్‌లో భారత్ టీమ్ పోరాటం ముగిసింది. ఇప్పటికే పురుషుల టేబుల్ టెన్నిస్‌లో భారత్ ఆటగాళ్లు ఓటమి పాలై ప్రిక్వార్టర్స్‌లోనే ఇంటిదారి పట్టగా, తాజాగా బుధవారం జరిగిన క్వార్టర్స్‌లో మహిళల జట్టు కూడా ఓటమి పాలైంది. దీంతో పతక వేట నుండి నిష్క్రమించక తప్ప లేదు. ఈ మహిళల టేబుల్ టెన్నిస్ క్వార్టర్స్‌లో జర్మనీ 3-1తేడాతో భారత్‌పై విజయం సాధించింది. తొలుత డబుల్స్‌లో ఆకుల శ్రీజ, అర్చనా కామత్1-3 (5-11, 11-8, 10-12, 6-11)తో యువాన్, జియోనా జట్టు చేతిలో పరాజయం చెందింది. దీంతో జర్మనీ ఆధిక్యంలోకి వెళ్లింది. ఇక సింగిల్స్ తొలి మ్యాచ్‌లో మనికా బత్రా 1-3 ( 11-8, 5-11, 7-11, 5-11)తో కౌఫ్మాన్ అన్నెట్ చేతిలోఓటమి చవిచూసింది. మూడో మ్యాచ్‌లో అర్చనా కామత్ 3-1 (19-17, 1-11, 11-5, 11-9)తో అద్భుతంగా పోరాడి షాన్ జియోనాపై విజయం కైవసం చేసుకుంది. నాగులో మ్యాచ్‌లో శ్రీజ 0-3 (6-11, 7-11, 7-11)తో నిరాశపర్చడంతో భారత్ ఎట్టకేలకు ఓటమి పాలైంది. కాగా మహిళల రెజ్లింగ్‌లో భారత్ రెజ్లర్ అంతిమ్ ఫంగల్ నిరాశపరిచింది. మహిళల 53 కేజీల ప్రిక్వార్టర్స్‌లో అంతిమ్‌పై 0-10తో తుర్కియేకు చెందిన యెట్గిల్ విజయం సాధించింది. ఇందులో ఓడినా రేపిఛెంజ్ రౌండ్ ద్వారా కాంస్య పతక పోరులో తలపడేందుకు అంతిమ్‌కు అవకాశం ఉంటుంది. అలా జరగాలంటే యెట్గిల్ ఫైనల్ చేరాల్సి ఉంటుంది. ఇక అథ్లెటిక్స్ మహిళల జావెలిన్ త్రో క్వాలిఫికేషనల్‌లో భారత్ అథ్లెట్ అన్ను రాణి నిరాశే మిగిల్చింది.ఓవరాల్‌గా తన గ్రూప్‌లో 15వ స్థానంలో నిలిచింది. కాగా పురుషుల హైజంప్ క్వాలిఫికేషన్‌లో సర్వేశ్‌అనిల్ నిరాశపర్చాడు. హైజంప్‌లో2.15 మీటర్లతో సరిపెట్టడంతో ఫైనల్స్‌కు వెళ్లే అవకాశాన్ని కోల్పోయాడు.




वर्धमान बैंक VARDHAMAN BANK వర్ధమాన్ బ్యాంక్

**VARDHAMAN (MAHILA) CO-OPERATIVE URBAN BANK LTD.**

Head Office : 8-2-351/N/1, Nishant House, 3rd Floor, Road No. 3, Banjara Hills, Hyderabad - 500 034. T : 040 4666 4777

Email: ho@vardhamanbank.com Website: www.vardhamanbank.com

34 YEARS OF DEDICATED SERVICE

**BALANCE SHEET AS AT MARCH 31, 2024**

| PARTICULARS | AS AT 31-03-2024 Rs. | AS AT 31-03-2023 Rs. |
| --- | --- | --- |
| **CAPITAL & LIABILITIES** | | |
| Capital | 24,71,96,275 | 24,52,83,200 |
| Reserves and Surplus | 47,86,01,185 | 45,27,49,181 |
| Deposits | 5,23,05,41,339 | 5,16,67,83,968 |
| Borrowings | - | - |
| Other Liabilities & Provisions | 21,52,89,223 | 16,48,00,303 |
| **TOTAL** | **6,17,16,28,022** | **6,02,96,16,652** |
| **ASSETS** | | |
| Cash and Balances with RBI | 21,39,61,534 | 25,34,09,419 |
| Balance with Banks & Money at Call and Short Notice | 75,44,71,196 | 72,73,25,681 |
| Investments | 1,70,86,58,062 | 1,70,90,84,437 |
| Advances | 3,37,60,58,256 | 3,22,63,94,271 |
| Fixed Assets | 2,19,44,857 | 1,69,35,892 |
| Other Assets | 9,65,34,117 | 9,64,66,952 |
| **TOTAL** | **6,17,16,28,022** | **6,02,96,16,652** |

As per our report attached

For MATHESH & RAMANA
Chartered Accountants
(ICAI FRN No. 002020S)
Sd/-
(CA B.V.RAMANA REDDY)
Partner (M.No. 026967)

Place : Hyderabad
Date : 27.06.2024

**PROFIT AND LOSS ACCOUNT FOR THE YEAR ENDED 31ST MARCH 2024**

| PARTICULARS | For the year 2023-24 Rs. | For the year 2022-23 Rs. |
| --- | --- | --- |
| **INCOME** | | |
| Interest Earned | 57,14,18,025 | 50,78,21,104 |
| Other Income | 3,26,87,219 | 2,92,87,067 |
| **TOTAL** | **60,41,05,244** | **53,71,08,171** |
| **EXPENDITURE** | | |
| Interest Expended | 35,55,36,800 | 32,82,02,348 |
| Employees Cost | 4,23,22,530 | 3,91,70,238 |
| Other Operating Expenses | 4,62,44,043 | 4,36,91,194 |
| **TOTAL** | **44,41,03,373** | **41,10,63,780** |
| **OPERATING PROFIT** | 16,00,01,871 | 12,60,44,391 |
| Provisions & Contingencies | 4,69,46,486 | 2,16,48,949 |
| **PROFIT BEFORE TAX** | 11,30,55,385 | 10,43,95,442 |
| Taxes on Income: | | |
| Current Tax | (3,51,00,000) | (2,83,00,000) |
| Deferred Tax Assets (Liabilities) | 5,15,480 | 5,18,310 |
| Income Tax of earlier years | 22,18,827 | (45,35,833) |
| Transfer to Special Reserve u/s.36(1)(viii) of IT Act | (12,55,653) | (8,34,501) |
| Transfer to Statutory Reserve | (13,87,250) | - |
| Transfer to Investment Depreciation Reserve (IDR) | (41,61,750) | - |
| **NET PROFIT FOR THE YEAR** | **7,38,85,039** | **7,12,43,418** |

For and on behalf of Board of Directors

Sd/- Smt. Nirmala Daga, Sr. Vice Chairperson
Sd/- Smt. Rajkumari Bai, Vice Chairperson
Sd/- A.D.N.V. Prasad, Chief Executive Officer

**Independent Auditor's Report**

To,
The Members
Vardhaman (Mahila) Co-operative Urban Bank Limited
Hyderabad

**Report on Financial Statements**

1. We have audited the accompanying Financial Statements of Vardhaman (Mahila) Co-operative Urban Bank Limited which comprise the Balance Sheet as at 31st March 2024, Profit and Loss Account, the Receipts & payments Account for the year then ended, and a summary of significant accounting policies and other explanatory notes and information. The returns of 9 branches audited by us are incorporated in these financial statements.

**Opinion**

2. In our opinion and to the best of our information and according to the explanations given to us, the aforesaid financial statements together with the Notes thereon give the information required by the Banking Regulation Act, 1949 (as applicable to co-operative societies), the Telangana Cooperative Societies Act, 1964, the Telangana Cooperative Societies Rules, 1964 and guidelines issued by Reserve Bank of India and Registrar of Co-operative societies, Telangana in the manner so required and give a true and fair view in conformity with the accounting principles generally accepted in India:
   (a) In the case of the Balance Sheet, of state of affairs of the Bank as at 31st March 2024;
   (b) In the case of the Profit and Loss Account, of the profit for the year ended on that date; and
   (c) In the case of the Receipts and Payments Statement, of the receipts and payments for the year ended on that date.

**Management's Responsibility for the Financial Statements:**

3. The Bank's Board of Directors and those charged with governance in accordance with Section 55A of the Telangana Co-operative Societies Act, 1964 is responsible for the preparation of these financial statements that give a true and fair view of the financial position, financial performance and receipts and payments of the Bank in accordance with the Banking Regulation Act 1949 (as applicable to co-operative societies), the guidelines issued by the Reserve Bank of India and the Registrar of Cooperative Societies, Telangana, the Telangana Co-operative Societies Act, 1964, and the Telangana Co-operative Societies Rules, 1964, (as applicable) and generally accepted accounting principles in India so far as applicable to the Bank. This responsibility includes design, implementation and maintenance of internal control relevant to the preparation of the financial statements that are free from material misstatement, whether due to fraud or error. This responsibility also includes maintenance of adequate accounting records in accordance with the provisions of the above stated Acts for safeguarding of the assets of the Bank and for preventing and detecting frauds and other irregularities; selection and application of appropriate accounting policies; making judgments and estimates that are reasonable and prudent; and design, implementation and maintenance of adequate internal financial controls, that were operating effectively for ensuring the accuracy and completeness of the accounting records, relevant to the preparation and presentation of the financial statements that give a true and fair view and are free from material misstatement, whether due to fraud or error.

**Auditors' Responsibility:**

4. Our responsibility is to express an opinion on these financial statements based on our audit. We conducted our audit in accordance with the Standards on Auditing issued by the Institute of Chartered Accountants of India. Those Standards require that we comply with ethical requirements and plan and perform the audit to obtain reasonable assurance about whether the financial statements are free from material misstatements.
5. An audit involves performing procedures to obtain audit evidence about the amounts and disclosures in the financial statements. The Procedures selected depend on the auditors' judgement, including the assessment of the risks of material misstatement of the financial statement, whether due to fraud or error. In making those risk assessments, the auditor considers internal control relevant to the entity's preparation and fair presentation of the financial statements in order to design audit procedures that are appropriate in the circumstances. An audit also includes evaluating the appropriateness of accounting policies used and the reasonableness of the accounting estimates made by management, as well as evaluating the overall presentation of the financial statements.
6. We believe that the audit evidence we have obtained is sufficient and appropriate to provide a basis for our Audit opinion.

**Report on Other Legal and Regulatory Requirements:**

7. The Balance Sheet and the Profit and Loss Account have been drawn up in Forms "A" and "B" respectively of the Third Schedule to the Banking Regulation Act, 1949 and provisions of the Telangana Co-operative Societies Act, 1964 and the Telangana Co-operative Societies Rules 1964, subject to compliance under Rule 36-B, which is on cash basis.
8. We report that:
   a) We have obtained all the information and explanations, which to the best of our knowledge and belief were necessary for the purpose of our audit and have found to be satisfactory;
   b) In our opinion, proper books of account as required by law have been kept by the Bank so far as it appears from our examination of those books and proper returns adequate for the purposes of our audit have been received from the branches/offices;
   c) The transactions of the Bank which have come to our notice are within the powers of the Bank;
   d) The Balance Sheet and the Profit and Loss Account dealt with by this report, are in agreement with the books of account and the returns;
   e) The accounting standards adopted by the Bank are consistent with those laid down by accounting principles generally accepted in India so far as applicable to banks
9. We further report that for the year under audit, the Bank has been awarded "A" classification.

For MATHESH & RAMANA
Chartered Accountants
ICAI FRN No. 002020S

CA B. V. Ramana Reddy
Partner
M. No 026967
UDIN : 24026967BKBOYV9369

Place : Hyderabad
Date : 27.06.2024



**Speech by the Chairman Sri Shantilal Daga at the 35th Annual General Body Meeting of the Bank to be held on 08-08-2024 at Kutchhi Mitra Mandal, Edanbagh Ramkote, Hyderabad**

Dear Members,

Welcome to the 35th Annual General Meeting of our Bank. It gives me immense pleasure to address the august gathering of our members today. The Bank is marching ahead with strong financials and robust performance.

The Bank is meeting all parameters set by RBI for a Financially Sound and Well Managed Bank (FSWM) for the last two years. It has received permission to open three new Branches in the current year. Bank has received permission for extending area of operation to entire State of Telangana.

**Economic Overview**

Our domestic economy is performing strongly, with the provisional GDP growth rate of 8.2% in 2024-25, India is the fastest growing major economy in the world. Key indicators such as the manufacturing index, GST collections, and advance tax collections are at record highs. The RBI has paused the policy rates and successfully managing the inflation

**Banking scenario**

All Commercial Banks are showing robust profit. The GNPA of Scheduled Commercial Banks have declined to a 12 year low of 2.8%. RBI is concerned about deposit growth lagging credit growth and advised Banks to maintain a balance between deposit and credit growth.

**Cooperative Banking Sector**

The Ministry of Cooperation and RBI has issued a series of guidelines and reforms, specially aimed at Urban Cooperative Banks to strengthen their governance, operational efficiency and financial stability. The RBI has revised the minimum Capital requirement and Capital Adequacy Ratio enabling UCBs to absorb any losses. UCBs are required to maintain minimum percentage of loans below Rs.25.00 lacs to 40% by 31.03.25 and 50% by 31.03.26 of their total advances. Further UCBS have to meet Priority Sector target of 65% by March'25 & 75% by March'26

**Regulatory Measures**

In collaboration with the Central Government, the Reserve Bank of India has introduced four key measures to strengthen 1,514 Urban Cooperative Banks (UCBs). These measures include extending timelines for meeting priority sector targets, facilitating the opening of new branches, aligning the framework for One-Time Settlements (OTS) and Technical Write-Offs at par with commercial banks and designating a Nodal Officer in RBI to address their grievances.

**Financial Performance**

The Bank continues to show strong performance. It is very comfortable in maintaining all Regulatory and Statutory financial ratios. The total Business has crossed Rs.860 Crores and exceed the profit targets. With the opening of new Branches and extension of area of operation, the Bank is set for an accelerated growth.

**Corporate Governance**

Our Board includes two seasoned professional Directors. The Board of Management is approved by RBI, it has three independent and two internal members. Regular Risk Based Internal Audit, Concurrent Audit and Statutory Audit ensure adherence to regulations and effective monitoring.

**Compliances**

The Bank is according the highest priority on statutory and regulatory compliances.

All observations from regulatory authorities have been thoroughly addressed. We are fully complying with the RBI's inspection observations. All statutory and regulatory ratios such as CRAR, CRR, IFR, and PCR are well within the required levels. The Audit Committee is independently reviewing all internal and external Inspection and Audit reports.

**Customer Service**

Customer Service is the core of the Bank. A Customer Grievance Redressal Committee with a Nodal Officer at Head Office is ensuring timely resolution of all grievances. The customer interest is protected by fair practices and transparent dealings. The Customer Protection Policy for electronic transactions is already in place.

**Mobile Banking**

The mobile app of our bank is having the facility of making IMPS, NEFT, RTGS transfers to other bank accounts in the most convenient manner. A single transaction up to Rs.5 Lac with total per day limit of Rs.20 Lac can be done through the mobile app. A customer can do 10 transactions per day.

A Customers can:
1. Check account balance
2. Get mini statement
3. Account Statement
4. Transfer funds within Vardhaman Bank to other accounts
5. Transfer funds to other Bank accounts using IMPS/NEFT/RTGS.

**UPI**

Savings and current accounts with active debit card can be linked with various application (offering UPI like BHIM, G-Pay, Paytm etc) for UPI transactions.

Per day transaction limit under UPI is Rs.1 Lac per account.

**Launch of Mahila Shakti**

To honour our Mahila members & in line with our Banks's name (i.e. Vardhaman (Mahila) Co-op Urban Bank Ltd.), our bank has launched **'Mahila Shakti Scheme'**, exclusive for female customers.

Key Benefits Under Mahila Shakti
- Free RTGS/NEFT/UPI/ Debit Cards / SMS
- 10% Concession in Locker Rent
- 0.50% interest concession on personal & consumer loans
- Unsecured personal loan up to Rs.50000/-
- Special consumer loans scheme up to Rs.5 Lacs
- Other loans up to Rs.25L to women on concession in interest rate.
- No processing charge on loans under Mahila Shakti

**Cyber Security**

As a part of RBI directions on Comprehensive Cyber Security Frame work for UCBs, the bank has assigned the job of conducting IS Audit, VAPT and CSRF of the bank for the FY 2023-24, to CERT-IN empaneled Auditors. The Bank has complied on almost all audit observations.

**Outlook**

The Bank with customer centric approach, ease of doing business, opening of new branches, extending operations to whole State of Telangana is creating new opportunities to expand business. The continuous efforts on adopting technologies and above all support of our members and employees, we strive to reach out to the next level.

The Bank will have a special focus on retail deposits and small value loans for organic growth and financial stability. The Bank is investing on training and skilling of manpower to impart excellent service to customers. The staff is being trained for propagating the available technology and products by engaging all customers.

The conservation of Capital is essential for Bank to manage expansion and financial stability, the Board of Directors have proposed a dividend of 15%, pending approval by the General Body.

Finally, on behalf of the Board of Directors, I extend my heartfelt thanks to all members, customers, the Board of Management, the Reserve Bank of India, the Telangana State Cooperative Department, the Telangana State Cooperative Urban Banks Federation Ltd, the National Payment Corporation of India, our auditors, legal advisors, valuers, and the press for their invaluable support and guidance.

I also wish to express my deep gratitude to all the executives and staff of the Bank for their unwavering dedication and commitment.

Shantilal Daga
Chairman

**BOARD OF DIRECTORS :** CA Shantilal Daga – Chairman, Smt. Nirmala Daga – Sr. Vice-Chairperson, Smt. Rajkumari Bai – Vice-Chairperson, Smt. Chhaya Lohade – Director, Smt. Chhaya S. Golecha – Director, Smt. Pushpa Sancheti – Director, Smt. Nirmala Jain – Director, Dr. Asha Khivsara – Director, Smt. Pooja Jain – Director, CA P. P. Singhvi – Director, CA Mahender Kumar Jain Golecha – Director, CA Tushar Savla – Director, Sri. Jograj Jain – Director, Sri. Madan Chand Jain Lunawat – Director, CA S.B. S. Manian – Professional Director, Sri. V. V. Krishna Murthy – Prof. Director, Sri. A. D. N. V. Prasad – Chief Executive Officer

OUR BRNACHES : ● EDENBAGH : Ph. 24757409, 24750747 ● FEELKHANA : Ph. 24733381, 23449463 ● BALANAGAR : Ph. 9394763686 ● DILSUKHNAGAR : 24050455, 24050425 ● RANIGUNJ : Ph. 27712435, 23449462 ● AMEERPET : Ph. 23737513, 23440222 ● LOTHUKUNTA : Ph. 27867304, 2786 4255 ● BANJARA HILLS : 46664777 ● AC GUARDS MAHAVEER HOSPITAL BRANCH : Ph. 23371865


Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.